విధి విశంబని విప్రులెల్లను వల్లెయనగా
త — ధ — ణాం తధణత
త- ఝ - ఝా — తఝుణుత - తతధిమి
బాగుబాగని వటువులకు తానడవసాముతో
భామాకలాపమును నేర్పెను
తత్త దృఘుఘుత ద్నఘుగుత — తతకిణ
వెరపుచెందెదరేలరయమో
విప్రులారా ! లెండు వేగమె
శంకరాచార్యుకడకేగగ
వినియు కనియును స్వామి
పంచమవేదమనుచును —
సనదునిచ్చెను
తహతఝుంతరి - ఝుంత జగదరి
జగద-కుకుందరి - కుకుంద తకుందరి
నాటినేటికి నాట్యమాడగ
వాడవాడలు వెడలుచుండగ
వర్షభుక్తికై తానీష
అగ్రహారమొసగెను
టడికుడిండిం - డిడికుధింకుకు
నాట్యపీఠమై కూచిపూడియు
భారతావని వెలశెను
విప్రులారా ! వినుడు నానుడి
విశ్వమంతయునుండువరకును
నాదుదీవెనలు మీకునుండును
బిడ్డపుట్టిన నాదుపేరున ముక్కుకుట్టుడు
వెలయగలరిక, కీర్తికాంతుల
భుక్తిముక్తుల రక్తులై
చిరంజీవులగుచును



ధాకిటతక - దాకిట - కిటతక
ఝేకిటతక — ఝేకిటకిటతక
ధరికిటతక , ధరికిట, కిటతక
తత్తదనిగిణత —— 3 సార్లు

పార్వతీశమ్

— : దశావతారములు : - తిశ్రజాతి త్రిపుట—

తగ్గధింత - తాహతధీనుత
తద్ధీనుత తాను ధణాంతరి
తఝుంతరిత- తఝుం ఝుంతరిత
తఝుంతరిత — ఝుంతకిరేకిణ
టడికు . డిడికు - డిడిడికు - ధింకుకు
తక్కిణనగ - తకుందరి కిణనగ
తకుంద దికుంద. ధికుందరి - తకుందత
మచ్చరమున మహార్ణవములో
తొచ్చియున్న సోముకుద్రుంచియు
చచ్చరయూ వేదము లజునకు
యిచ్చితివౌమచ్ఛావతారా
తఝుణుతా- తగ్గధి తకుందరి
పలుమరు మిము ప్రస్తుతిజేయుచు
చలగి సురలు జలధిమధింపగ
లలినసురులు జలధిమధింపగ
కలిమి, బలిమి యెలమితోనొసగిన
కులగిరిధర కూర్మావతారా
కుకుందరికిట, ధరికిట, కిటతక
స్థిరముగ ధరనురు వడిజేకొని
యురగపధంబిరువుగజొచ్చిన
హిరణ్యాక్షుబరి మార్చితివౌ
వర సుగుణా వరాహరూపా
దందంధణ - దానుత ఢింకుకు
జంభారిసురప్రముఖ కదంబంబుల
రక్షింపంగా - స్తంభమున వెడలియు దానవ

డింభకు గాచితివౌనరశింహా
తద్ధణాంత, తాంహతఝంతరి
మానితముగముల్లోకంబుల
తానొప్పుగ కాపాడంగా
మానుగ మూడడుగులు బలిచే
దానముగొను వామనరూపా
తరిత,తరిత, దృగుఝుత త త్తకిణ
తరమి, తరమి, ధరణీపతులను
పరశౌచేనురుమాడితివౌ
వరవీర పరాక్రమమున, ధర
బరగితివౌ భార్గవ రామా
జగ, జగణకు, జగణకురేకిణ
దశరథ తనయుడవై సురలకు
వశముగాని - దశముఖుద్రుంచియు
విశదముగ, నయోధ్యకు సీతతో
వేంచేశితివౌరఘురామా
తాకు తడికు, తఢింకు, ఝుకుకు
యాదవవంశాబ్ధి సుధాకరు
డాదిదేవుడనజుడుగా – ఘన
మోదమొసగి ఖలులను ద్రుంచియు
మేదిని భరముడిపినబలరామా
తకుంతరిత – ఝంతకరేకిణ
అంగనలకు శిగ్గడలించెడి
అంగజసమరూపముతో
రంగుగ పురకాంతల వ్రతముల
భంగపరచు బౌద్ధవతారా
కిటతకడెగ- కిర్రట, కిటతకడెగ
కాటపుకలిబాధల మాన్పగ
నీటుగ కరవాలంబుబూని
ఘోటకముననెక్కి దురాత్ముల
గీటణచవెకల్క్యవతారా



ఝకకు, ఝకకు - జేజేజకకిణ
సురల్ మేల్ మేలని బొగడగ
నిరతము మీ దాసుల బ్రోవలె
పరగవ్యాఘ్రపురమున వెలశిన
వరదరాజ – దేవా – ఆశ్రిత సురభూజా
పరాకు- సలాం
తకదికితక, తక దదిగిణతొం

— : జతి : —

దృగుడు - త త్తకిట ఝంతాతరి
ధణ-తధణాంధిమి, తధణాంధిమి
దృగుడు త త్తకిటతక - త త్తకిటతక - 2 సార్లు
దృగుడు, త త్తకిట, తకదదిగిణత - 3 సార్లు
(రచన:– అన్నాబత్తుల వీరాస్వామి - పెదపులి పేరు

— : త్రిశజాతి త్రిపుట : - ధృతకాలం

తరిధిమికిట, తకుక్కుడు, ధికుక్కుడు ధరికిట, కిటతక
తాంతరిత, ఝంతక, ధిగిణత
కిణణం, కిణణం, తకిణత – కిటతక
ఝం కిటతక, ఝం, తతతది . తతతది
ఖరదూషణ మదహర - సురపోషణ
కరివరద సలాం
తొంగుడు, ధాధా కిటతక, తతోం తతోం
టడికు, డిడికు! డిడిడికు, ఢింకుకు
డిండింకుకు, ఢింకుకు. తకధిమి
ఛండరిపుఖండ– వుద్దండ, దోర్దండ
సమతేజ – భూమండల బిడౌజా
ధీనుతకిట, ఝణు, తధిమితకిట
ధీను, తకఝణు– తకధిమి, తకిట
తకధిమి, తకఝణు, కిటతక
దదిగిణతొం - దిమిత, తక దదిగిణత

-: జతి :-

తాతైతై, దిత్తకతై, తత్త దృగుడుతై, తతై.
తధితాం, ధితాం, తతై
తధణత, తఝుణుత, తధిమిత, తక
ధణాం, కిణాం, తరూంగధీం- త - 3 సార్లు
ఆదిమధ్యమావతి జతికట్టు
తాం . . ధణ. తాం . . కిటతక
ధీం . . ధిమితా ..... త
కూందరీ _ ధణా - కిణా - ఝు
ణూ . . ధణ. కిణ _ ఝుణుత - ఝుం . . ॥ తరితాం ....
1 తాహతఝుంతరితా. తఝుంతరి
తా . . తనూంతరి -తా . ద-
ది - గి - ణ - త ద.ది.గ.ణ,త - దదిగిణత ॥తాం॥
2 తత్తోం, తకతోం, తతరిత, కిటఝుణు
తో . . ధీ . . తఝుంతతో
తత్తోం. తకతోం - తతరితకిటఝుణు — 2 సార్లు
తఝుంతతో —తదీద్దితో _ ది
న్నాకిటతకతై — 3సార్లు॥తాం॥
3 తాంత. తజను. తకదికి. తతజెను - 2 సార్లు
తకదికి. తతజెనుతోం — 3 సార్లు ॥తాం॥
4 తాకిటతక - తాకిటతక, తాకిటతకతా
తత్తకిటతక, తత్తకిటతక, తత్తకిటతకతై
తాకిటతకతా - తత్తకిటతకతై
తధీంగిణత — 3 సార్లు
5 తాం .... ధీత్తకిటతక ఝుణుతాం
, దదిగిణత — 3 సార్లు ॥ తాం ॥
6 తక్కిటతక తరికిటతక, ధి తక్కిట తకతరికిటతక ,తత్తి
తక్కిటతక, తరికిటతకతోం - తతోం
తక్కిటతక, తరికిటతక దధీంగిణతోం, 3 - సార్లు



త - క - ఝు - ణు - త - ఝు - ణు -
తకఝుణు, తఝుణు - తకదదిగిణత ॥ తాం ॥
పార్వతీశమ్

తిశ్రజాతి త్రిపుట అనుద్రుతకాలము శహనరాగము
త అ అ అం త త _ దిరనదిఇఇంత
తఅఅం తతకుదిన్న ॥ తాం ॥
1 తద్ధిత్తాహతఝూ - ధి
త్తాహతఝూ - తాహతఝూ
తఅ అకిఇఇట - త. కి. ట.తకిట ॥ తాం ॥
2 తొంగుడు తాధా కిటతక, తతోంతతోం — 2 సార్లు
తొంగుడు, తాధా కిటతక, తతోంత, నన్నంకిటతక
తొంగుడు, తాధా కిటతక , తక దదిగిణత ॥ తాం ... తత॥
3 దందం. దందందందాం
దిందిం దిందిందిం దీం
తద్ధికిటతక, తాహతకిటతక
తకధికితక, తకదదిగిణత ॥ తాం ॥
4 ధాంద, దాందద, దాందదాం
కిటతక, దీంద, దీందద. దీందదీం
తోదిగి, దందందాం—తోగిది దిందిందీం
దాందికి తక, తతోంతదొద్దో
దందందాం, దికితక తతోంతదోదో
దాందికితక, దందందాం: దికితక
దాందికితక., తక దదిగిణత ॥ తాం ॥
తాతై, దత్తతై, తో దిగి దత్తా దిగితా
తై _ దిధితైత - దిదితైత
త - క - ఝు - ణు _ త ఝు - ణు
తకఝుణుత ఝుణు - తక దదిగిణత ॥ తాం ... తత ॥
పార్వతీశమ్

చతురశ్రజాతి త్రిపుటతాళము

కళ్యాణిరాగము – అది పంచకము –

తాం ఉఉఉఉ, తలఅఅదిఇరఅనఅఅఅ, ధీంతతాం ఉఉఉ
సా..... నిసగరి సనిదప. మాపమమ, గా మాపా ....
తరి, తతఝుణు / తాంతత – తైఇతత – తకుందరితధిమి
సరి. సని దని / నిసరిగ – గరినిస – సరీ సనిదనిస
తహత– ధణత – ఝుణుత – ధిమిత త్తకిట ॥ తాం ॥
సరిస –నిసద – దనిప – గమపామదని

త్రిశ్రగతి – తకిట

1 ఝుంతరి, ఝుంతరి . కిటతక – తాధిమిత. తద్దీంత
తాంతఝుణు–త్రకదికి . తాంతఝుణు
దికిత్రక –తా – ద్దీ – త. రి. కి. ట. తకదిన – తా–కా–దీ–నా–దీ
నా– తకధిమి . తకఝుణు – ధిమిధిమిత – తకిట–తకిట–
తకిట ॥ తాం ॥

ఖండగతి – దదిగిణత

2 తద్ధిమిత – తద్ధిమిత – తహధణత – తాహంత
కిటతక ఝుంత– కిటతకతరికిటతక – తక్కిట–ధిక్కిట
నంధికిట దిద్ధికిట – దిద్ధిక్కు। కుంతారి
తగ్గధిం, దదిగిణత – దదిగిణత – దదిగిణత ॥ తాం ॥

మిశ్రగతి – తకదదిగిణత

3 తాత్రకఝుణుకుందరికిటతక, తహత, ధిమిధిమి
ధిమిత, కిటతక – తక్కిణం, కిణం కిణం
ధృడుగుతకతక ధృగుడుతక తకతక – తతై . తకతై
దిదితె – తకదదిగిణత–తకదదిగిణత–తకదదిగిణత ॥తాం

సంకీర్ణగతి – కిటతక దదిగిణత

4 తాధిత్తక ఝుంతా – ధిత్తకఝుంతా
తాధీతాంగు– తతకిట –ధిత్తాంగు
దినకిట. తాహత, ఝుంతరి – కుకుంద. రికుందరిత
తాంకిటతకదిన్నా – కిటదిన్నా



తకుందరికిటతక – కీ – టా – తా –
కా—దా—దీ—గి
ణా – తా– కి.ట.త.క.ద.ది.గి.ణ.
త. కిటతకదదిగిణత ॥ తాం ॥

చతురశ్రం – ధిగిణత

తా – ధణా – తా – ఝుణా –
తా – ధిమీ – తా – కిటా
తాంకిట, తకదిన – తతకిట – తకదిన
తాంగు, తకిటా, ధికిటా, తకిటతక
తాంతత, తైతత – తాంగు , తకిటధిమి
తక్కిణాంగు, తత్తళాంగు . తరిత – త
కతకిట – కిటతకదదిగిణత – తకద
దదిగిణత– దదిగిణత – ధిగిణత – గిణత ॥ తాం ॥

ఐ. పార్వతీశం

—: మిశ్రజాతి జంపె తాళము నాటరాగము

తఆఆం – తఅఅ – తెఇఇయ అఅఅ – ద
త్త, తఆఅఆం – తతధీంత
తఝుం ఝుంతరిత – తకదికుతక – తధీంగిణత ॥ తాం... ॥

1 తద్ధిత్తాహతఝుంతరి
ధిత్తాహతఝుంతరి
తాహతఝుంతరి
తాంతత్తై, తెయ్యిత్త తత్తై, తాతైహిత
తాంతత్తై తెయ్యిత్త– తత్తై
, తత్తైహిత – తత్తైహిత – తత్తైహిత ॥ తాం ... ॥

2 ధీతాంకిటతక . ధరికిటధా
ధి రుగుకు త్లాం కిటతక, తరికిటధా
ధీల్తాం – కిటతక తరికిటతక — 2 సార్లు
ధీల్తాం కిటతక
త్లాంగుదిన్నత్త — 3 సార్లు ॥తాం॥

3 తాకిటతక, డెగడెగ, తళాంగుతోం
తత్త కిటతక, డెగడెగ. తళాంగుతోం
తళంగుతోం _ తళంగుతోం
తళంగుతత్త.కిటతక తరికిటతోం
ధణాం- కిణాం - తరూం - గధీం, తత్తాం - 3 సార్లు

4 తాదృగుడుజం నగజం తధిమితతా
తత్త దృగుడుజం నగజం , తధిమితతా
తధిమితతా - తధిమిత _ తధిమితతా
తధిమిత, తత్తకిటతక, దదిగిణతాం ॥ తాం ॥

5 తాం. . తాతై తై
, తైతై , దత్త
తోదిగిదాం - తోదిగి. దందందాం
, దాందందం, దందందాం
దం దం, తకదికితక, తకదదిగిణతోం
తోదిగిదీం - తోదిగి. దిందిందీం
, దీం - దిందిం - దిందిందీం
దిందిం,తకదికితక . తకదదిగిణతోం
తోధిగిదాం - తోదిగి, దందందాం
తోదిగిదీం, తోదిగి, దిందిందీం
తోదిగి _ దాందాం
తోదిగి - దీందీం
తోదిగి - దాం
తోదిగి-దీం
ధాందాం _ తకదికితక - తతోంత దొద్దో
దందందాం , తకదికితక, తతోంతః దొద్దో
దాందాం, తకధికితక
దందందాం - తకధికితక
తతోంత, తకధికితక
తొంగుడుతక - తధీంగిణత్తాం ॥ తాం ॥

వి. పార్వతీశం



జతిస్వరము - ఆది ఆఠాణ

చతుశ్రా అ
సరిమపనిస _ సనిదపమగరిస
తా అఅ- అఅఅరి - ఝుఎఎ - ఎంతక
ణా ఉఉఉంతరి తాకుఉఉందా
రిఇఇద అఅంధణా అతఅఅఝుణు
తఝుంతరూంతకు - తరిత . దదిగిణత ॥ తాఅఅ ॥

1 ఝుంత . రూంతకిణ . తారి ఝుంతరిత
తఝుంతరిత - ధణఝుణుత - తకుందరిత
తఝుంతరిత - ధణత ఝుణుత - తకుందరి
తా అఅ - అరిదాం - ధణత దదిగిణత ॥ తా ॥

2 ధాపామపా - దనిసనిపదాప
దనిసరి - సమరిస- నిరిసని . పదనిస
పదమప - రిమసరి - సపమద - పసనిరి
సమరిస _నిరిసని - తకిట దదిగిణత ॥ తా ॥

3 సాస్సని పదాప - దాపమ ; గామప
మాదా అఅతరితధణత, మపగమ
పమా, ధపమరిస, తగణ, జగణ, ధప
సనిరిస, జగకిణాంతరిత, దనిసరి
సనిపదాంధణత - గమపమ, ధపతరి
ధణత- సరిసమరి- తకుంద రికుందరిత
నిసరిన. మరిసని. తకిట, దదిగిణత
తకిట దదిగిణత_ తకిట. దదిగిణత ॥ తా ॥

## - : స్రగ్ధర : -

లోకనాహూంయ సర్వాన్, డమరుకనినదైః ఘోరసంసారమగ్నాన్
దత్వాభీతిందయాళుః ప్రణుతభయహరంకుంచితం పాదపద్మం
ఉద్ధృత్యేజం విముక్తై రయనమితి కరార్ధర్మయ ప్రత్యయార్థం
బిభ్రద్వహ్నింసభాయాంకలయతి నటనం యస్సపాయాన్నటేశః

ఆది హంసధ్వని. జతిస్వరం

చ అ కా
స రి గ ప ని స - స ని ప గరిస
తా అఅఅ తో ఒఒఒ హో ఒఒ- ధీఇమీఇతఅదీంద ॥ తాతో ॥
సా ... నీ ... పా .. గా . సా . గాపాని ॥

1 ధీంతకిట . ఝుణు తాం . . తధి
తకిట. ఝుణుతాం . . ధితకుఝుణు ॥ తా ॥ తో ॥

2 గారీస, సగరిసరినీ
తకుంద, రికుందరితతక ధికి తకతోం
సగరి, సరిని, పనిప, గపగ, రిగరి - స
రిస - గపనిసరి . కిటతకదదిగిణత ॥ తాతోహా ॥

3 నీ .... సరిగరిసని . గపాని
సా ..... కిటతక దదిగిణత
సరిగరి, సనిప, గపనిసరి, తకద
దిగిణత _ సగారిసరీస, దదిగి
ణత _ సరిగపగరి - సనీప _ ధిగిణత
సరీ, నిసా, నిపా, గపాగ, తకిత ॥ తాతోహా ॥

4 సాగ్గరీ సరిసనీ .... ధీంతకి
ట, ధీం. దిధితై . . సనీపగపాని
సా .... దిద్ధితై, సరిగపగరి, సనీ
ప, తకుంద, రికుంద, గారిపాగనీ
పసాని, జగణకు, తగణకు, సనిరి
సని, దదిగిణత- దదిగిణత - దదిగిణత ॥ తాతోహో ॥
నన్నుబ్రోవరావా - నేరమెమిరా మహదేవ?
నటేశ - నాట్య నృత్యతాండవాధీశ
కూచిపూడి- రామలింగేశ ॥ తాతోహో ॥

వి. పార్వతీశమ్

అఠాణ, ఆది జతిస్వరము

చ అ కా
సరిగమపనిస - సనిదపమగరిస



తాం .... తద్ది త్తకిటతాం ..... ది త్తకిటతాం . .
దా .... సారీసనిసదా ..... రీసనిసదా . .
తకిటదిన/తాం .... తహధణత . ఝుణుత, ధిమితాం
దపమపద/ దా .... దనిసరిస . పదప . మరిమా
.... తకతకిట, దదిగిణత ॥ తాం ॥
.... దనిసనిప, మరిమపద

1 తకిటధీం . తరికిటతక తాం _ సనిరిసని
పదనిప, దమపమ - తకిటఝుంతరిత
సరిసమరిస _ తకుంద, రికుందరిత _ సని
పదాప, దనిపమ, గమపద దిగిణత ॥ తాం ॥

2 దా .... పదనిద పమపగామ
దా .... తకిటధీం, తరికిటతక . తాంకిట
కిటతక . సనిరిసని - గామదని . తాకిణఝు
కిణతక, సరిసని . తకిట దదిగిణత ॥ తాం ॥

3 సా సని పదాప, గమపామదా
తఝుం, తకఝుం, తకుందరితఝుం, గ
మపమ, ధప, సనిరిసనీ, ఝుంఝుం
తతక. , సాసానీప , దీదీద్ది
తక, నీనీపామ, ఝుంతతక
, పాపామాగ, దీద్దితక
మామాగ, సారీగ, తద్దిత
కదిణత, తిత్తకదినత, తకదినత ॥ తాంతహ ॥

- : తిశ్రగతి : -

4 తకిట, ఝుకిట తాం, సారిసా
నీప, దానీపమ, తకుందరికిట
సమరి, సనిస, దనిద, మపమ,
రిమరి, తకిట_ తకిట_ తకిట ॥ తాంతహధణత ॥
భారతాంబ కళలపంట - భాగవ

తులకూచిపూడి - సిద్ధేంద్రగురుదే
వ_ శ్రీవెలయు వరమొసగు పార్వతీ
శునకు - తక ధికుతక, దధీంగిణత ॥ తాంతహ ॥

పార్వతీశమ్

కళ్యాణిరాగము_ఖండజాతి త్రిపుట జతిస్వరము

చఅ్రప చకా
సరిగమపదనిస - సనిదపమగరిస
తాం .... తాతెయ్యా _ దత్తతా . .
సా .... సదసనిదపమ _ గమపా . .
ధిత్త్రాంగుడుతక, తరికిటత్రక . దధీంగిణత ॥ తాతెయ్య ॥
సా _ స స . స స . సస సనీపదని

1 సా. నీదాపమప, గమాపాదాని
సరిగరి, సనిదని. రిసీదమ , దదిగిణత ॥ తాంతా ॥

2 సారిగ, సరినిసదా, తకధిమి, తకఝుణు
నీసనిదప, మపగా , . ధితకుఝుణు
సరీనిసదాని, పదాని, సనీదాపమ
దని _ తత్తకిట. తత్తకిట, తత్తకిట ॥ తాం ॥

3 రీ .... దగరిసని, పదనిసరిసా . .
తహాత, ధణత, ఝుణుత, ధిమిత త్తకిట
దగారిసా . . సరీసనీ . . నిసాని
దా . . మదని, తకిట - తకిట _ తకిట ॥ తాంతా ॥

4 సనిదపమా, గదమాగరి. గమగరిస, నిదరి
సా, తాదిన్న. తద్దిన్న తద్దిన్న. తకదిన్నతాం
రిసగరి, సనిద, నిదసనిదపమ' గమపమగరి
సని - తాంగుతకధికి - తాంగుతకధికి
తాంగుతకధికి - నిసనిసారిగరి; తకదదిగి
ణత_ తకదదిగిణత - తకదదిగిణత ॥ తాంతా ॥



త్రిశగతి

5 సనిదని పదనిసా _ గమదనిసా
తాంత; తఝుణు, తకదికి, తతఝుణు
సా రిగ రిసనిద, పా దని దపమగ, సా రిగరి
సనిస, తాంతత్తై, తెయ్యిత్త, తత్తత్తై
తాతెహిత - తత్తెహిత, తత్తెహిత, తత్తెహిత, తద్దింత
సరిగ, రిగమ, గమప, మపద
పదని, దనిస, సగరి నిరిని, ద్దనిద
మదమ. గమగ, రిగరి, సరిస
తకదికుదదిగిణత, తకదికుదది
గిణత - తకదికు, దదిగిణత ॥ తాంతాతెయ్యా ॥
రవ్వజేశినివ్వటిల్లజేయుటమేలా
రాజరాజవని, నిన్నెనమ్మితి
లాస్యనృత్య తాండవాలోల - "రాజగో
పాల" కూచిపూడీ నివాస ॥ తాంతాతెయ్యా ॥

వి. పార్వతీశమ్

-: ఫరజురాగము _ఆదితాళము తిల్లానా : -

తధీంధీం . తధననాc . . తోం తదర ॥ తధీం ॥
అ॥ ప॥ తకిటధీం - తరికిటతక
తాంకిటకిటతక, తకతరికిటతక ॥ దధీంధీం ॥
నాదరదీం, నాదరధీం
తదియన . రధీంత
తధరదాన్, తొంద్ర
దాని, తెరునాదర, దరదిం
తాఝుణు . తకధీంత - తకఝుణు
తకధీంత - తకతరికిటతక
తద్ధి త్తళంగుతోం - తకధి
తళంగుతోం - తకదదిగిణతోం ॥ తధీంధీం ॥

సుదతినీకు తగిన చిన్నదిరా
సురతకేళికది - బలుసూటిరా
సదయుడైన వెంకటేశ్వరానిను
సరగున రమ్మనెరా - సమయమురా ॥ తదీధీం ॥

ఆది నాటకురంజి తిల్లాన

తోంతననదిరి, ననదిరి. తననా
తతోంత, ననదిరి ననదిరి . తననా ॥ తోంత ॥

అ॥ప॥ దిరిదిరి యాదిరి - తాతైతైదత్
, తాదిరిత - తాదిరిత - తా దిరిత ॥ తోంత ॥

1 తాం .... తహధణత. ఝుణతధిమి
తాం .... తకతకిట. దదిగిణత
నాదిరిదిరి . తందిరిదిరియాదిరి
తిత్తిల్లాన తిరితిల్లాన
తాంఝెుణత, ధీంఝుణత . కిటతక
తి త్తిలాన . తిల్లాన . తిలాన ॥ తోంత ॥

2 తాం . . తానే తిత్తిల్లాన, దిరిదిరిదాం . .
తాఝుణత. తాధిమిత . తాతకిట
తత్త, దిద్ది, తొంతొానన్న , ఆశిప్రత్యాశి
తిర్యంగ్ముఖ , తిర్యక్శీర్షం - కైశికి
సాత్వతి, ఆర్భటి - లాస్య - తాండవం ॥ తోంత ॥
కంఠేనాల మ్బయేద్గీతం
హస్తేనార్థం - ప్రదర్శయేత్
చక్షుర్భ్యాందర్శయేద్భావం
పాదాభ్యాం తాళమాచరే
దితి కూచిపూడి నృత్యలక్షణం
కిటతక దదిగిణత - తకదదిగిణత ॥ తోంత ॥

వి. పార్వతీశమ్

ఆదినాటకురంజి తిల్లాన

చలుు చకైు
సరిగమదని పదనిసా - సనిదమగస



ధీంతన దిరనా . తనదిరనా
తతోంతదిరనా - తనదిరనా ॥ ధీంతన ॥

అ॥ప॥ ఉధరధీంతధీ - తధరదానధీం
నాదిరి, దిరితోం - , నన్నందిరితోం, దిరితోం ॥ ధీంతన ॥
ఉదరతోంత, నాదిర్ దిర్‌దీంత . తధరదా
న, దిర్ దిర్ దిర్ ధీంత - తానాదిరనా నాదిరిదిరితోం
తధరధాని . తి త్తిల్లాన, తానాఝుంతరి, దిరిదిరి
తొాం - తకఝెుణు . తకధిమి . తకుందరి, కిటతక
తత్తళాంగు దదిగిణతొాం
అన్నెము పున్నెము నెరుగనురా
కన్నవారి కనుసన్న మెలగి
నిను నమ్మియున్ననను
చిన్నచూచెదవు
వన్నెకాడ(శ్రీ), రాజగోపాల
సన్నుతింతునోకుచేలపురీశ ॥ ధీంతన ॥

వి. పార్వతీశమ్

సురటరాగము తిల్లాన రూపకతాళము

దిరనాంధ్ర - ధీంధీంత - దిరనా
ఉదనిత - తాని దిరిదిరి ॥ దిరనాంధ్ర ॥

అ॥ప॥ తదనిదాన - దరిధీం - ధీం తదిరి
ఉదని తతాన - దిరిదరితోం ॥ దిరనాంధ్ర ॥

1 తధనిదానదిరి - తధని - ఝుణుతఝుణు
తత్తఝుణు కిటతక - ధణత-ధణత-ధణధిం
దితిల్లాన - దిరితిల్లాన - తిల్లాన యిల్లిల్లాన
యల్లలి - యల్లలి- యల్లలిలోం ॥ దిరనాంధ్ర ॥

2 తాహతఝుంతరి - తత్తాకిటతక
దిద్దీకిటతక - ధికిటకిటతక
తత్తాకిటతక , దిద్దీకిటతక
దిత్తళంగుతక - తళాంగుతకధిమి

తకదదిగిణతోం
రారా! రసిక జనహృదయవిహారా!
శ్రీకృష్ణరాయసుకుమారా
మరులు నిలుపజాల నగధీరా :
ఏరా ! సుందర సుకుమారా !
యీవిరహమోర్వజాల - నన్నేలుకోరా ॥ దిరనాంధ్ర ॥

మిశ్రచాపు — కల్యాణి — జావళి

తత్తరపడనేల — తాళతాళరసామి
అత్తింటికోడలరా ॥ తత్త ॥

అ॥ప॥ కొత్తగనే నచ్చి - కొన్ని నాళ్ళాయెర
పొత్తు గడియ, మరచిపోరు మావారు
చిత్తమున కోపముంచకురా
చీకటివేళగాదురా
అత్తగారింట లేకున్నపుడైన
రావై తివిరసామి ॥ తత్తర ॥

1 మక్కువ చెక్కిలి . నొక్కరాకురసామి
నొక్కులెక్కడ దాతురా
అక్కడ నున్నది - అదిగో ఆడబిడ్డ
యిక్కధలెరిగిన - యెగిరి పై బడురసామి
నిక్కముగ నీకె దక్కితిరా
రేవు మాపటకి రాపోరా
పక్కని పంచాదిగది - వెలుపలి
తలుపుమూయకుంచెదరా ॥ తత్తర ॥

2 కౌగిటకిది వేళగాదుర నీకింత
కక్కుర్తిపనియేలరా
బాగుబాగురెవిక - పట్టి నీగోళ్ళచే
లాగిన పిగిలె — యేమని బొంకుదురసామి
గలదురా నీవుకోరిన



కార్యమదియొక జాములోపల
రాగదరమాపటికిమా - లోగిలికి
పడమరకిటికి దారిని ॥ తత్తర ॥

3 వల్లగాదుర _ తోట్లవల్లూరి
వేణుగోపబాల - తగదు - తగదుర
చల్లని పన్నీరు . అత్తరుదేహ
మెల్లబూయ, మూయవశమావాసనల
సల్లలితదాసురామునికృతి
కుల్లసిల్లితివిరా మది - మన
మల్లెకుంతలెవరుజూచిన
అల్లరికి మూలమురసామి ॥ తత్తర ॥

దాసు శ్రీరాములు

: - పార్వతీశు పదములు : -

నాటకురంజి- ఆది - నవోఢానాయకి

చఅళుకై
సరిగమదని పదనిసా - సనిధమగస
మనసాయెరా .... రాజగోపాల ॥ మన ॥

అ॥ప॥ మాథుని శరముల బారికోర్వగలేర ॥ మన ॥

1 రారా నవనీతచోర - రారా
రాధారమణ వేగరారా
చిరునగవుతో మది మురువుతో
శృతిన్ వేణుతో రార ॥ మనసాయెరా ॥

2 బాలనురా ....
సద్గుణ జాలనురా . .
మారు శలాకనురా ....
నయగుణశీలనురా
నవోఢనురా — ॥ మనసాయె ॥

3 యేల? జాగుశేయ నీకిది మేలా —

మన్మనోహర చలమేలా
, మనసేలనో, తనువేలనో
పలవించి పులకించె ॥ మనసాయె ॥
దానిదాని పదనిస నిద, మపగరిసా . .
అందరాని ఫలమంచునెంచి యిటునే
నిదనిసరిగమా – గామదమదని
నుండగ మదిలో – కామజనకుడు
సరిగమగస, నిదనిస – రిస్సానిదమ
కరుణను గను నిజమని – యేమేమియొ
సానీదమగ – నీదా మగస
నూహించుటలు – నీ కేలనవె
దద్ధింగిణత – దద్ధింగిణత
సమయమ్ముచే – కూరుతథ్యమ్ము
దద్ధింగిణత పార్వతీశనుతమది ॥ మనసా ॥
తథ్యమ్ము – పార్వతీశనుతః మది ॥

వి. పి.

కేదారిగౌళ ఆది

చ ఘ ॥ కై ॥ చ అ
స రి మ ప ని సా – స ని ద ప మ గ రి స
ఏ . . . ల . , చలమేల సుగుణాలవాల . .
శ్రీ రాజగోపాల ॥ ఏల ॥

అ॥ప॥ మనసుదీర – నోరారబిలువ
మారాడవేమిరా – మదనజనకయిపు ॥ దేల ॥

1 కరిమొరవిని బిరబిరజని– మ
కరినిదుని దునిమితివనివిని
పరమాత్మా నిను శరణంటిని
కరుణింపవే వరద ॥ యేల ॥

2 గురుకులమున – కుచేలుని చెలిమిని



పురిషెడు నటుకులభోక్తను ప్తివై
దారిద్ర్యతబోనణచిగాచితివి
పురుషోత్తమ శ్రీ పార్వతీశనుత
సా . . నిదప , నిదప, ధపమగరి
కో . . రితిని . రాజ రాజవని
మగరీ . . సా . . నిసరిమప . రీమపని
మదినే . . రీ . . తినను దయగనియదవో
సరిమగరిస – నిసరిస . నిదపమపని
నను మరచిన, నినుమరు, వనుగిరిధర
సరిగసా . . మపదపా . . సరిమపని
నమస్తే . . నమస్తే . . సురభూజ ॥ యేల ॥

వి. పార్వతీశమ్

శ్రీరంజని మిశ్రచాపు

చ సా ఘ చ కై
స రి గ మ ద ని సా – సనిదమగరిస
అలుకజేశెదవేమిరా – రాజగోపాల ॥ అలుక ॥

అ॥ప॥ కనుసన్న మెలగిన – మనసిచ్చిపలుకవు ॥ అలుక ॥

1 వెలవెల చూచెదవేమిరా
తెలతెల వారె
మొలకనవ్వుంగులుకు
మోవికందెనదేమి ॥ అలుక ॥

2 తడబడి నుడివెదవేమిరా
నెడదయురమిటు
వడివడినదరున దేమిరా
నుడివడు తనువుతో
కడుడస్సితివదేమి ॥ అలుక ॥

3 చిరుచెమటలదేమిరా
చేలమెల్లెడ – నలిగియుండెనదేమిరా

చిలుక రౌతుని జనక
చెప్పరాదా నాతో
సా . . సనిదమ , గరిగరిసా
ఈ . . గతి న సు న లయింపకురా
, సరిగమా – గమదని
మదినిను – నమ్మితిని
స రి గ మ రి గ స – రి ని స ద ని మ ద
ప్రథిత గుణగణ – ప్రణుతుకొసగెద
నిరిసపా – నిదమమా – గమదని
తగదురా – తగదురా – మురహర
తద్ధిత్తరికిటతకతోం
ధిత్తరికిటతకతోం
తరికిటతకతోం ॥ అలుక ॥

వి. పార్వతీశమ్

హుసేనిరాగము ఆదితాళము

చసాఋ కైచ
ఆ॥ స రి గ మ . ప ని ధ మ . పనిదనిస
అవ॥ సనిదపమగరిస
ఏమంటిరా – రాజగోపాలని ॥ న్నేమంటిరా ॥
సనిసపదప , మగమపమగరిసా
అ॥ప॥ ఎంతనితాళుదు – రా ..... సామి నిన్ .... యే ॥
1 ఎవరేమి తెల్పిన – నావిగావనుకొంటి
యీతనువు నీ మనసు – నీదనుకొంటి ॥ యేమం ॥
2 ఇంత రాతిరివేళ – నెటకేగినావంచు
సుంతైన నోరెత్తి మారాడనైతిని ॥ న్నేమంటి ॥
3 గుసగుసలు వినవచ్చె
బిసరుహాక్షులనోట
దొనగుజేశితివని వినియు
రుసరుసలాడనైతి ॥ యేమంటిరా ॥



సా . . పా . మపనిదమా . పనిదానిసా
జా . . రా . యిదితగునా, మదిదోచెనా
రి రి సా . ద ద పా – పమగరిస
యెవరీ , యసురో – సుకొనిరో
సరిగమా – గరిగమపా – పమపనిద
యెపతెయో – మదివిరిచెన్ – యెటులొనిక
ని గ రి సా . . స ని స ప ద మ పా . .
సదయుడా . . నను విడదగదురా . .
మా . . పని దామమా . . పపనిదమమా . .
నే. ప సిదా న రా . . కసియేలరా . .
గ రి స ని ద . నిసరిగమా
దయగసర – వినుతగుణా
మగరి, పమగ, దపమ. పనిద, నిసగరి
అబల, నిటుల. సుసురు, గొలుప, తగదుర
సగరిసా, సపదమా, పమగరిస
ప్రియతమా, ప్రణతులో, మరుజనక ॥ యేమం ॥

వి. పార్వతీశమ్

ఖమాస్ ఆది

చ అ ఋ చ కై
స రి గ మ ప ద ని స – స ని ద ప మ గ రి స
చలమేలజేశేవురా రాజగోపాల ॥ చల ॥
అ॥ప॥ . కులకాంతననుపీడి వెలకాంతకడకేగి ॥ చల ॥
1 మదిరాక్షీ మనోహారియా ॥ ముదిమిగల
మదనకేళికి యాసుదతి – సుధారాశియా
అందచందాలనే :బొందుపడియుండ
బొందురు రావేల – గోవిందా – ముకుందా ॥ చల ॥
2 నాకన్న కడు మిన్నయా – నవయవ్వనమున
నీ కన్న కడుచిన్నదా – నిలచిచూడు

ప్రాకులాడెదవేల _ ఫణిపతియని యెరిగి
చీకుచింతలేని సంసారమును వీడి ॥ చల ॥

3 వరశుల్కమేమాయెరా - మాజనకుడొసగిన
కరకంకణమెమాయెరా _ మెరయు రతనాల
పరకాంతకడకేగి - చిరకీర్తి విడనాడి ॥ చల ॥
దానిదా . . దనిసానిదా . . మదని
యేలరా . . చలమేలరా . . కరుణ
సనిదా . . పమనిదా ....
గనరా . . వినవేలరా ....
నీదపా . . మపదాపమా . . సమగారిసా . .
భామరా . . సత్యభామరా . . నెనరుంచరా . .
సగమపా . .
మురహరా .
సమాగమపా - మపా . మపదా -
ఇదేటిపర్గా - కురా . ఆయయొ
నిరిసానిదపాద మపదనిసా . .
విధిచేతలకెంత - పలవింతురా . .
నినిదని సరిగమ - రిగసరి, నిసదని
ఇదిగని జననీ జనకులు _ తగదని
సరీ, నిసా, దనీ, పదా . . మగమపమ
యిదే మిరా, సుతా - కృష్ణా . . యనియనరు ॥ చలమేల ॥

ఐ. పార్వతీశమ్

హుసేనిరాగము _ త్రిపుట

చ సా ళు కై చ

ఆ॥ స రి గ మ ప ని ద మ స ని ద ని స

అ॥ స ని ద ప మ గ రి స

అలిగితే _ మరేమాయె ॥ వాడలిగితె ॥

అ॥ప॥ కలికిరో - అలవాని _ తలపేమొతెలియదు ॥ అలిగి ॥



1 అందాల చందమామ - యా
సుందరి యని బొగడ
చందము గాదన
చిందులు ద్రొక్కెవా ॥ డలిగితె ॥

2 చిన్నారి మిన్నయా ?
నా కన్నయా చెడియ
యెన్నెన్నో రతుల
తన్నోలలాడించునట ॥ అలిగి ॥

3 కూటపోటిగ మేటి
మాటలాడుచు వాడు
నేటి వేకువజామున
మూట ముల్లెగట్టె ॥ అలిగితె ॥
సా సపా . పనిదామ , పనిదనిసా . . పదపామగరిసా . .
ఈ గతిన్ . నను వేచ, తగునటవే . . విధివ్రాత యెటులో . .
ససపమగరీ, సస, సనిదపా, సాదనిసపా, మగరిమా . .
అటు జరుగునె, యొకరిన ననే, మానికనునా, బ్రతుకెటో . .
సరిగమా. సమగరి, సరిగమా
తెలుపవే. దయగని, మనుపవే
మపనిదా, పనిదా, పదనిసా
వసుధలో, యిటువం, టిపతితో
నీ సరిగమగా రిస, నిదపద
కాపుర మెటుచేతునె, ప్రియసఖి
నిసా, పదా, మపా, పమగరిస
సతీ, పతీ, సుఖం, మిటులాయె ॥ అలిగితె ॥

ఐ. పార్వతీశమ్

—: ఆ ది తా ళ ము :—

ఏమనెనే . . . . వాడేమనెనే . . . .

అ॥ప॥ ఈ మరురాయని - బాముల కెటులోర్తునె ॥ ఏమనెనే ॥

12)

1 ఎక్కసమాడెనె - చుక్కల రాయడు
పిక్కటిల్లెనే కోయిల ఘోషలు
పక్కన నవ్వెనే కీరము కిచకిచమని
అక్కరో బ్రతుకెటులోగదె ॥ యేమనెనే ॥

2 విన్నాడా ! నా మొరలను
కన్నాడా ! నా కమ్మని కమ్మను
యేమన్నాడో, తెలుపగదే
చిన్నరీ ! నా రాజగోపాలుడు ॥ యేమనెనే ॥

3 వచ్చునే - నను గని మెచ్చునే
పొచ్చము లేకను మరుకేళికి
హెచ్చిన మదనుని - కోర్కెల కవిశితి
ముచ్చట లాడక - చెచ్చెర దెల్పవె ॥ యేమనె ॥

వి. పార్వతీశమ్

ఆది - రవిచంద్రిక — హరికాంభోజ మేళకర్త

చ అ ఋ చ కై
స రి గ మ ద ని ద స — స ని ద మ గ రి స
ఏలా . . చలమేలా . . .
సనిదా . . మసనిదా . . .
పలుకవేలా . . శ్రీ రాజగోపాల ॥ యేల ॥
మదనిసనిదా . . మాపాద గామాద

అ॥ప॥ పలుమరునను, నలయించుట తగదుర ॥ యేల ॥
స రి స ని ద మ, గ మ సా ని ద గ రి గ మ

1 పిల్లలుగల వారలు తలిదండ్రులు
అల్లుని కోర్కెల నెటుల దీర్తురు
చిల్లర మల్లర కాదాయె - పట్టు
చేలంబుల బెట్టమననగునె ॥ యేల ॥

2 పిలువగ వచ్చిరి పెండ్లికి రమ్మని
చెలియలి పెండ్లట మాఘమాసమున
యిలువాకిలి తాకట్టులో జేరెను
బాలికలను గను, తలిదండ్రులపై ॥ యేల ॥



3 వరశుల్కము లేల్ పదియారొసగిరి
కరకు వజ్రాల కంకణ మొసగిరి
మరియాదకు, నెన్నెన్నో నొసగిరి
సరిజూడగ - వింశతి సహస్రాలాయె ॥ యేల ॥

4 తాళిబొట్టెగద, నా మెడలో నగ
వేళకు పిడికెడు, మెతుకేగద యిక
కాళిక గదమీ గాదిలి చెలియలు
వేళాకోళమె, అత్తమామలన ॥ యేల ॥

వి. పార్వతీశమ్

—: పార్వతీశు కీర్తనలు :—

గీ॥ స్వామి సిద్ధేంద్రు హృదయవాస దరహాస
భాస - భూసురనికర నివాస - కూచి
పూడి పురవాస - లలిత ప్రమోద వేష
రాజగోపాల ప్రణతులో రాజ రాజ ॥

కలహారప్రియ - ఆదితాళము

తాంతకిట - తాంతకిటతో
తై తకిట, తై తకిటతో
త ఝుంతతో - త దీద్దితో
తక తకిట - 3 సార్లు
పరాకు జేశేవేమిరా - రాజగోపాల ॥ పరా ॥

అ॥ప॥ మారాడవేమిరా - మదన జనక, యిపుడిటు ॥ పరాకు ॥

1 జగదభిరామ — ఘననీరదశ్యామ
సుగుణ గణాధామ - సురుచిరనామ
నిగమ పరమా రామ - నిఖిల మోహ విరామ
అజహరి హర నామ - అసురమండల భీమ ॥ పరాకు ॥
తాత్తక ఝుం, తకుం దరికిట - 2 సార్లు
తధితాం, ధితాం, తతై, తతాం — 2 సార్లు
తాంకిట తకఝణు, తతకిట, తకఝణు - 2 సార్లు
తాకిట, ధీకిట, తాకిట తాం - 2 సార్లు

తక తకిట, తక తకిట, తక తకిట తాం - 2 సార్లు
తద్ధిత్తకిటతాం _ ధిత్తకిటతాం, తకిటతాం
(తిశ్రం) దా దిగిణత - 3 సార్లు

వ సం త రా గ ము

ఇభరాజవరద, కంజభవార్చిత పాద
సాధుజనామోద, రారా మన్మనోనాథ
సా .... స ని ని ద ద మ, గ మ ద ని
సా .... స ని ద ద మ, గా మ ద ని
స గా సా ని ద ని, స నీ దా మ గ మ
గ మా గా స ని ద, ని స గ మ దా
తా... తద్ధి, తాకిటతక, తాకిటతక, దింద
తా... తాకిటతక, దిందతై, తాకిటతక దింద
తధితాం, ధితాం, తతై, తతాం - 2 సార్లు
నీ సా ని ద, దా నీ ద మ , గా మా
గ స, స గా మా దా ని, స నీ దా మ
తధిం, తకిటదింద, తధిం, తరికిటతక దింద
తధిం, తరికిటతక దింద, తాకిటతక తాకిటతక, తక
స గా సా నీ ద, స నీ దా మ గ మ
తతోం - తతోం - తతోం - తాకిటతక, తాకిటతక తోం
సా గ మా _ ధీం త ధీం
నీ ద నీ - ధీం తధీం
సగా - తధిం - మదా _ తధిం
, స , త , ని , కి , ద , ట
సనిద, నిదమ, గమదని
ధీత్తాంగుడు తక, తరికిటతక
తధీతాంగుడు తక, తరికిటతక
ధీతాంగుడు తక, తరికిటతక, తత్తరుం



ధీతాంగుడు తక, తరికిటతక
తద్ధితాంగుడు తక తరికిటతక
ధీత్తాంగుడుతక తరికిటతక - తకిట
మిశ్రం - దద్ధింగిణత - 3 సార్లు
ఖండం _ దదిగిణత - 3 సార్లు
తిశ్రం - దాదిగిణత ___ సార్లు ॥ యిభరాజవరదా ॥

వి. పార్వతీశమ్

శ్యామ ఆది

రామా రాఘవ - రాజీవలోచన
కామిత ఫలదా - కరివరదా ॥ రామా ॥
అ॥ప॥ నెరనమ్మినారా _ నీరజనాభా
నేనరుంచిరార - నిమిషమోర్వగలేర ॥ రామా ॥

1 తల్లిదండ్రి గురుదైవము నీవేరా
కల్లగాదురానా యుల్లముగనరా
నల్లనయ్యా! నే తల్లడిల్లితిరా
ఫుల్ల పంకేరుహాక్షా - ఆలాప
విరాపసల్లాపమిల వేడితి ॥ రామా ॥

(సాకీ నడక - త్రిస్థాయి)

2 పితృవాక్య పరిపాలనా కలాపారామా ........
ధాత్రీసుతా హృదాయేశయో రఘురామా........
సవితృకులదీప. అతనుజితరూప . దశరధరామా........
పరాకు - బహూ పరాకు - రామా
పరాకులేకను - బిరానరారా ॥ రామా ॥

వి. పార్వతీశమ్

—: హరికాంభోజి ఖండజాతి త్రిపుట :—

స రి గ మ ప ద ని స - స ని ద ప మ గ రి స
పలుకరాకేలరా - శ్రీరామచంద్ర ॥ పరా ॥
అ॥ప॥ మా . . రాడరాదా
దొరానాతోవాదా ॥ పరా ॥

1 ,నిను నమ్మితిరా యోయినకులతిలకా
నను విడువకురాయో రతిరాజ జనకా
వింటివా? నా స్తితి గంటివా? దయలే
కుంటివా? నత వత్సల టివా?
.... వైనతేయుండు లేదే - వాయుసుతు
డులేడే . . పరుగునరావే ॥ పరా ॥

2 , ముసి ముసినగవులు నీ బిరుమకే దొసగురా
రుసరుస లాడిన నేవెరువను వనురో దొరా
హాసమా? పరిహాసమా? కపటవేసమా? వి
కటహాసమా? యింతమోసమా
.... ఆలోమ విలోమముల్ గనక _ దో
లాయమేలరా సీతారామ
సానిదప - నీదపమ - దాధపమ - పా
కోరితిని _ వేడితిని - దాపరిక - మే
. పమగ - సరిగమపమదప - నిదపమ
లనిక - దశరథ సుతయిక _ నినువద
గమపనిదని. సగరిసా, నిరిసనీ - దసనిదా
లరయెదనిడి, యెవరురా, నిను వినా, జగతిలో
. పనిదపా - సరీ - గామా - పామ
నను గనా - యికన్ - వేరే - లేరు ॥ పరా ॥

వి. పార్వతీశమ్

శంకరాభరణము త్రిశ్రజాతి త్రిపుట

. . . మనసు కరుగ దేమిరా రామచంద్రా ॥ మన ॥
అ॥ప॥ . . . కనరాదో - వినరాదో
యెన్నో ణీధములవేడిన ॥ మనసు ॥

1 . . . వరదుడవని విని
భ్రమసితిరా నా మది
పరువునిల్పుకోవయ్యా
పరమాత్మ దాశరథే ॥ మనసు ॥

2 అంతరమూ , అహల్యపై



చిన్నంతరమూ - శబరిపై
పెద్దంతరమూ _ పౌలస్త్యుపై
పరతంత్రమూ - సూర్య
సుతుపై స్వాతంత్ర్యమూ
హనుమంత నీ స్వాంతమూ
నన్నుగావ కుతంత్రమా ....
యింత, తంతుస్వాంతమందు
నుంత విడుమో సీతాపతే
మా. పని దపమపా, మగరిసని
సా . , నిదపమా, ధపమగా, పమ
గరీ, గామపద
సరిగరిసని - రిసనిద - గారీ
సనిద - రీసానిదప - మాగాసరిగ ॥ మనసు ॥

వి. పార్వతీశమ్

కాంభోజ త్రిశ్రజాతి త్రిపుట

. . . యెందుకోయీ _ అలసత ॥ ఎం ॥
అ॥ప॥ . . . విందు కాదుర - పొందుకాదుర
యిందిరేశ _ గోవిందా - ముకుందా ॥ యెం ॥
. . . ఉన్నావా .... లేకున్నావా
విన్నావా - నీ పీనుల నామొర
కన్నావా - నా కారణజన్మను
యేమన్నావో వివరింపుమురా
విన్నదీ _ కన్నదీ - నీ
మనసునున్నది - తెల్పు
మో రామచంద్రా ॥ ఎందు ॥

2 ప్రాంతమా - యెందరో వేడుట
స్వాంతమా - విని విననటులుంట
హంతమా - ఊరడించిన విడచుట
వంతమా - విసిగించి వేచుట
యికిలింత - సకిలింత - వెకిలింత

చాలింత - రామ రామా
. . . పదపసా . . . పదపరీ
. . సగరిసా . . నిరిసనీ
దసనిదా - పనిదపా - గా్రీ
స్పనిద - రీస్పానిదప - సాన్నీదపమ ॥ యెంచు ॥

వి. పార్వతీశమ్

సంకీర్ణజాతి త్రిపుట - తోడిరాగము

పం . . తముశే .... య . . మే . రా . . /
ఓ . . రామచంద్ర ॥ పం ॥
అ॥ప॥ పరువుగల దొరవు – ప్రథితయశుడవు - చిరు /
తవాని వలె యింత ॥ పంత ॥

1 కావగరాదా యింత - భేదమదేలా /
మొరవినరాదా /
యిది మరియాదా . . నీ బిరుదులకే /
చెరుపగుకాదా /
కాలహరణమేలరా - కరుణమదిని బూనరా
దయను ఇడిగచేరరా – అలసతను /
వీడరా - యినవంశ సుకుమార ॥ పంత ॥

2 రఘురాజుని వంశజుడవురా - రాఘవ /
నను మరువకురా /
తాత తండ్రులు దాతలురా - నీచేత/
లేమోసమురా /
తంతులేలరా – చింతదీర్పరా – రంతు శే
యకుర – కంతుజనక – శ్రీకాంత /
హృదయేశ కౌశల్యాతనయా సదయ
సా . . నిదమ , గమదా మగరి, సనిదని /
సా . . రిగమదని /
సరిస, నిసని, దనిద, మదమ, గమగ, రిగరి /
సరీగామదని /



సరిగరిసనిదనిసా – నిరిసనిదమగమదా . మనిదమగ
మగరిసా
సరిగ రిగమ. గమదమదని – సరిగరి
సగరినీ . నిరిసదా. దనిదమా . గమగసా . గారీసా నీదరీ/
సానీదాప - సానీదాపామ ॥ పంతము ॥

వి. పార్వతీశమ్

## కృష్ణలీలలు

శా॥ శ్రీ గోవిందరాజ నానుపాల కథలన్ శ్రీ మువ్వలో వాసమున్
బాగొందన్ నిటపాడియాడ, నిను సంభావించి శేవింపగా
దే- గోపాల ! మదీయ హృద్వని . నెంతేగూర్మి నీరాజ్ఞిల
క్ష్మ్యాగారంబుగ నెంచి నిల్చినను నిష్టా వాప్తుగా జేయవే ॥

## మోహనరాగం మిశ్రచాపు

(కూచిపూడివారి అంబా పరాకు ఫణితిని

1 బాల పరాకు, గోపాల పరాకు
బాలామణీ – రుక్మిణీలోలాపరాకు ॥ బాల ॥

2 రాజ పరాకు - రవితేజ పరాకు
రాజీవాక్ష గోరాజ పరాకు ॥ బాల ॥

3 అష్ట భార్యా పరివేష్టితుడవై
సృష్టి స్తితికధ్యక్ష. స్రష్ట పరాకు ॥ బాల ॥

4 దుగ్ధ పాయసములు - దధ్యోదనాదుల
శ్రద్ధ గదెచ్చితి - చక్రి పరాకు ॥ బాల ॥

5 మూడు మూరులన నూర్ధ్వపుండ్రఫాల
మువ్వపురీశ గోపాల పరాకు ॥ బాల ॥

6 తకిటతాం - తాం – తాతెయ్యా యనుచును
తాండవమాడేటి తండ్రిపరాకు ॥ బాల ॥

క॥ శ్రీ వరదయ్యా మనః ప్రియ
శ్రీ వత్స విశాలవక్ష – క్షేత్రజ్ఞనుతా

1 ,నిను నమ్మితిరా యోయినకులతిలకా
నను విడువకురాయో రతిరాజ జనకా
వింటివా? నా స్థితి గంటివా? దయలే
కుంటివా? నవ్వ పలేన టివా?
.... వైనజేయుండు లేదే – వాయుసుతు
డులేదే . . పరుగునరావే ॥ పరా ॥

2 , ముసి ముసినగవులు నీ బిరుమకే దొసగురా
రుసరుస లాడిన నేవెరువను వసురో దొరా
హాసమా? పరిహాసమా? కపటవేసమా? వి
కటహాసమా? యింతమోసమా
.... ఆలోమ విలోమముల్ గనక – డో
లాయమేలరా సీతారామ
సానిదప – నీదపమ – దాధపమ – పా
కోరితిని – వేడితిని – దాపరిక – మే
. పమగ – సరిగమపమదప – నిదపమ
లనిక – దశరధ సుతయిక – నిసువద
గమపనిదని. సగరిసా, నిరిసనీ – దసనిదా
లరయెదనిడి, యెవరురా, నిను వినా, జగతిలో
. పనిదపా – సరీ – గామా – పామ
నను గనా – యికన్ – వేరే – లేరు ॥ పరా ॥

ఐ. పార్వతీశమ్

శంకరాభరణము త్రిశ్రజాతి త్రిపుట

. . . మనసు కరుగ దేమిరా రామచంద్రా ॥ మన ॥
అ॥ప॥ . . . కనరాదో – వినరాదో
యెన్నో ఊధముల వేడిన ॥ మనసు ॥

1 . . . వరదుడవని విని
భ్రమసితిరా నా మది
పరువునిల్పుకోవయ్యా
పరమాత్మ దాశరధే ॥ మనసు ॥

2 అంతరమూ , అహల్యపై



చిన్నంతరమా – శబరిపై
పెద్దంతరమా – పౌలస్త్యుపై
పరతంత్రమా – సూర్య
సుతుపై స్వాతంత్ర్యమా
హనుమంత నీ స్వాంతమా
నన్నుగావ కుతంత్రమా ....
యింత, తంతుస్వాంతమందు
నుంత విడుమో సీతాపతే
మా. పని దపమపా, మగరిసని
సా . , నిదపమా, ధపమగా, పమ
గరీ, గామపద
సరిగరిసని – రిసనిద – గారీ
సనిద – రీసానిదప – మాగాసరిగ ॥ మనసు ॥

ఐ. పార్వతీశమ్

కాంభోజ త్రిశ్రజాతి త్రిపుట

. . . యెందుకోయీ – అలసత ॥ ఎం ॥
అ॥ప॥ . . . విందు కాదుర – పొందుకాదుర
యిందిరేశ – గోవిందా – ముకుందా ॥ యెం ॥
. . . ఉన్నావా .... లేకున్నావా
విన్నావా – నీ పీనుల నామొర
కన్నావా – నా కారణజన్మను
యేమన్నావో వివరింపుమురా
విన్నదీ – కన్నదీ – నీ
మనసునున్నది – తెల్పు
మో రామచంద్రా ॥ ఎందు ॥

2 ప్రాంతమా – యెందరో వేడుట
స్వాంతమా – విని విననటులుంట
హంతమా – ఊరడించిన విడచుట
పంతమా – విసిగించి వేచుట
యికిలింత – సకిలింత – వెకిలింత

దేవరముువ్వపురంబున
గోవర్ధన ధరన మోస్తు గోపాలవిభో ॥

నాటకుగంజి ఆది

తాతైతై , దిత్తకతై , తత్త్రమగుడు తై - 2 సార్లు
తహాత _ ధణత _ ఝణుత - ధిమి తత్తకిట _ 3 సార్లు
నమో నమో గోపాలదేవ ॥ నమోనమో ॥

అ॥ప॥ నాట్య నృత్య తాండవాలోల ॥ నమోనమో ॥
రారానవనీత చోర - రార
రాధా రమణ వేగ _ రార
చిరునగవుతో _ మదిమురువుతో
శృతిన్ వేణుతో రార ॥ నమోనమో ॥
శ్రీ క్షేత్ర య్య హృదయచోర
శ్రీ వేలయు మువ్వపురవర
కరుణతోడ మమ్ము బ్రోవరార
మాంపాహిపాహి ॥ నమో నమో ॥
తద్ధితత, ఝణుతాం - ధిత్తత ఝణుతాం
తతఝణుతాం -
తకధికుతక. దధీంగిణత _ 3 సార్లు
రార _ యశోదకిశోర - రార
శతకోటి మన్మధాకార
రత్నాకర సమగంభీర
నవనీతచోర యిటురార
గోవర్ధన గిరిధర రార
పూతన సతి సంహార
కాళీయ మదవిదార
కంసాంతక వేగమెరార
గోప గోపీజనోద్ధార
బృందావన వనవిహార
శ్రీకరభక్త జనోద్ధార
రాధారమణ వేగరార
మువ్వగోపాల యిటురార



భళా! భళా! పరాక్_ బహుపరాక్ _ మువ్వగోపాలా
పరాక్ - తళంగు తకధిమి, తక దదిగిణతోం

జతి

తా - ధ ణా _ తా - ఝణా
తా - ధిమీ - తా - కిటా
తధణ-కిటతక తఝణు - కిటతక, తద్ధిమి
కిటతక, తక్కిట
తధణ - తఝణు - తద్ధిమి . తక్కిట
దదిగిణత - 3 సార్లు ॥ నమోనమో ॥

వి. పార్వతీశమ్

గోపికాకృష్ణ

నవరసకన్నడ రాగము - రూపకతాళము
చల్లలమ్మ మధురకేగ _ చరణమే సాగదే ॥ చల్ల ॥
అ॥ప॥ వేణుగానమేనా . వీనులలరవినబడునదె ॥ చల్ల ॥
1 అత్తపోరు బడలేనుర
హరిహరీ యేమిశేతు
చిత్తమంత నీయందే
చేరియుండెరా కృష్ణా ॥ చల్లలమ్మ ॥
గీ ॥ మౌళి పింఛము, గంఠ దామమును మెరయ
విలసిత గ్రామముగ నొక్క వేణునందు
బ్రహ్మగాంధర్వ గీతంబు పరగజేసె
జతుర నటమూర్తి గోపాల చక్రవర్తి ॥

భాగవతం

ఆది సరస్వతి రాగము

ఎవరిదా మురళీగాన రవళి
అవి యించెనేహృది, అధికృతహేళి ॥ యెవరి ॥
దాదనిసనీద పమరిస - రినిసా . . పమదపామ, రిమపద
, సరి సనిద , నిసనిదప , దనిదపమ, రీమపద
ఘులు ఘులు , ఘల్లను - గజ్జలరవములు
ప్రళయార్భటులై పగిలిచెగుండెలు

యేమని వాకొందు - ఆ తం
డెవరని పేర్కొందు - కృష్ణుం
డౌగాకెవరిందు - ॥ యెవరిదా ॥

—: వసంతరాగము

దా . . దనిదదమగా మగరి
సా . . సనిసగామ , గమదని
సా . సగరిసనిరీ . నిరిసనిదనీ .
దని దదమగా మగమ! గమదాని
కొంటెకృష్ణా చాలు కూన రాగాలు
వింటినోయ్ - ఆపవోయ్ _ వేణుగానాలు
గాపగరి, గమగా . . దమాగమ
గా . . సనీదమగా . . రిసనిదమగా . .
దని దదమగా - నిదని , సమగా . .
తఝం - తఝం - తకుందరి . తత్తొం
ఆడింది . ఆటగా _ పాడింది - పాటగా
వాడవాడల నీదు - నీడ మురిపించేవు ॥ కొంటెకృష్ణా ॥

ఆనందభైరవి

సామగరిసనిసా - సనిదపమ
పా . మగరి సనిసా . నిసాగమపమ
నినలేను వినలేను _ విని వూరుకోలేను
అనరాదు చిరుచేదు - పనికేల బాల్పడెదు ॥ కొంటె ॥
సా . నిరిసనిదపమగరిస
రీ . . నిసరిసారీమపని
సరీమగరిసని - నిసారిసనిదప
మపానిదపమగరిస - నిసారీ మపమ
యెవ్వరెరుగరు మురళి
నివ్వటించేసరళి
కవ్వించి పాడమని
యెవ్వరడిగారురా
యెవ్వరేడ్చారురా



పైడిరాగము

సా . . నిదప . పనిదా . . ధపగరిప
గా . . గరిస, నిరిసా, సరీగపద
బ్రతుకు పూపొదరింట
చితిరగుల పూదేవు
హితవు వెన్నెలవేడి
వెతలు మొలిపించేవు ॥ కొంటె కృష్ణా ॥

శివరంజని

, రిసాదపా. , దాపగా . , ధపాగరీ, రిగాపద
అంటె కోపముగాని కృష్ణా — నీ మురళి
వెంటబడి వేధించు కృష్ణా - నీకునే
కంటబడుటే తంట కృష్టా - ఇటువంటి
కొంటేపనులవలదురా కృష్ణా - నీకు
కోటిదణ్ణాలు రాకృషా

ఏలేశ్వరాచార్య

మూండు ఖండచాపు తాళము (చెలికొంగ్రు)

1 ఎల్లావు యెనకాల - బుల్లిదూడలకాడ
పిల్లనగ్రోవెత్తి . మెల్లగా నూదేవు
నల్లని నా చల్లనయ్యా - ఒక్కసారి
కమ్మగా పాడవయ్యా ॥ యల్లావు ॥

2 పాటగాలికితోట - పై బెగిరిపోవాలి
పైరుగాలిని పిలిచి - పైట సర్దించాలి
నల్లని నా చల్లనయ్యా _ ఒక్కసారి
కమ్మగా పాడవయ్యా ॥

3 తోట మలుపులొ మందతోకలెగబట్టాలి
గాటి కోడెలగుంపు - యేటికెదురీదాలి
చల్లని నా నల్లనయ్యా - ఒక్కసారి
కమ్మగా పాడవయ్యా

4 గోపికలు నిన్నీడ - కూకుండనిత్తార
మాయ మాటలు సెప్పి - మరగేశికెల్తారు

నల్లని నా చల్లనయ్యా - ఒక్కసారి
కమ్మగా పాడవయ్యా

ఏలేశ్వరాచార్య

(గోపీకృష్ణ సంవాదము)

శా॥ యుక్తంకిం - తవశర్వ రీశముఖ, మద్వేణీ సమాకర్షణమ్
బాలేత్వత్కుచమండలం, మమకథం గృహ్ణాతిచేతోజవాత్
వ్యత్యస్తంకురుతే - త్వయాజహిజహిస్వామిన్ వచస్సాధుతే
ఆగోయః కురుతే సయేవభవతాందండస్య యోగ్యంఖలున్ ॥

టీక : - శర్వరీశముఖ = ఓ చంద్రునివంటి ముఖమువాడా, మద్వేణీ = నా జడను, సమాకర్షణం = లాగుట, తవ = నీకు, యుక్తం = ధర్మమా. బాలే = ఓ చిన్నదానా, త్వత్కుచమండలం = నీ స్తన మండలము, మమచేతః = నాచిత్తమును, కథం = యెందుకు - వాత్ = వేగముగా, గృహ్ణాతి = లాగుచున్నది, స్వామి = ఓ స్వామి, తేవచః = నీ మాట, సాధు = బాగుగా, వ్యత్యస్తం = వ్యతిరేకము, కురుతే = చేయుచున్నది జహిజహి = వదలుము- వదలుము - (ఆగోయః) యః = యెవడు - ఆగః అపరాధమును. కురుతే = చేయునో సయేవ = వాడే, భవతాం = మీయొక్క - దండస్య = శిక్షకు యోగ్యఃఖలు = పాత్రుడుగదా ?

ఆనందభైరవి ఆది

మధురా నగరిలో - చల్లలమ్మబోవ
దారివిడుము కృషా ॥ మధు ॥
మాపటివేళకు తప్పక వచ్చెద
పట్టకురా కొంగు, గట్టిగాను కృష్ణ ॥ మధు ॥
కొసరి కొసరినాతో సరసములాడకు
రాచమార్గమిది కృష్ణా ॥ మధు ॥
అత్తజూచితె నన్ను- ఆరడిజేయును
ఆగడమేలర, అందగాడ కృష్ణ ॥ మధు ॥
వ్రజవనితలునను - జేరవత్తురదె
విడువిడు నా చెయి, కృష్ణా- కృష్ణా కృష్ణా ॥మధురాన ॥



: - భ్రమరగీతము : - రాసక్రీడ

ఉ॥ నల్లనివాడు పద్మ నయనంబులవాడు కృపారసంబుపై
జల్లెడువాడు మౌళి పరిసర్పి తపింఛమువాడు నవ్వురా
జిల్లెడు మోమువాడొకడు చెల్వల మానధనంబు దెచ్చెనో
మల్లియలారా : మీ పొదలమాటునలేడు గదమ్మ చెప్పరే ॥

గోపికలు : - అభోగి-ఆదితాళము (ఉద్ధవుడు ప్రవేశం)
ఎవరయ్యా - నీవెవరయ్యా !
యిటకేటికి వచ్చితివయ్యా ॥ యెవరయ్యా ॥

1 ఉద్ధవుడా ఆ బుద్ధిమంతుడేడ
రద్దిగనుండెనె రాజరాజ వహుడై ॥ వుద్ధవుడా ॥

2 బంభరమా నీ భ్రమణమదేలా
సంబరమేలా - చనవేదయతో

3 యెంగిలియన - నేమోయెరుగవు - యా
వెంగలిసంగతి మాకికయేల

4 రోలంబా! యారోదనమేలే
రోశితిమే, యెడబాసిన నుండియు
చాలున్ నీ భ్రమణత్వమునిక
గోపాలున్ తాళక రమ్మనవే

సీ॥ విభుడు మావ్రే పల్లెవీధుల నేతేర
జూతుమేయొకనాడు చూడ్కులలర
ప్రభుడు మాతో నర్మభాషలు భాషింప
విందుమేయొకనాడు వీనులలర
దనువు వులకింప దయితుండు డాశిన
గలుగునేయొకనాడు కౌగిలింత
బ్రాణేశమమ్మేల పాశితివనిదూర
దొరకునేయొకనాడు తొట్రుపడగ

గీ॥ వచ్చునేహరి మేమున్న వనముజూడ
దలచునే భర్తమాతోడి తగులు తెరగు
దెచ్చునేవిధిమన్నాదు దిట్టు వడక
యెరుగబలుకు మహాత్మ నీకెరుగవచ్చు ॥

ఉద్ధవుడు :— శృతిమధ్యమం —బెహాగ్ — తిశ్రగతి — ఆది

ఉద్ధవ వినుమయ్యా - మమ్ముద్ధరింపుమయ్యా - యీ
ప్రొద్దేజనుమయ్యా - మాసుద్దులు తెల్పుమయ్యా ॥ ఉ ॥

1 మధురకేగినాడు — మామాట మరచినాడు
విధి యుకినిసెనేడు — మమువ్యధల గొలిపినాడు ॥ ఉ ॥

2 మ్రొక్కువారమయ్యా - మామక్కువ దెల్పుమయ్యా
దిక్కుతోచదయ్యా - నీకేదక్కితి మనుమయ్యా ॥ ఉ ॥

3 చక్కనయ్యనేడు - యీ పక్కకేరాడు
మువ్వ గోపాలా — యనివేడు
వివరించి చూడు మా గోడు ॥ ఉ ॥

క॥ జననీ జనకుల మిమ్ముం
గనుగొన శీఘ్రంబె వచ్చు - గని భద్రంబుల్
వనజాక్షుం డొనరించును
మనమునవగక కుడు ధైర్య మండనులారా !
(ఉద్ధవుడు నిష్క్రమించి - కృష్ణునితో ప్రవేశము - యిచ్చట
కృష్ణుడు తోటవెలుపల యున్నటులూహించి - రమ్మనవే సముఖాన
రాయబారమేలే యను క్షేత్రయ పదము అభినయించవచ్చును)
— :రాసక్రీడ త్రిశ్రగతి బేహాగ్ ఆది

స్వాగతమోయి - జై జైజై - మువ్వగోపాల ॥ స్వా ॥

అ॥ప॥ జాగుజేసితేల - చలమేల
సుగుణాలవాల ॥ స్వాగత ॥

గోపి ॥ బృందావనివిపినమాయె
వ్రేపల్లెయు చిన్నవోయె
వేణుగానమే వినగ
వీనులెల్ల మురిసిపోయె ॥

2 ఆటలాడుదామ
సయ్యాటలాడుదామా
పాటబాడరా దొరా
నే నాట్యమాడగలనురా ॥

3 చుప్పనాతి యువిద - నది
గొప్పచెప్పు సువిద



చెప్పమనసు సిగ్గురా
ఉప్పర మదె బోదమురా ॥

4 ఇందువదనరార
నీ వెందుబోయితౌర
సుందరాకారా -
మమ్ముసురుగొలుపమేరా ॥

5 జాగుశేయనేల- నో
వేణుగాన లోలా
రాసక్రీడాలోల
మమ్మేలు మువ్వగోపాల ॥

వి. పార్వతీశమ్

కృష్ణ :- మ॥ చెలువల్ దవ్వులనున్న వల్లభులపై జిత్తంబులన్ గూర్తురు
త్కలికం, జేరువవారికంబె — నదియుంగా కెప్పుడు నన్ను మీ
రలు చింతించుచునుండ గోరియిటుమూరస్థత్వముంబొందితిం
దలకంబోలదు నన్ను గూడెదరు నిత్యధ్యానపారీణలై

కాంభోజి -- ఆదితాళము

వింతలు వింటివా యశోదా — నీ తనయుడుజేయు ॥ వింత ॥

అ॥ప॥ కాంతుడు నేను గూడి— యేకాంతములాడుచుండగాను
అంతలోనె చాటున పొంచి - యెంతపని జేశెనోయమ్మ ॥ వింత ॥

1 సుందరులందరు మందిరమందున
నందరితందరు ముచ్చటలాడుచు
తొందరపడుచుండగ నీ నందను
డందరిలోదూకి - కొందరి వస్త్రము
లందరుజూడగ — ముందరగాలాగియు
నందరిలో — చిందరవందరజేశిప్పుడునీ
ముందరగానే బాయెగదమ్మ ॥ వింతలు ॥

2 ఉత్తమాటలు గావమ్మ — మా
అత్తవారింటికి - అర్ధరాత్రివేళ వచ్చి
సందుల మొత్తలలోదాగి
అత్తరి వారవతలికి బోవ

బిత్తరి బితరిచూపులు జూచుచు
హా తెరీ! లోపలనున్నావాయని
బిత్తరీ! గోడకువత్తె గదమ్మ ॥ వింతలు ॥

3 దొడ్డదొర కొడుకా – మాబిడ్డ
చడ్డకోపధారి – దాని
వద్దరించుకపోయిపైన చెడ్డపనిగాని
దిడ్డి తలుపునవచ్చి, ఆడబిడ్డ చాటున పొంచి
వద్దరించుకపోయి – పైనబడ్డాడట నీ బిడ్డ ॥ వింత ॥

4 అండజాక్షి మా యింటిలో
మెండైనట్టి పాలు పెరుగు
కుండలకేగి పాడి గ్రోలుచుండగాను
దండిగా – మా చెల్లెనునే –
నుద్దండముగా లోపలికిబోవ
మెండుగ వెన్న యిద్దరి
మోమునిండ బూశెగదమ్మ ॥ వింతలు ॥

5 బాలికామణీ! మా యింటిలో
మావారులేకుండుట జూచి
లాలించి . మదనుని కేళికి – రా . రమ్మనెనే
మేలుగా శ్రీతుంగతుర్తి – బాలకృష్ణనేలుస్వామి
యీవేళ వద్దనగనన్ను
తాళ్ తాళమని యేమోజేశె ॥ వింతలు ॥

తుంగతుర్తి బాలకృష్ణ

:- ఆది ఖమాస్ శివమోహిని :-

మోహిని ;-
నాయందచందంబు నా చెల్వమును జూచి
బ్రహ్మాండవాసులు – పరవశులుగారే ॥ నా ॥

1 కనుసైగజేసిన కైమోడ్పులియరే
చనువిచ్చిబల్కిన – వినమ్రులు కారె ॥ నాయంద ॥

2 అందెల రవళించ – డెందముప్పొంగదె
కింకిణీక్వణక్వణల – వెంగళుల జేయనె ॥ నా ॥



3 పైటచర సామతో మై మరపు గల్పింతు
నూటిమాటలతోడ – చుక్కల కెక్కింత ॥ నా ॥

4 కూచిపూడీ మేటి నృత్యకళాపేటి
సరస వచనోద్దాటి – నాట్య కళాబోటి ॥ నాయంద ॥
( శివుడు మోహినిని గాంచి మోహాతిరేకుడై వెంటబడును.
మోహిని శివునకు – దాక్షాయణిగా – పార్వతిగా – గంగగా
కన్పించును )

శివ మందాక్రాంత వృత్తము

కావాకాంతా? కలభగమనా! దక్షిణా! దక్షకన్యా!
రంభోరూ మాంరమయ. రమణీ సాపరాధంప్రపన్నం
నేzయం గౌరీ! కధమిహాభవేత్ప్రేయసీ మీననేత్రా!
గంగా! నస్యా దపిచ, త్రి జగన్మోహినీ స్యాదనన్యా ॥

టీక ;– కావా కాంత = ఎవరీసుందరి. కలభగమనా = ఏనుగుగున్న వలె నడచుచున్నట్టి – దక్షిణా = దయగల, దక్షకన్యా = దక్ష పుత్రికా? (అయి వుండును) రంభోరూ = అరటిబోదెలవంటి తొడలు గలదానా – మాం = నన్ను – రమయ = ఆనందింప జేయుము, రమణీ = ఓ సుందరీ – సాపరాధం = అపరాధముతో కూడిన నన్ను – ప్రపన్నం = నీవేగతియయినవాడను.
(రంభోర్వూ, రమణీ సాపరాధం ప్రపన్నం మాంరమయ)
నేzయం ( న + ఇయం ) = ఈమెకాదు. గౌరీ = ఓ పార్వతీ కధమి హాభవేత్ = ఇచ్చట యెట్లుండును. ప్రేయసీ = ప్రియురాలా! మీన నేత్రా = చాపలవలె చంచలనేత్రములుగలదానా
(ప్రేయసీ మీననేత్రా కధమిహాంభవేత్)
గంగా = గంగయేమో – నస్యాత్ = ఆమెకాదు. అపిచ = అయినచో – త్రిజగన్మోహిని (స్యాత్ ) = మూడులోకముల మోహింపజేయునది. అనన్యా = ఇతరుల సొత్తుకానిది. స్యాత్ = అయి యుండును. (అనన్యా త్రిజగన్మోహినీ స్యాత్)

తాత్పర్యము :– ఎవరీమె? యీ సుందరి యేనుగుగున్నవంటి నడకగలది. దయాశీలియగు. నా దక్షకన్యయే – ఓరంభోరూ! నీ విషయముననేను

సాపరాధుడను. నీవుతప్ప వేరుగతిగానను. నన్నానందింపజేయుము. ఈమె దక్షసుత గాదే? గౌరియా? ఓ పార్వతీ! యీమె పార్వతి యగుచో, మీనచంచలములగు కన్నులతో నన్నేలజూచును. నా ప్రేయసి యిచటికేలవచ్చును? గంగయేమో? ఆమెయుకాదు. మరి యెవరీమె? అనన్యాసక్తయగు త్రిజగన్మోహినియై యుండును.

- ఆభోగిరాగము — ఆదితాళము : —

, కౌగిలినీయవే మోహినీ
కైశికి విలసిత రూపకళాధారిణీ ॥ కౌగిలి ॥

1 మనసారచేరరావె
అధర సుధారసము గ్రోలనీవె
మదన కదన సంకేళికేలిలోనా
మదిగొన్న విరాళిదీర్పంగ రావె ॥ కౌగిలి ॥

2 కంటిని నీపై భ్రమ గొంటిని
జంటకురమ్మంటిని
ఆర్తి దీర్తువనుకొంటిని — హటముశేయ
దటవుగాదింక, విటుకులాడి
కటకటలుమాని ॥ కౌగిలి ॥

శ్లో॥ కామం కామవిజేతరిత్వయికథం?
రూపా త్తవేదంజితం!
హాస్యాయైవభవేజ్జ రస్యసరసం!
పశ్యాద్యమాంయవ్వనం
కాపట్యేనజితాస్సతీగిరిభవే?
నాస్మాదృశీవంచకా!
త్వాంకా విశ్వసతే! కరోమిశపథం
మూర్ధ్నాచయాచేసఖీ

తా॥ మోహిని :- కామవిజేతరి — కామమును జయించువాడవైన త్వయి= నీయందు - కామం = మోహప్రవృత్తి - కథం = ఎట్లుకలిగినది?

శివ :- తవరూపాత్ = నీయొక్క రూపమువలన - ఇదం = యీ కామ విజయము - జితం = జయింపబడినది-

మోహిని ; - జరస్య = ముసలివానియొక్క — సరసం = సరసవచనము - హాస్యాయైవ = ఎమతాళికే - భవేత్ గురియగును-



శివ :- అద్య = ఇప్పుడు - యవ్వనం = యువకుడనైన — మాం= నన్ను, పశ్య = చూడుము-

మోహిని :- కాపట్యేన = యిట్టి కపటము చేతనే - సతి = దాక్షాయణియు - గిరిభవే = గిరియందు బుట్టిన - గంగ పార్వతులు - జితాః = జయింపబడినారు- వంచకా = ఓ వంచకుడా - అస్మాదృశీ = నా వంటిది - నా = కాదు (మోసగింపబడదు) త్వాం నిన్ను - కా = ఎవతె- విశ్వసత్ = నమ్మకొనును -

శివ :- శపథం = ప్రమాణము ( నిన్నువదలనని ) కరోమి = చేయుచు న్నాను - సఖీ = సఖురాలా - మూర్ధ్నాచ = శిరస్సుతో - యాచే = యాచించుచున్నాను -

( నారాయణం రఘునాథ చక్రవర్తి భట్టాచార్య )

—: అది చెట్టులెక్కగలవా సరహరిపుట్టలెక్కగలవా పాటరీతి

మోహిని : - గంగవీడగలవా శంకర గౌరి వీడగలవా
గంగగౌరుల సంగమంబును భంగ పరుపగలవా ॥

శంకర : — గంగవీడగలనే మోహిని గౌరివీడగలనే
గంగ గౌరుల సంగమంబును భంగపరుపగలనే ॥

మోహిని : - నందివీడగలవా ప్రమథగణము వీడగలవా
నంది ప్రమథుల బంధనంబును త్రెంచివేయగలవా

శివ : - నందివీడగలనే ప్రమథగణము వీడగలనే
నంది ప్రమథుల బంధనంబును త్రెంచివేయగలనే ॥

మోహిని : - భుజగహారమెల్ల పుట్టెలపుటిక హారమెల్ల
భూతీ అక్ష మాలల చర్మాంబరములనెల్ల వీడగలవా ॥

శివ : - భుజగహారమెల్ల పుట్టెలపుటికహారమెల్ల
భూతీ అక్ష మాలల చర్మాంబరములనెల్ల వీడగలనే ॥

మోహిని : - జడల వీడగలవా స్మశానవాటివీడగలవా
జడలతెంచియు సుడులు తిరిగెడి కురులు బెంచగలవా ॥

శివ : - జడలవీడగలనే స్మశానవాటివీడగలనే
జడలతెంచియు సుడులుతిరిగెడి కురులు బెంచగలనే ॥

మోహిని : - నాట్యమాడగలవా శంకర పాటబాడగలవా
పాటబాడుచు మేళవించియు నాట్యమాడగలవా

శివ :- నాట్యమాడగలనే మోహిని పాటబాడగలనే
పాటబాడుచు మేళవించియు నాట్యమాడగలనే -

మోహిని :- కూచిపూడిరీతి నృత్యపు సాంప్రదాయఖ్యాతి
పాటబాడుచు నాట్యమాడుచు భావమొసగగలవా

శివ :- కుచేలపురివాడ నృత్యపు సాంప్రదాయగాడ
పాటబాడుచు నాట్యమాడుచు భావమొసగగలనే ॥

(శివుడు మోహినిని కౌగలించి సుషుప్తిలో నుండును. మోహిని విష్ణువుగా మారును కర్కశమగు, తను స్పర్శనమునకు చకితుడై తన చిన్నతనపు చేష్టకు వెరగుపడి, విష్ణుని ననునయ వాక్యముల బ్రతిమాలును )

శివ :- గీ॥ ఇంత మోహముగొల్పిన యింతివీవ
శివ్వమోహినివైన యో విశ్వరూప
కూచిపూడినృత్యకళా నిగూఢ చాప
ప్రణుతులికెగైకొను సఖుడ ప్రమదమునను ॥

వి. పార్వతీశమ్

నవరసములు

శ్లో ॥ శృంగారం క్షితినందనీ నీ విహరణే - వీరంధనుర్భంజనే
కారుణ్యం బలిభోజనేzద్భుతరసం, సింధౌగిరిస్థాపనే
హాస్యం శూర్పణఖాముఖే భయవహేభీభత్సమన్యాముఖే
రౌద్రంరావణ మర్దనే శాంతంవపుః పాతునః

తాత్పర్యము:- సీతతో విహరించునపుడు శృంగారమును - శివధనుర్భంగమందు వీరరసమును- కాకాసురినియందు, దయయు, సముద్రమున పర్వతములుంచునపుడు ఆశ్చర్య రసమును - శూర్పణక మోమున హాస్య రసమును, ఇతరస్త్రీల మోమున భీభత్సరసమును, ( అసహ్యత ) రావణ సంహారమునందు రౌద్రరసమును, మునీశ్వరులయందు శాంతరసమును, అయిన రూపము మమ్ము రక్షించుగాక ( రామ కర్ణామృతము )

— : శృంగార చాటువు : —

శా ॥ మాతః కేళిగృహంనయామి శయతుం
కస్మాశ్చచంద్రాననే?



జామాతాతవ - నిర్ధయో - భుజలతా
పాశేనమాంబాధతే
వక్షోజగ్రహణంకరోతిసతతం
ఓష్టం దశత్యాz దరాత్
నీవీబంధన మోచనంచకురుతే
నిద్రాంనలేభేz నిశమ్ ॥

టీ :- మాతః = తల్లీ ! శయతుం = పండుకొనుటకు - కేళిగృహం = పడకటిల్లు - నయామి = పోను - చంద్రాననే = చంద్రునివంటి ముఖముగలదానా, కస్మాచ్చ = ఎందువలన - తవజామాతా = నీ అల్లుడు, భుజలతా పాశేన = బాహులతాపాశముతో - మాం = నన్ను - బాధతే = బాధించుచున్నాడు - వక్షోజ = స్తనములను- గ్రహణంకరోతి = గట్టిగా పట్టుకొనుచున్నాడు, సతతం = ఎల్లప్పుడు, దశత్యాz దరాత్ = ( దశతి + ఆదరాత్ ) = ప్రేమతో, ఓష్టం = క్రిందిపెదవిని. దశతి = కరచుచున్నాడు - నీలీబంధ + మోచనం+ చ = కోకముడి విప్పుటయును-కురుతే = చేయుచున్నాడు, నిద్రా + న + లేబే + అనిశం - అనిశం = ఎల్లప్పుడు, నిద్రాం = నిద్రను, నలేచే = పొందకపోవుచున్నాను

బేగడ జంపె ఉదయకుంకుమ చిట్టిబొట్టు
ఏడుగుఱ్ఱాలతో - జోడించి నీరధము
బాలభాస్కరదేవ - పరుగెత్తబోకోయి
కరుణించి మాయింటి - గడపలో దిగవోయి
అర్ఘ్యపాద్యాదుల - నర్చించుకొందోయి
ఉదయకుంకుమదేవి - కదలిరావమ్మా
ఉదయకాంతుల తోడ - నోలలాడింతు
తల్లి నాగౌరికి, దయ రానెవచ్చింది
చేయరెమేళాలు - చిట్టిపక్షులార
పాడవేకోయిలా ప్రణవగీతాలు
మానవేతుమ్మెదా కూనరాగాలు
ఆడవే నానెమలి - అణిము త్తెముల

విసరవే నీ సురటి - వెసపొన్న ఆరటి
వున్నాగకురియవే - పువ్వుల వాన
తల్లి నా గౌరికి - దయరానె వచ్చింది
చిట్టి ముత్తయిదువలు - చేరరారండి
చేరరారండి - చేరండి ॥

ఏలేశ్వరాచార్య

మాండు_జెంసె —భావగీతం

ఈ వలపు ముత్యాలు - యెవరొలుకబోశారు
హృదయ పాత్రలో మధువు - యుబికిచిం చిందెమొ
ఈరోజు మల్లియా - యింతనవ్వానాతొ
పరిమళపు దొరగార - పయనమెటకండి
ఈ పొదలమాటున - యీ మామిడిలోన
మాలతీ, అదియేమె - మంతనాలాడేవు
నలువురు నినుజూచి - నవ్విపొయ్యేరు
చివురుబోణులశిగ్గు - చెరువదలచావా
ఏ కొమ్మచాటునే - ఈవు - కూ - కూ - యంచు
కోయిలా యెవరినే - కొసరికొసరి పిలుపు
రానెవచ్చావా - రారాణి వేతుమ్మెదా
పడిపోయినట్లే మొపలుకరించేవు
ఇంత అగడమేమె _ ఈగాడ్పుకుఱ్ఱనికి
వూదుమారము లేపి పొంగిపోతున్నాడు
ఏదొ బ్రహ్మనంద - మీనాడు వలచింది
ఆనందమే - బ్రహ్మనందమే
మహదానందమే ఏలేశ్వరాచార్య

త్రిశగతి మాండు

రండోయ్ - రండోయ్
వీరులు _ శూరులు - ధీరులు మీరలు ॥ రండోయ్ ॥
మన భారతమాతకుజై



మహాత్మగాంధికి జై
మనసు మనసుగల్పి - చిలిపిపొరలు దుల్పి
సలిపి స్వాతంత్ర్యపు _ సమరంబు జయవెట్ట
దేశ యోధులకుజై - దేశోద్ధారకులకు జై
స్వాతంత్ర వనమదేచల్ల చల్లన బూచె
పరిపక్వమధురంపు పండ్లు పండ వెగాచె
అల్లనల్లనగాలి _ మెల్లమెల్లనవీచె
పూచినపూలతో దండలు
కాచినపండ్లతో తిండులు
వీచెడి గాలులఅండలు

భారతభాగ్యంపు కొండలు

అండకొండలబ్రాకి - దండిమగటిమిజూపి
పండువెన్నలకీర్తి పాలింపవోయ్
హాయని _ హుూయని - సైయని - శత్రుల
అరిగట్టి _ బిగివెట్టి - ఉరిబెట్టవోయ్
రండోయ్ - రండోయ్ -

చతురశ్రగతి

కడుపునింపుకొను జీవితమేలా
కాళ్ళుముడుచుకొని పండుటమేలా
కార్యసాధనకు, కదలెడువేళ
కంకణరవములు , గల్ గల్ గల్
అనగా - వినగా _ కనగా - మునుగా
ఆంధ్ర పౌరుషపు - అఖండకీర్తులు
తరలిన దిక్కులల , తళ్ తళ్ తళ్
అరులకు గుండెలు - ఝల్ ఝల్ ఝల్
విరిసిన హృదిలో _ కురిసిన తేనెలు
పారింపగవలె ప్రజానీకమున
భళిరా - శహబాస్
భళిరా _ శహబాస్

భారతమాతకు - పెద్దబిడ్డవై
పరువు నిల్పగా - కరువు దీర్పగా
రండోయ్ — రండోయ్
తదిందక్క , తిందక్క — తదిందక్క
ఒలియొ - ఒలియొ — ఒలియో
పచ్చపచ్చనౌ పంటపొలంబుల
పసిడి కంకులను పండించగనోయ్
పరువు తెలుసుకొని కోయగనోయ్
బరువగు మెపులుగట్టగనోయ్
పంట కళ్ళముల గొట్టగనోయ్
బస్తాలకునవి పట్టగనోయ్
బళ్లు తోలుకొని - చల్ చల్ చల్
కిర్షకులారా కదలండోయ్
కనలెడు పేదల గాంచడో య్
రండోయ్ -
శ్రామికజీవితజయభాషణమే
జగతికి స్వర్గముగాగలదోయ్
ప్రగతికి బంధులు కొగలర్గోయ్
సుగతిని దేశముమనగలదోయ్
- రండోయ్ -
జై జవాన్ — జై కిసాన్ జైహింద్
ఎలేశ్వరాచార్య

-: చతురశ్రగతి : — BEGGERSONG

ఓ . . . మేలుగలరావమ్మో . . . మేలుగల శీతమ్మ
ఓయమ్మ - ఓ తల్లి
ఊరికె చూస్తారేమమ్మా
ఓ మాదాకవళం వేయమ్మా
బురకడు యేడిసెనమ్మా
బుద్ధులు తెలియని వాడమ్మా
( ఓ యమ్మ - ఓ తల్లి - ఓ రావమ్మగారు - ఓ యంకమ్మగారు



ఓ యిసాలాక్షమ్మగారు - ఓ తల్లో ఒల్లి ఒల్లి డొక్కపేగులు
నెప్పెడుతున్నాయ్ తల్లో
మాదాకవళం మాయమ్మా
మడిమాన్నాలేకావమ్మా!
ఓ దొరో - ఓ యంకయ్యగారు - ఓ రంగయ్యగోరు
మానవులంతా యొకటే
వినరయ కులములు రెండే
ఆడా మగలనుజేశినబెమ్మ
యిడియిడిజేశెను బీదసాదలుగ
అయ్యా, మాయయ్యా ఓ .... అయ్యా ....
కమ్మని — కమ్మని — కళలను జూపే
కళాక్షేత్రమే మాదయ్యా
కళాకారులము మేమయ్యా
ఓ అబ్బో - ఓ అబ్బో - ఓ అబ్బో -
పుట్టుకకళలకు మాది
పొట్టలనింపులమీది
కోటకుదీటగు కళలకెల్లను
కూచిపూడియే మాది.
ఓ అబ్బో - ఓ అబ్బో — ఓ అబ్బో -
మాదాకవళం మాయమ్మా - మడిమాన్నాలేగావమ్మ
వి. పార్వతీశమ్

ముఖారిరాగము ఆదితాళము

శ్రీపశుపతి హిత — హైమవతీ - బ్రోవు భగవతీ
శ్రితజనమతిహిత - శృతిపదనతయుగ
ధృతి దూలితి శతధృతిపితృసోదరి ॥ శ్రీ పశుపతి ॥
అ॥ప॥ శతపత్రనేత్రి - సముదరిపుజయిత్రి
సీలాభ్రసుగాత్రి - పరమపవిత్రి ॥ శ్రీ పశు ॥

1 నన్నుబ్రోవనిప్పుడు దయరాలేదా
సమయమూకాదా - నీ మనసుకరుగదా
నన్ను బ్రోవరాదా - భేదమేలవాదా ॥ శ్రీ పశుపతి ॥

2 రామా ! చతురశ భువనాభిరామా !
శ్రీరామ పరతత్వసీమా !

నిన్ను గొలతుము ఖజితసోమా ।
నను బ్రోవు కరుణాలలామా
భవము ద్రోయుమా - భయము దీర్పుమా ।
అభయమిమ్ము మా ॥ శ్రీ పశుపతి ॥

3 పాదములకు ప్రణమిల్లితి
పాపములను దలద్రుంచు - క
పాలధరుని మనోహారిణి
పావనచరిత - ఫాలలోచని
పాలనమొనరించు - పరమపావని
బాలా త్రిపురసుందరి జనని ॥ శ్రీ పశుపతి ॥

4 విగతరాగ - వేగముగరాగ
జాగులేల ముఖారిరాగానురాగ ॥ శ్రీ పశుపతి ॥

5 రవ్వజేశినివ్వటిల్లజేశితివమ్మా!
యేమిసేతునమ్మా!
మవ్వంబున బ్రోవవమ్మ జననీ ।
మువ్వగోపాలగారపుభగిని
స రి మ గ రి సని- స రి గ రి స ని ద - స రి స ని ద ప మ
కరుణను గనుమ - మనవిని వినుమ , త్వరగమనుపమ
ద ని ద ని ప ద పా - స ని రి స ని ద ప-మ గ రి మ ప నిద
దివిజనుత ఉమా - చలనసునయన - శశిజిత వదన
ప మగ రి స ని ద-ప ద స రి మ-ద స రి మ ప-స రి మ ప ద
అసిపదమవని ॥ అచలసుత - మునిసన్నుత-దురితహత ॥శ్రీపశు॥

బొక్కా రామబ్రహ్మంగారు

చతురశ్రజాతి రూపకతాళము కమాచిరాగము

శ్రీ మోహినీపురానాథ ॥ శ్రీ ॥

అ॥ప॥ కౌమారీ ప్రాణనాథ ॥ శ్రీ మోహిని ॥

1 కామారీ । కరమృగధర
సోమసూర్యవహ్నినయన
సామగానలోలశివా
వ్యోమకేశమాంపాహి ॥ శ్రీ మోహిని ॥



2 వికసితపంకజవదనా
ప్రకటిత కైలాసనదన
అకలంక మానసయుగ
అంగజ దమనా
ఖగరాజ తురగపూజిత
విగతకలుష విశ్వనాథ
అగణిత పావన సుచరిత
సకల వినుత సకలేశ్వర
సా . . రి స ని ద. స ని ద ప. ని ద ప మ. గ మ గా మ ప మా . .
కో . . రి న వ ర. ములొసగె. దవనుచు. వి ని నీ ప ద నీ
ప ద ని ద . గ మ ప ద ని రి సా. . రి స ని ద ద ని ని.
స రి సా
రజములె గతియనుచు సా. . రెకును దలచితి. ని క రా
,రి స ని నీ, స ని ద దా, ని ద ప. స స ని ద ప మ గ మ
పా ప మ
ర - హ ర - మే రు ధ ర - కో, రి తి ని. సురపతినుత. వర
వెంకట
దా ని స స ని. రి సా నీ ద - స నీ ద ప మ
దాసవరద మొరాలించి - వరాలొసగు ॥ శ్రీమోహిని ॥

కాంభోజి — ఆది — తిశ్రగతి

బాలంపాల యమాం - జలజాయ తనయనం ॥ బాలం ॥
గోపబాలం - నందబాలం పాలయమాం జలజాయ తన
యనం ॥ బా ॥

1. నీలఘనకాయం - నిర్జరమునిగేహం ॥ బాలం ॥
2. నవనీత హరణనిపుణం - అవిరళ సత్కరుణం ॥ బాలం ॥
3. రాసక్రీడాలోలం - వాసుదేవపాలం ॥ బాలం ॥

పెదవాసుదేవ శాస్త్రిగారు

—: కాంభోజి — మిశ్రచాపు — తత్వము :—

నరహరి భజన నోటనరా
ఓరి పిరికిజీవుడా - నే చెప్పినమాట వినరా ॥ నరహరి ॥

అ॥ ప॥ నోటనర - నోటనర - నోటనకుంటె వినర ॥ నరహరి ॥

1. చుట్టాపక్కాల నమ్మకురా - ద్రవ్య
చట్టుంటె వారునీ - చుట్టుజేరునురా
పెట్టకపోతె కోపమురా - పుస్తె
గట్టిన భార్యైనా - తిట్టిపోయునురా ॥ నరహరి ॥

2. ఇతరుల దూషింపబోకు - చూచి
యితర భామలతో - పక్కిలించబోకు
యితరకొంపలు బుచ్చుకోకు - యోరి
యితరుల కలనైన - హింసించబోకు ॥ నరహరి ॥

3. పలుగాకి మాటలాడకురా - దేహ
బలము జూచుకునీవు - భ్రమసియుండకురా
కులమెక్కువని గర్వించకురా - చాలా
కలిమి గలవాడవని - దరిద్రుల దెప్పకురా ॥ నరహరి ॥

4. హరిదాసు లెవరైనగాని - వారి
తెరువుకు బోయితె - పరలోక హాని
నరకము ప్రాపమయ్యేని - కాన
గురుతుంచుకునీ - దుర్గుణములు మాని ॥ నరహరి ॥

5. ఎప్పటికీ మేను స్థిరమా - ముప్పు
తప్పింప నీ తాత తండ్రుల తరమా
ముప్పెన్నటికి తప్పదనుమా - చాలా
తిప్పలున్నవి - సద్గురునిపుడె గనుమా ॥ నరహరి ॥

6. అంతా మానుదుష్టతనము - పాప
మెంతజేశిన - కాలమునికే నయము
అంతరమున నుంచుకొమ్ము - బుద్ధి
మంతుడవై - సన్మార్గమున మనుము ॥ నరహరి ॥

7. పలుమారుదెల్ప నేటికిరా
చాలా శ్రీధర్మపురి లక్ష్మికాంతుడె గతిరా
గొలిచితే మోక్షమొచ్చునురా - కాన
శేషాచల దాసుమాట - నిశ్చయమనుకోర ॥ నరహరి ॥

—: ఎ రు క :— నృత్యనాటిక

• గీ॥ శ్రీ మదాంధ్ర లలితకళా చిద్విలాస



భాస భూసుర నికరనివాస - కూచి
పూడి పురవాస - లలిత ప్రమోదహాస
రామలింగేశ - రామేశ - శ్రీ మహేశ ॥

& గీ॥ వినుడు జనులార మోక్షార్థ వివరమెల్ల
అల్ల వెంకటయోగి బోధామృతమ్ము
కూచిపూడి భాగవతమ్ము పూచుసుతుడు
పార్వతీశుని పూరింపు వాక్యమెల్ల ॥

& క॥ ఎరుకల బుట్టను తలనిడి
ఎరుకనుగల యోగమాయ - యెరుకతె పోల్కిన్
ఎరుకలజాతి కళనుతా
నెరిగింపగ వచ్చె - యెరుక - యెరుకో యంచున్ ॥

దరువు - ఖమాస్ - ఆది - మధ్యమశృతి

* వచ్చె యెరుకల యోగమాయ
ఫాలలోచనురాణి - పార్వతి లోకకళ్యాణి ॥ వచ్చె ॥

1 ఎరుకలబుట్టను శిరమున బెట్టుకు
కరమున నరవింద - నాళముబట్టుకు ॥ వచ్చె ॥

2 పైటచరదోలిలో - పసిపాప పాల్ద్రావ
వాడ వాడలనెల్ల - పరతత్వమును దెల్ప ॥ వచ్చె ॥

3 జారుకొప్పు - మైజారుచీర
జల్తారు రెవిక - నూగాడు హారముల ॥ వచ్చె ॥

4 ముక్కున ముంగెర ముద్దులుగురియ
అడ్డబాసనుబెట్టి - ఆదిపరాశక్తి ॥ వచ్చె ॥

5 నాట్యకళాపేటి నవరసంబులధాటి
కూచిపూడీ మేటి - రామలింగేశుని బోటి ॥ వచ్చె ॥

సూత్రధారి :- ఓ ॥ ఎచ్చటనుండి రాకకుల
మెయ్యది నాధుడెవండు మీజనం
బెచ్చటనుందు రొక్కొ - యిపు
డేటికి వచ్చితివేమి కార్యమో
యెచ్చటజూడ మీవరుస
నేమియు బోల్పగరాదు మాకు నీ

సచ్చరితంబు దెల్పి మము
చక్కని వాక్సుధ గ్రోలజేయవే ॥

* గీ॥ కుందపట్నము - ఏకుల కోనలోన
నుండు కొల్లాపురమునందు నుందుమయ్య
అలమహంకాళి దేవతయౌను మాకు
గద్దెసోది జెప్పుట యెరుకులకు వృత్తి ॥

♦ ఓ......సో దో వ్.........

సోదో _ సోదెమ్మ సోదో
సోది జెప్పుతా - గద్దె జెప్పుతా
చుక్కల లెక్కల నిక్కము జెప్పుత ॥ సోదో ॥

1 భూలోకమ్మున - సువర్లోకమున
పురుహూతాదుల - పూర్వగాథలను ॥ సోదో ॥

2 ఎరుకజెప్పు తామరుపు జెప్పుతా
పరలోకపు మీ పరమరహస్యము । సోదో ॥

3 బ్రతుకు జెప్పుతా - భ్రమల జెప్పుతా
పార్వతీశుల పరమరహస్యము ॥ సోదో ॥
ఆ వోళ్ళయ్య! వింటావయ్య! రాలేదు పోలేదు, చేనుమెయ్యలేదు- గుడిశకు దరిలేదు- వచ్చేరాక తలికే యెంత పనిజేసినారయ్య. యీ వూరివాళ్ళు. యెంత పుణ్యాత్ములయ్య. యెంత ధర్మాత్ములయ్య- నీకాలు మ్రొక్కేను- ఆ వోళ్ళయ్య! మెయ్యని బందెలు- కుడువని వోళ్ళు నీలాపనిందెలు. బందెమువేశి విడిచిన గాడిదను. బందిపెట్టినారురా అయ్య. బందెమడిగేరురా అయ్య.

సూత్రధారి :- చేనుమెయ్యందే బందె అడిగారుటే శింగి.

శింగి :- ఆ వోళ్ళయ్య - చేను నావలె నుండె - గాడిద నీవలే యుండె. ముందరకాలు ముందే యుండాది. వెనక్కాలు వెనకేయుండాది. యీ పారుపత్తిగాడే కాలికి బందెతీసుకుంటాడురా అయ్య!

సూత్ర :- ఓ యరుకలసాని! నీ పేరేమి?

శింగి :- నాపేరు మిడితి మిడితి. యెరుకల మిడితిరా అయ్య. నా పుంజు పేరు మిండమిడితిరా అయ్యా. ఆ వోళ్ళయ్య యెరుకలోళ్ళు. అడవిపక్షులంటివోళ్ళు. అట్లా యెరుకలోళ్ళు. ఓ మాటకుబోయిరా.



ఒకరి మడుపుకు బోయిరా. ఓ గొడవకుబోయిరా? ఆవోళ్ళయ్య- మా మతమేమో- మా బాటేమో- మా తూరుపేమో- మా వడను రేపో ఆతోళ్ళయ్య మా ఉసుర్లేమో- మా పెరికెలేమో ఆవోళ్ళయ్య పెరిగేసుకుంటా సడమరకు వస్తాము. పీకేసుకుంటా- తూరుపుకు వస్తాము.

సూత్రధారి :- పెరుగు _ తరుగు - మరుగులతో _ మాకేంపని . మీగాడిదలతో పైర్లకు నష్టం కలుగకుండా యుండాలి.

శింగి:- ఓ లయ్య! పెరిగేసుకొనేది - ఉపరి - పీకేసుకొనేది - హస్త్రాద్రి - ఆవోళ్ళయ్య ! కొద్దో గొప్పో కరివేపాకు దూశిపోసుకొని, గోనెలలో గట్టి గాడిదలమీద బెట్టినాపురా అయ్య.

సూత్ర :- యేమిటీ ! కరివేపాకా ? రేశాకన్నాతెచ్చారుగాదు- పాడిగేదెకు రుబ్బి పోసుకొనేవాళ్ళం

శింగి:_ కరివేపాకంటే తెలియదంట్రా అయ్య! కరివేపాకుశాంతి సహకారముల. తోతిరిగే యేరుకలోళ్ళను. ఉసూరుబెట్టవచ్చునుగా అయ్య. ఆవోళ్ళయ్య ! ఆగాడిద దప్పిగొన్నాది. బెంగగొన్నాది- ఆ సురుగును బందెవిడిస్తే నీ కడుపుసల్లంగ - నావంటిబిడ్డ పుట్టేనురా అయ్య! ఆ వోళ్ళయ్య! నా దీవెన బెహ్మాదీవెనై సల్లంగ వర్థిల్లేవురా అయ్య! ఆవోళ్ళయ్య! - యెరుక చెప్పేను - గద్దెచెప్పేను - సోది సెప్పేను _ ఆవోళ్ళయ్య - అడుగు - అడుగు-

సూత్రధారి :- తట్టలు బుట్టలు అమ్మేవాళ్ళలాటి యెరుక మాకవసరములేదు _

శింగి :- ఆవోళ్ళయ్య ! మాది గట్టియెరుకగాక. వొట్టియెరుకా? మాయెరుక సీమతరమయిన యెరుక - లోకతరమయిన యెరుక - ముల్లోకతరమయిన యెరుక . ఆవోళ్ళయ్య తట్టలు బుట్టలు అమ్మేయురుకలోళ్ళమా ? తాళ్లుతగుళ్ళు అమ్మే యెరుకలోళ్ళమా, ఉట్లమ్మే యెరుకలోళ్ళమా? ఊళ్ళు తిరిగే యెరుకలోళ్ళమా? ఆలాటి యెరుక లోళ్ళము కాములో అయ్యో !

సూత్రధారి :- కల్లబొల్లి కబుర్లు చెప్పి మానెడు వడ్లుకాజేశిపోవుటకేగాయీ కబుర్లు

శింగి:- ఓ లయ్య! ఆలాటి యెరుకలోళ్ళము గామురాదొరో మారుకొండ - దేవరదేశపు కొండలలో యొండే _ డెబ్బదిరెండువేల వానరకులాలకు, ఆధిపతులైన! వాలి సుగ్రీవులవంశానబుట్టి- మేనువాడి -

సాత్వాడీమేంద్రి గుత్తి – కులాలలో మేలయిన, "కావాడి" కుల
ములో – కలసిమెలసి – గద్దెసెప్పుకుని, సాత్వాడికుల లో మధం
జేసుకొని, మేనువాడి, మేంద్రగు త్తికులాలలో – మెలిస్తే మెలశి–
కలిస్తే కలిశి – భాగ్యంగా యుండే యెరుకలోళ్ళమురో దొరోవ్

సూత్రధారి :– కొండలలోను – చెరియలలోయుండే యెరుకలు పచ్చిదొంగలు
ఉండు – తలారినిబిలుస్తా

శింగి :– ఆవోళ్ళయ్యా! అట్టంటే తెలియదంట్రా, మారుకొండ దేవరదేశపు
కొండల్లో యుండే యెరుకలకంటేవినవంట్రా దొరా? సురలు
ముక్కోటి దేవతలు – సూర్య చంద్రాదులు, అమ్మగారయ్యగోరు
దేవేంద్ర దేవతాదులు, రాజాధిరాజులు గుర్తెరిగిన, యెరుకలోళ్ళము
దొరో

అడుగడుగు – పరిగా కూకో

ఖండచాపు

1 కొల్లాపురంబున కొలువైన తల్లియో
కొల్లా జగదాంబశరణు శరణు
2 ఉడురాజవదన యోహంజనీ మహంకాళి
ఓంకార రూపిణీ శరణు శరణు
3 ఆకొన్నజీవులకు అన్నమిడెడితల్లి
అన్న పూర్ణాదేవి శరణు శరణు
4 శ్రీ మీరరంజిల్లు మల్లిఖార్జనురాణి
శ్రీగిరీ భ్రమరాంబ శరణుంశరణు
5 అల్లారుముద్దుగా నాదరించెడితల్లి
అలంపురి జోగులాంబ శరణు శరణు
6 ఏడు కొండలవానికెన్నికైనారాణి
అలివేలు మంగమ్మ శరణు శరణు
7 విశ్వంభరాశికిన్ విజ్ఞాన దాయియో
జ్ఞాన ప్రసూనాంబ శరణు శరణు
8 రమ్యహర్మ్యంబుల రాజిల్లు నాతల్లి
రామేశుని నీ రాణి శరణు శరణు
9 మడిమాన్యములనిచ్చి మమ్మేలు నాతల్లి
మధుర మీనాక్షమ్మ శరణు శరణు



10 కనకాం మజలధిలో జలకంబులాడేటి
కంచి కామాక్షమ్మ శరణు శరణు
11 భిక్షాన్నమును మెక్కి విద్యార్థులకు దక్కి
అక్షయంబుగ విద్యాప్రదాయియో వాసరవాణి శరణు
12 సీతవై భువిదుల్ని శ్రీలవెలయించెడి
సీతమ్మ నా తల్లి శరణు శరణు
13 విఘ్నరాజునియమ్మ – వేములవాడబొమ్మ
రాజన్న కొమ్మయో రాజరాజేశ్వరీ శరణు శరణు
14 వీరాధివీరుల వేవేలగన్ననో
విజయవాడ దుర్గ శరణు శరణు
15 అపచారములకోర్చి యుపచారములజేయు
నాంచారి నాతల్లి శరణు శరణు
16 ఊరూరి వారలును య్యూలలూగింప
ఉర్రూతలూగు – ఉయ్యూరి వీరమ్మ శరణు శరణు
17 కూర్మిబిడ్డల కెల్ల కోరికలొసగేటి
కూచిపూడీ బాలశరణు శరణు
18 అష్టాదశాపీఠ శిష్టాధికారియో
స్రష్టాదిపూజితా శరణు శరణు
19 భారతావనినెల్ల పలురూపములనున్న
ఆది పరాశక్తి శరణు శరణు
20 ఐశ్వర్యముల నిచ్చి అదరించెడితల్లి
ఆంధ్రమాతానీవె శరణు శరణు శరణు
21 పార్వతీశునివాణి – కవితాఘనశ్రేణి
శుకవాణి – శుశ్రోణి – నటరాణి – శరణు శరణు ॥

సోది

నిన్నాశించిన వారు పలువురున్నారేతల్లీ .... వారెవరంటేను.
మగవారంటే గడ్డంబు నూపేను– ఆడవారంటే చెవికమ్మజూపేను
నీ బిడలంటే యుదరమ్ము జూపేను– నీ యిలవేల్పులంటే శిరమ్ము
జూపేను – యేమరక – యినవే తల్లీ!
నన్ను మరచినావే తల్లీ! నా కడుపు మండేనేయమ్మా

సూత్రధారి :- యెవరునీవు?

శింగి :- నీ రాష్ట్రమాతనే తల్లీ

సూత్రధారి :- నీ పేరు

శింగి :- ఆంధ్రమాతనేయమ్మా!

సూత్రధారి :- అయ్యో! బాగానేయున్నది, నిన్ను మరచుటేమి? అహర్నిశలు తెలుగు భాషే మాట్లాడుతుంటే

శింగి :- నారూపులేదేమీకు తల్లీ!

సూత్రధారి :- యింకా యెటులుండాలి ?

శింగి :- కాటుకలేదే కళ్ళకు తల్లీ! ఆ రంగు రంగుల తిలకమేమే-కాళ్ళ కందెలు లేవేతల్లీ! గిలుకుమట్టెలు పారేశినావే- జారుకొప్పు బరువాయెనమ్మా! ముక్కు ముంగెరయేదే తల్లీ ! నల్లపూసలేలేవేమెయమ్మ ! అడబాసనువిడచినావే ! చెవికమ్మలేలేవె తల్లీ! బాజుబందులు పారేశినావే - గూడకట్టే మిటే తల్లీ! కాళ్ళకు పసుపేదే తల్లీ - ఒడ్డాణమే బరువాయెనమ్మా - నన్ను దలచుటేమరచినావే నాపేరునే మరచినావే?

సూత్రధారి -: నీవెవరవు

శింగి :- యేడుకొండలవాడినమ్మా - వెంకటరమణుడనమ్మా!

సూత్రధారి :- మారాష్ట్ర వేల్పా! నిన్ను మరువలేదు స్వామీ

శింగి :- శనివారదీపమేదే ? చప్పగా మరచావెతల్లీ! నా కొండకెపుడొస్తావె యమ్మ ? మొక్కుబడులేలేవెతల్లీ!

సూత్రధారి :- నాకు కొడుకు వుడితే - నీపేరు పెట్టుకొని - నీ కొండకు వస్తానులే స్వామి.

శింగి :- నన్ను సూరుపెట్టుచున్నారే? నాకోర్కె తీరదే తల్లీ

సూత్రధారి :- నీవెవరవు?

శింగి -: నీ గ్రామదేవతనేనేను- కూచిపూడి నృత్య మాతనే నేను -

సూత్రధారి -: నీ పేరు

శింగి -: బాలా త్రిపురసుందరినమ్మా! కరువాయెనేనా విద్య తల్లీ!



సూత్రధారి :- అయ్యో తల్లీ! మేమందరము నీ బిడలముగామా? యాపద్భారతము నీ నృత్యమేసాంప్రదాయ మంటుంటే

శింగి :- చాలదే యీ కీర్తి తల్లీ! నాకోర్కె దీర్చవేయమ్మా

సూత్రధారి :- నీకోర్కె యేమిటోచెప్పు.

శింగి :- నీకు బిడ్డపుట్టగానె - ముక్కు కుట్టవేయమ్మా! గజ్జగట్టవె కాలికి తల్లీ - నా విద్య నేర్పవేయమ్మా!

సూత్రధారి :- నీవు చెప్పినటులే నడచుకొంటాము. కుటుంబపోషణ జరగాలిగా?

శింగి :- ప్రతి శుక్రవారము తల్లీ! నన్ను నమ్మి గొల్వవమ్మా ఆపదలు రానీనె తల్లి పేదరికమేలేదె తల్లీ - నీయండ నుందునేయమ్మా!

సూత్రధారి :- నీకోర్కె దీర్తుముగాని - చుప్పనాతులున్నారు. మా పేరుచెప్పుకొని అపకీర్తి దెచ్చుచున్నారు. మేమేమి చేయాలి?

శింగి :- నన్నుగొల్చిన మీకు - ఆపదలు లేవే తల్లీ! చుప్పనాతులంతా - చేమోడ్తురోయమ్మా - నా బిడలే మీరు తల్లీ - నా కోర్కె దీర్చవేయమ్మా - వేదాన్త బిడ్డడమ్మా - పార్వతీశుని మరువకమ్మా. ఆయురారోగ్య అయిశ్వర్యాలతో చల్లగా వర్ధిల్లు తల్లి.

(యీ సోదె జెప్పునపుడు - సోదిబుర్రతో శృతి మీటుచు - సోదిచెప్పేవాళ్ళ భాషారాగాలతో యుండాలి)

బేహాగ్ మిశ్రచాపు

• ఆవోయవ్వ వినుమా
అమ్మలగన్నమ్మ నమ్మాకొమ్మా ॥ ఆవో ॥

అ॥ప॥ పార్వతీశుని వాణినమ్మా
పార్వతియను బాలనమ్మా కొమ్మా ॥ ఆవో ॥

1 నన్నునమ్మి గొల్వవమ్మ
నీ కాపదలు లేవేబొమ్మ
లచ్చియింట యుండునమ్మా
నీవెన్ను నంటియుందునమ్మా కొమ్మా ॥ ఆవో ॥

2 చక్కని చుక్కలగనుమ
యింపైన కీర్తినిగొను మాకనుమా
వెక్కిరించకె మదిలోనకొమ్మా
నిక్కమె నా పలుకులమ్మా రెమ్మా ॥ ఆవో ॥

3 కూచిపూడి బాలనమ్మ – నీ
కొరతదీర్తునె మాయమ్మా!
కూర్మిబిడ్డలు మీరలమ్మా
కొరతదీరునె మాయమ్మా లెమ్మా ॥ ఆ వోయవ్వ ॥
— ఆయురారోగ్య ఐశ్వర్యాలతో - చల్లంగ బతుకుబిడ్డ —

దరువు — సావేరి — ఆది

* వేల్పుగాడను వియచ్చరపతి వెడలె
విశ్వంభరాశి విజ్ఞానవీధులను వెలయింపగమది ॥ వేల్పు ॥
ఎరుక వేసమున పరువుడిలుచు - త
న్నెరిగినవారల నెరుకగొల్పుచును
కొంగయురుల చేబూని పరిష్వంగలోలుర
కుతుకపాశ మిదేయన ॥ వేల్పు ॥
శింగివెతకితా భంగపడితినని
బెంగగొన్నగతి విహరించుచు వడి
మోసపోకుడీ ముదితలగనిమది
వేసమేసుడీ బిసరుహాక్షులని ॥ వేల్పు ॥
ఎఱ్ఱగోచినిడి వెట్టివానివలె
కఱ్ఱబూనె యాకొల దండమన
కోరమీసముల వడివడిదువ్వుచు
కూచిపూడి రామలింగేశుడిల ॥ వేల్పు ॥

సూత్రధారి :- నీవెవరవు? నీదేయూరు? నీ పేరేమి? యెచ్చటనుండి వచ్చితివి?
నిన్నుజూడ అనుమానముగా నున్నది—

వేల్పుగాడు :-

& గీ॥ పరమగోప్యమ్ము మావూరు గురుడెరుంగు
ఎరుక కులమయ్య మమ్ముల నెరుగరయ్య
యిల్లుజేరదు సోదికై నేగి శింగి
వెతుకవచ్చితి నాపేరు వేల్పుగాడు ॥

సూత్రధారి :- ఓయీ! నీవివరముల దెల్పుటకే మభ్యపరచుచున్నావు. నిన్నుజూడ
అనుమానముగా యున్నది.

ద్విపద

ఏవూరు యేకోన నెరిగింపు మిప్పుడు



మావూరు మొన్నను మారువేసమున
వచ్చి బిచ్చమనుచూ పదివేలుదోచె
ముచ్చానిలు కరణ మునసబున్ బిలుతు ॥

వేల్పు :- ఓలయ్యా! కోపగించకోదొరో!

& క॥ కొల్లాపురమున నుందుము
కల్లాడెడి వారికెందుగను పడమెపుడున్
ఉల్లముసోహం బ్రహ్మగ
నెల్లెడమేమై తిరుగుదు మిందం దనకన్ ॥

* క॥ ఉల్లంబు తల్లడిల్లగ
నిల్లాలిని జూడగోరి - యంతో శ్రమతో
పల్లెలు పట్టణ కోనల
నెల్లను గాలించి శింగినెచ్చట గానన్ ॥

దరువు — ముఖారి — ఆది

& శింగిని గానరుగా - అయ్యలు - శింగినిగానరుగా ॥
అ॥ప॥ శింగిదొరికితే రంగనికిప్పుడు
గొంగళమ్మినే పొంగలిబెట్టెద ॥ శింగి ॥
1 తళుకు చెక్కులును - బెళుకు చూపులును
వ్యాళ నడకలను మేళవించునా ॥ శింగి ॥
2 జారుకొప్పు పదియారుమూర
మైజారుచీర - జల్తారు రెవికగల ॥ శింగి ॥
3 చిలుకపలుకుల - మొలకనవ్వుల
చికిలి కఠారిబల్ సొగసు మిఠారిని ॥ శింగిని ॥
4 చుక్కలరాయని ధిక్కరించు - మొగ
మెక్కడున్నదో - ఆదిక్కు తెల్పరయ ॥ శింగి ॥
ఓ దొరా! శింగిలేని సంసారమేమని, కష్టార్జితమంతయు వదలి, నా
వెంట పరువులిడు బిడ్డలను కనుమరపి, వచ్చితిరా దొరా!

సూత్రధారి :- ఓ యెరుకలవాడా! నీవేపాటి స్థితిమంతుడవు.

వేల్పు :- నా సంపదవిందువా? యినుకోర అయ్య

సీ॥ అరు గాడిదలున్ననటు వెళ్ళగొట్టితి
మూడు కుక్కలనీళ్ళ ముంచివేస్తి

పందుల మూటినిపట్టి బంధించితి
కౌజుల మూటిని కట్టివేస్తి
చిలుకల నాల్గింట చిక్కాన బిగియించి
పావురంబుల రెంటి పట్టివేస్తి
కొంగలిరువదిని గొంగళిలో గట్టి
గుడిశలోపలబెట్టి తడికవేస్తి

& గీ॥ పెద్దకొడుకును కావలిబెట్టి శింగి
యేడనున్నదో వెతుకనే నిటకువస్తి
నేను నీవను వాడను నేనుగాను
వేల్పుగాడందు రొకతెగ వెట్టివారు ॥

సూత్రధారి :- ఓ యెరుకలవాడా! నీకున్నసంపద వినకడు విడ్డూరముగా నున్నది నీ పశుపక్ష్యాదులను - కొట్టి - పట్టి - ఉరిబెట్టి - గుడిశెలోపల బెట్టితివి గదా? అవన్నీ జీవించియుండెనా — లేక....

వేల్పు :- ఓ దొరా! నాకున్న సంపద యెప్పటికి నశించనిదిరా అయ్య.
ఆరుగాడిదలు = అరిషడ్వర్గాలురా అయ్య - కామ - క్రోధ - లోభ - మోహ - మద - మత్సరములు గావంట్రా అయ్య.

ఓలయ్య — మూడు కుక్కలు = అవస్త్రాత్రయం - జాగ్ర - స్వప్న - సుషుప్తులు గావంట్రా అయ్య

ఓ దొరా - పందులు మూడు = ఈ షణత్రయం - దారేషణ పుత్రేషణ - ధనేషణలు రాదొరో!
ఓలయ్య - కౌజులు మూడు = దేహత్రయంరా బాబు.
బాహ్య - లింగ - కారణదేహములంటే తెలియదంట్రా బాబు - బాహ్యదేహం = స్థూలశరీరంరా బాబు
లింగ (సూక్ష్మ) = స్వప్నదేహంరా అయ్య -
కారణం = సుషిప్తియందుండే దేహమురా అయ్య

ఓ దొరా! చిలుకలు నాల్గు = మనో - బుద్ధి - చిత్త - అహకారములో దొరో!

ఓలయ్యా! పావురములు రెండు = ఉఛ్వాస నిశ్వాసలు గావంట్రా



ఓల బాబు! కొంగలిరువది = భూత పంచకం — ప్రాణపంచకం కర్మేంద్రియ పంచకం - జ్ఞానేంద్రియ పంచకంబులంటే తెలియదంట్రా అయ్య — యినుకో
భూతపంచకం = పృధివి = (భూమి) - ఆపః = నీరు-తేజస్సు = కాంతి-వాయువు = గాలి - ఆకాశములో దొరా

ప్రాణపంచకం = ప్రాణా - పాన - వ్యానో + దాన — సమానములంటేయినుకోర అయ్య-వ్యానము = శరీరమంతా తిరుగువాయువు
ప్రాణ = ప్రాణము - అపాన = అపానవాయువు - ఉదాన = జీర్ణముచేయు వాయువు (యిది కంఠమందు వుండును) —సమాన = సమాన వాయువులో దొరా (నాభియందు సమాన వాయువుండును)
కర్మేంద్రియ పంచకం = వాక్కు - పాణి — పాద - పాయు - ఉపస్థులో దొరా-

వాక్కు = మాట - పాణి = చేతులు — పాద = పాదములు - పాయు = మలము విసర్జించేశక్తిగల యింద్రియము-
ఉపస్థు = గుదము- లేకలింగముగా వంట్రా దొరా!
జ్ఞానేంద్రియ పంచకం = త్వక్కు - చక్షు - శ్రోత్ర రసన — ఘ్రాణములుగావంట్రా
త్వక్కు = చర్మము - చక్షు = కనులు — శ్రోత్ర = చెవులు — రసన = జిహ్వేంద్రియము - ఘ్రాణ = ఘ్రాణేంద్రియము - (అనగా ముక్కులో - చెడుగాలి- మంచిగాలిని- విడమర్చి తెలియజేయు సన్నివిశార)

సూత్రధారి :- ఓరీ యెరుకలవాడా? ఇంత సంపదగలిగిన నీకు, సంతానముగలదా

వేల్పు :- ఓ దొరో! నాకు సంతానమునకు కొదువేమి? పెద్దకొడుకుండాడురో దొరో-

సూత్రదారి :- వాడిపేరు

వేల్పు :- నా కొడుకు పేరు బుద్ధిరాబాబు - పారమార్ధికబుద్ధియని పేరిడి కొన్నారా దొరా

సూత్రధారి -: ఓరీ! నీ కొడుకుపేరు పారమార్థికబుద్ధియైతే తండ్రివగు నీ పేరు?

వేల్పు :- నేనునీననువాడను నేను గాను = అంటే- నేను- నీవు—అనుచు

న్న — యీనేను - మూల ప్రకృతికంటే , పరుశనైన - అనేను
గానుదొరా

సూత్రధారి :- అయితే మీ శింగి

వేల్పు :- అజ్ఞానరూపిణి — అవిద్యా స్వరూపిణి దొరా! మాశింగి నీకేదనైనా
కనబడినదా దొరా?

బెహాగ్ ఆది

1 మాయానాటకమీలోకం
మమతల తేలే నరలోకం ॥ మాయా ॥
2 మాయా మర్మము తెలియరహో
మమతలతోనే మురిశెరహో ॥ మాయా ॥
3 కామే చ్ఛలతో కనుగానరహో
కాకులపోలిక కేకలహో ॥ మా ॥
4 నాది నాదని మురిశెరహో
తుదకే సర్వము మరచెరహో
5 మిధ్యావాదులె ప్రబలిరహో
సర్వము మిధ్యని తెలియరహో ॥ మాయా ॥
తద్దిమి - తద్దిమి - తాహాతధీం
తతద్ధీంత - తతద్ధీంత తతద్ధీంత ॥ మాయా ॥

సూత్రధారి :- ఓ యెరుకల రేడా , మీశింగి మావూరిలోనే యున్నది. ఆపక్క
సందులో నున్నది.

వేల్పు :— ఓ దొరా ! నీకాలు మొక్కేను- పిలచిపెట్టో దొర
సూత్ర :- ఓ సోదమ్మాయీ - శింగి - నీ శింగి చంకనపాపడున్నాడా?
వేల్పు :- ఓలయ్యా: నా బురకడే - సూక్ష్మబుద్ధిరా వాడిపేరు
సూత్ర :— ఓ సోదిదానా: శింగి!
వేల్పు :— ఓలశింగత్త . శింగత్త - శింగత్తోవ్
సూత్ర :- అత్తయందు వేమిరాయెరుక
వేల్పు :- అత్తత్త -దృగుడు తత్త . తెయ్యత్త మేనత్త - రాధగాదంట్రా
దొరా!

సూత్ర :- ఓశింగి - శింగి - శింగీ!

వేల్పు :- ఓల శింగి — శింగి - శింగీ - కొడకనేయి - కొడకనేయి

సూత్ర -: కొడుకేమిటోయ్



వేల్పు :- ఆదిపరాశక్తి - మనమంతా దాని బిడ్డలముగామా దొరా
సూత్ర :- ఓ శింగీ !
వేల్పు :- ఓల శింగవ్వ - శింగవ్వో !
సూత్ర :- అవ్వంటే
వేల్పు :— అవ్వ - తవ్వ - బువ్వ — అన్నపూర్ణాదేవిదొరా!

దరువు ఆది

వేల్పు :- యెందుబోతివోలశింగి - యెందుబోతివే ॥ యెం ॥
శింగి :- యెందులేదురోరి శింగ - యెందులేదురా
వేల్పు :- యెందుబోకుంటె యీ క్రిందివరుస గుళ్ళపేరు
ముందరవేశిన మంచి ముత్యాల సరులునీకు
యెవ్వరిచ్చిరే — నీకేలవచ్చెనే
శింగి :- అందముగ, రుక్మిణిదేవమ్మ మదిలో మాటలన్ని
పొందుగానే, నెరుకజేప్పి — దెచ్చుకున్నావాటికెల్ల
నిందలట రోరిశింగ - బందెలటర.

వేల్పు :- బార్ల జాచకోల శింగి — బార్ల జాచకే
శింగి :- నేరమేమిరోరి శింగ - నేరమేమిరా

వేల్పు :- నేరమేమంటావు. తిరుగు మోతుదాననీవు
కోరుకొన్నట్టి మంచి -
చీరలేడవే - రంగు రెవికలేడవే

శింగి :- సారె సారెకు దొడ్డవారి
యిళ్ళకు వెళ్ళి వారి మదిలో
వార్తలన్ని తెల్పి తేను —
చీరలిచ్చిరి రంగు రెవికలిచ్చిరి

వేల్పు :- బొంకనేర్తు వోలశింగి - బొంకనేర్తువే

శింగి :- బొంకులుగావురోరి శింగ — బొంకులు గావుర

వేల్పు :- బొంకులు గావంటావు
బొంకముతో నెందైన
రంకుజేశి కులములోన
రవ్వజేయదలచినావు -
యింక వల్లనే శింగి - నిన్ను వల్లనే

శింగి :- యింక వల్లదేమి సేతు - యిలవేల్పు దేవతలారా
పంకజనాథుని సాక్షి _ నీ పాదముబట్టెద
నన్ను చేబట్టరా నిలబెట్టరా- దొరా

వేల్పు :- నిన్ను వల్లనే - నన్ను వీడవే - శింగి

ఖండచాపు

శింగి ;- అయ్యలారా వినరయ్యా
శింగడన్న మాటలు వినరయ్యా
యియ్యాళ నాతోటి కయ్యముజేశియు
పయ్యద బట్టుకు - పై బడవచ్చెను
వేయుడీ బండ వేయుడీ

వేల్పు :- అయ్యలార మీరు - వెయ్యదలచితేను
సయ్యనయిద్దరిని - జతగాను బండ
వేయుడీ - బండ వేయుడీ



## అర్ధనారీశ్వరుడు — నృత్యనాటిక

శంకరాభరణము _ ఆది _ (శృతిమధ్యమం)
శంకర - పురహర - సాంబసదాశివ
శంకయేలనా వంకనుజూడర ॥ శంక ॥
మదనారీ - నా హృదయ సదనమున
ముదముతో నీ దయ కుదురుగ నిల్పర ॥ శంక ॥
మును మార్కండేయ - ఘనవర్యుని
బ్రోచిన వాడవునను - చేపట్టరా శివ ॥ శంక ॥
కదళీపురంబున - కరుణతో వెలశిన
సదాశివుడవని - చాలగ నమ్మితి ॥ శంక ॥

దర్వు _ నాట _ సమయతి

• అవతరించె జూడరె - హరు డర్ధనారియై ॥ యవత ॥
అ॥ప॥ కడుముదమున కాత్యాయని కోర్కెతో
కుడియడమల స్త్రీపురుష రూపమున ॥ నవత ॥

1 శూలదక్షిణ పాణియై - కరకంకణ నిక్వణ
వామభాగ పాణియై
చేలాంతరమున - లలనపురుషుడై
లలితకళా స్వరూపమున రంజిల ॥ నవత ॥

2 చిన్ని జాబిలి శిరమున -
కన్నుగవలై కలువలెల్ల వెలయగా
పన్నగహారము రమ్యమన వెలగ
రవ్వలపతకము - గళమ్మున మెరయగ ॥ నవత ॥

3 కోరమీసము దిద్దుచు
చందురు గేరుముక్కు - ముంగెరను జూచుచు
తురగ హంసమాతంగ నడకల
చరణకింకిణీ ఝళంఝళ రవమున ॥ నవత ॥

4 కూచిపూడీ ధాముడు
కువలయమున - నాట్యపీఠాధ్యక్షుడు
లాస్య నృత్య తాండవాకారుడు
రామలింగేశ రామేశుడనగ ॥ నవత ॥

భృంగి :- గీ॥ శరణు పార్వతీవల్లభా శరణుశరణు
శరణు నాట్యకళాధ్యక్ష శరణుశరణు
శరణు కూచిపూడినివాస శరణుశరణు
శరణు రామలింగేశ్వరా! శరణుశరణు ॥

శివ :- భృంగీ! ఛండీ! నందీశులారా! ప్రమధగణములు, ములోకములగల జీవరాసులు, యెల్లరు క్షేమమున నున్నారలే? భృంగీశుడా? నీకా మితమేమి?

భృంగి :- స్వామి! నాకేమి కామితములు లేవు యింద్ర లోకమున, దేవేంద్ర శచీదేవుల సందర్శింప, మీ స్వామి యర్ధనారియా యెనట నిజమా యని యడిగిరి. బ్రహ్మలోకమునకేగ, వాణీ వాచస్పతులు - వైకుంఠమునకేగ, శ్రీ మహావిష్ణువు. లక్ష్మిదేవియు, మీ స్వామి అర్ధనారియై సంచరించు చున్నాడట. నిజమగునాయని, మేలమాడిరి. నేనాశ్చర్యమంది పరుగునవచ్చితి. తాము స్త్రీయో పురుషులో యెరుక రాకున్నది. తాము స్త్రీయేయైనా - ఆ ఆకారమే కానరాదే?

శివ :- భృంగీశుడా! స్త్రీ మూర్తియైన యా పరాశక్తి దర్శనము కడు దుర్లభము. నీకా మితమేమో దెల్పుము.

భృంగి :- స్వామి! అణిమాద్యష్టైశ్వర్యములుగల తాము ప్రభువులైయుండ, మాకేమికొదువ? మోక్షమార్గమునకు ముక్తికాంతా దర్శనమవశ్యము గదా?

శివ :- అదియా నీకాంక్ష. ఆపరాత్పరినే వేడికొమ్ము

భృంగి :- కేదారిగౌళ — ఆది

అంబకరుణతో గావుజగదాంబ
అంబచిగురాకు దంబలోలాంబ
శ్యామలాంబ - కుంతలాంబ ॥ అంబ ॥
హరుని - తరుణి - శరణుజేతు
పరమకృపను బ్రోవవే
కీరవాణి - శంభురాణి - కమలపాణి
షట్కోణి - శార్వాణి - రుద్రాణీ జై ॥ అంబ ॥

గీ॥ శ్రీ లలితకళా సంస్థానక్షేత్ర రాజ్ఞి
రామలింగేశుని ముదిత లాస్యకారి



కూచిపూడి నర్తకులను గోరికనిన
లేమ! బాలాత్రిపురసుందరీ నమోస్తు ॥
జననీ! కాత్యాయని! కూచిపూడి మాతా! బాలత్రిపుర సుందరీ! జగన్మాతా! వందన శతమమ్మా

పార్వతి :- మోక్షప్రాప్తిరస్తు. భృంగీశా! నీ కోర్కేమీ?

భృంగి :- జగన్మాతా! నాకొక సందియము గలదు. తాము శివుని శరీరమున, వామభాగ మాక్రమించుటకు కారణమేమి?

పార్వతి :- భృంగీశుడా తొల్లి దాక్షాయణీ యవతారమున అవమానితనైతినయా!

భృంగి :- జగన్మాతా! సృష్టిస్థితికారిణివి. నిన్నవమానించిన పాపిష్టి యెవరమ్మా

పార్వతి :- నాడు దక్షునకు పుత్రినై - సతీనామమున, పరమేశుని చేబట్టితిని - మా తండ్రియగు దక్షప్రజాపతి. శివునియందుగల కినుకచే - నన్నవమానపరచెను —

భృంగి :- అమ్మా! కోపపడవుగదా? మామకు అల్లునియందు కోపమా? ఆశ్చర్యముగా నున్నదే? ప్రాకృతినిలాగున - స్వామివారు, కట్నములు కానుకలని, మామగారి తలకుమించిన కోర్కెలు గోరెనా?

పార్వతి :- నాడు బ్రహ్మసత్రయాగము జేయునపుడు, మా తండ్రియగు దక్షుడటకేగ - బ్రహ్మ -విష్ణు మొదలగువారు ఆసనములడిగ్గి నమస్కరింప, నాస్వామి, ఆసనము దిగకుండుటయు, మామయనియైన నమస్కరింపకుండుటయు ముక్కోపియైన నా తండ్రికి కోపకారణమైనది.

భృంగి :- అమ్మా తెలియకడుగుతా! మామగారే అల్లుని ముందు పరామర్శించుట లోకాచారముగదా? యింత లౌకికము తెలియనివాడా మీ తండ్రి

పార్వతి :- నలుగురిలో అమర్యాదగా జూచినటులభావించి, తాను బృహస్పతి సవనము జేయునపుడు, మమ్ముల బిలచుట మానినాడు—

భృంగి :- అమ్మా నీకు కోపం రాదుగదా? దక్ష ప్రజాపతిగారని పేరుగొప్పే కాని, యెప్పుడు చూచినా, వారింట్లో గోంగూరపచ్చడే గదమ్మా! మన యింటిముందు కాకికూడా వల్లదాకూడు—

పార్వతి :- పుట్టింటియాశచే యాగము జూడబోవలయునని, స్వామివారిని వేడికొంటిని.

భృంగి :- మామకుతగ్గ అల్లుడేగా స్వామివారు. అమ్మా పిలువని పేరంట మునకు పోకపోతేనేమమ్మ?

పార్వతి :- శ్లో॥ జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి - యనునట్లు

క॥ తలిదండ్రి గృహమునందున
కలకల్లాడుచును వేడుకలు జరుగంగా
తిలకింప మనసు తనయకు
బలిమిన్ అత్తింటనుండ బాయదె తనువున్ ॥

స్వామివారు వలదన్నను వినక పుట్టింటికేగితిని. నా తండ్రి తల్లి సోదరులు -చెల్లెండ్రు; చూచిచూడనటుల -నూరకుండిరి. తె పరినై నాతండ్రిని పలుకరింప, నన్ను నా భర్తను అనరాని మాటలెన్నో యన, నిండుసభలో పొందినయవమానము భరించలేక, కాలి బొటన వ్రేలితో, యజ్ఞి జ్వలింపజేశి భస్మమైతిని. తదుపరి నగాధిపతియగు, హిమవంతునకు తనయనై, పార్వతియను నామమున, సదాశివుని జేపట్టి, వెండికొండయందు, మేమిరువురము వినోదముననుండ, భండీశుడు మా యిరువురిమధ్యగా బోవుచు, స్వామివారి కొక్కరికే ప్రదక్షిణము జేయుచు, నన్ను లెక్కజేయకుండెను-

భృంగి :- అరి భడవ! ఆ మూడుకాళ్ళ ముసలి నడువగలడమ్మ?

పార్వతి :- నేను మీవెంటనుండ నన్నువదలి, మధ్యగా తిరుగుటకు మీరిచ్చిన అలుసే కారణమంటిని. ఆభండీశుడు మూఢభక్తి పరాయణుడనియు అతని పూన్కి వారింపలేనని, స్వామివారనిరి-

భృంగి :- అమ్మా! మీకంటే కోపంగాని, స్వామివారు, అయినవాడికి కాని వాడికి, చనువిత్తురమ్మా! మీ రిద్దరూ నొక్కచోనుంటే, పడదోసుకు పోవటమే? మీరిచ్చిన అలుసు కాకుంటే మరేమిటి? మా యింటికి రావద్దంటే పోదు. స్వామివారి నడిగెదనుండు. స్వామీ! సదాశివా - యీ యాగడమేయయ్యా?

శివ :- భృంగీశుడా! భక్త పరాధీనుడనని యెరుగవా?

భృంగి :- స్వామి! మాయమ్మ చెంతనుండ, మీ కొక్కరికే ప్రదక్షిణము జేయుట తప్పుగాదా?

శివ :- ఆభండీశునకు దాసుడనని చెప్పితిగదా. అటుల వలదని తెల్పితిని- శివమేవపరం నిత్యం - తనకు నేనే దైవమనియు, యితరులు



దయ్యములగుదురనియు, మొండిపట్టు పట్టినాడు_

భృంగి :- అమ్మా! పార్వతి. పరతత్వమెరుగని మొండివాడమ్మా భండీశుడు,

శ్లో ॥ అజామధ్యే - ద్విజామధ్యే
దంపత్యోర్మధ్య మేవచ
నందీశంకర యోర్మధ్యే
పూర్వపుణ్యం వినశ్యతి ॥

మేకలమంద మధ్యగానూ- బ్రాహ్మణుల మధ్యగానూ, భార్యాభర్తల మధ్యగాను, నందీశంకరుల మధ్యగాను, నడచిన, పూర్వమునుండి జేశిన, పుణ్యమంతయు నశించునని యెరుగడు గాబోలు-

పార్వతి :- నేనీ యవమానము భరించలేక, వివాహకాలమందు, దర్మార్ధ కామ మోక్షములందున, శరీరములో సగభాగ మిత్తునని, ప్రమాణము జేశియుంటిరిగదా. ఆమాట నిలుపుకొనుమని, స్వామివారిని వేడితిని. స్వామీవారు నా కోర్కెను మన్నించి, అర్ధశరీరమిచ్చుటచే, యెడమ భాగము నాక్రమించుకొంటిని-

భృంగి :- యిక భండి ఆటగట్టినట్లే. సగభాగము మీరాక్రమించుకొంటే, అతగాడెక్కడ తిరుగును?

పార్వతి :- భండి మొండితనమునకు గట్టివాడు. కుడిభాగమగు శివుని ప్రదేశము నకే ప్రదక్షణముజేయ మొదలిడినాడు.

భృంగి :- అమ్మ పుండాకోరా! అతనలా మిమ్ముల దొక్కచూ నెత్తిపైగా తిరుగుతుంటే స్వామివా రూరుకున్నారూ? స్వామీ! భండీశుని యాగడమేమి?

శివ :- భృంగీశుడా శివతత్వ మెరుగనివాడవా? భక్త పరాధీనుడనౌటచే యేమియు చేయలేనయ్యా!

భృంగి :- అమ్మా! మీరన్నా తగినబుద్ధి చెప్పకపోయారా?

పార్వతి :- యీ జీవరాసులెల్లరకు, చర్మము శివ స్వరూపమనియు, అస్తికలు శక్తి స్వరూపమనియు, తెలియని చండీశుని, అస్తికల నుపసంహరించితిని_

భృంగి :- బొమికలులేక యింకేమి జేయును. భండి ఆటగట్టినట్టే.

పార్వతి :_ శక్తిలేక శివశివాయని పొరలిడుచు, స్వామితో మొరలిడ. వారేమో జేశినారు?

భృంగి :- అయ్యో! అయ్యో! స్వామీ! మీరూరుకుంటే యెటులనయ్యా ఆ ఛండీశుడు బొమికలు లేక తోలుతిత్తివలే వ్రేలాడుచు, నడువలేక, నిలువలేక యెటుల బ్రతుకును?

శివ :- నా హంసదండమును, మూడవకాలుగా బూన్చి, తన యిచ్ఛరీతినే పంచరింపుమంటిని. నాటినుండియే ఛండీశునకు మూడు కాళ్ళును - ఛండీ ప్రదక్షణలు వ్యాప్తిజెందెను-

భృంగి :- స్వామీ నాకు తెలియకడుగుతా - మావృాశ్లో ఒకాయప

శ్లో॥ వృషం - చండం వృషంచైవ
సోమసూత్రం పునర్వృషమ్
చండంచ - సోమసూత్రంచ
పునశ్చండం పునర్వృషమ్

అంటూ, తొమ్మిది ప్రదక్షిణములు! గుడిలో తూర్పునుండి బయలు దేరి, దక్షిణము మీదుగా పడమరకు వెళ్ళి అచ్చటనుండి దక్షిణము మీదుగా తూర్పుకు వచ్చేవాడు. యివి యా ఛండీ ప్రదక్షిణలంటే - అమ్మా! పార్వతీ తెలశినదమ్మా.మీ అర్ధనారీశ్వరత్వము-అమ్మోయి. యెవరో తెల్పగా విన్నా. అది నిజమో అబద్ధమో గాని, స్వామివారు యెవరో అమ్మాయిని తెచ్చారుటగా?

* క॥ ఓయయ ! నీ మగండాక
తోయజముఖి గంగయనగ దోడ్కొనిదెచ్చెన్
కాయజు కేళిని దేలుచు
రేయింబవలా మెను కికురించుచునుండున్ ॥

(కికురించుట = దాచుట)

దర్వు - ముఖారి - మిశ్రచాపు

భృంగి :- వింటివా - పార్వతి కంటివా
& అ॥ప॥ బంగరుబొమ్మవలె తల్లి
పార్వతీ నీవుండగాను
గంగమాంబనుదెచ్చి శివుడు
పొంగి శిరమున బెట్టుకున్నా
డెరుగవా? నీవే యెరుగవా.

పార్వతి :- గంగమాంబను దెచ్చినావని భృంగినాతో దెల్పె
మగనాలి పొందు తగదటంచును
యింగితమింతైన - యెరుగవదేమయా
స్వామీ! యేమయా!



శివ :- నిండు వేసవికాలమున - జల
ముండునో లేకుండునోయని
దండిగా - "నది" - దెచ్చి జడలో
దాచియుంచినానుగాని, యెరుగనే
అన్య మెరుగనే-

భృంగి :- కానిపోనిమాటలేమో
కల్పనజేశెను గాని
స్వామిదెచ్చుట, "నదియె" - యైతే
చక్కని ముఖముండుటేమో
అడుగవే నీవే యడుగవే

పార్వతి :- కానిపోని మాటలట
కల్పన జేశితివట
మోముగానగ వచ్చెనట
మొనసి భృంగియు జూచెనట
యేమయ్యా - స్వామీ - యెవరయా

శివ :- అందమునకై చందమామ
పుల్లపంకేరుహము దెచ్చి
పొందుగాతా జటసుజేర్చి
ముదమొదవగా మురియుచుండె
యెరుగనే యన్యమెరుగనె

భృంగి :- కల్లయో నామాట నిజమో
అల్ల స్వామిమాట నిజమో
పుల్ల పంకేరుహములైతే
పూరినేత్రము లుండుటేమో
అడుగవే - స్వామిని యడుగవే

పార్వతి :- కల్లలు మీ మాటలని
అల్ల భృంగియు బల్కినాడు
పుల్ల పంకేరుహములైతే
పూలనేత్రము లున్నవట
యేమయాస్వామీ యేమయా

శివ :- కల్లబొల్లిక్షే మాటలాడ

అల్ల భృంగికె జెల్లుగాని
చల్లని యుదకములయందు
చక్కని మీనములుగలవు
నమ్మవే ముద్దులగుమ్మవే

భృంగి :- కల్లలు నామాటలని
అల్ల స్వామి బల్కినాడు
మొల్లముగ మీనంబులైతె
నల్లని కురులుండుటేమొ
అడుగవే నీవే యడుగవే

పార్వతి :- కురులు గానవచ్చెనని
మొరలిడుచు నంతయు దెల్పినాడు
వెట్టిమొట్టి పనులుజేయ
నా వైరురెవ్వరు దెల్పినారొ
యేమయా నీకే తగునయా

శివ :- వెట్టివాని మాటలనువిని
తెల్లవై నీవడుగనగునా
కురులుగావే పద్మములపై
కుదిరిన తుమ్మెదలుగాని
యెరుగనే - యన్యమెరుగనే

భృంగి :- మింటబారే తుమ్మెదలు
మనయింటనే, కుదిరుంటె జాలును
జంటబాయక స్వామిజడలో
కంఠము గనబడుచున్నది
అడుగవే స్వామిని యడుగవే

పార్వతి :- కంఠమున గనవచ్చెనని-
వెనువెంటనే తాదెల్పినాడు
యింటవంటాలేని పనులే
తుంటరులు తానేర్పినారు
యేయమా - స్వామి - యెవరయా

శివ :- కొంటెమాటలు దెల్పగా
వెనువెంటనే నున్నారుగాని
పంకజాక్షి నదులయందు



శంఖములుండుట నీవే
యెరుగవా _ యెన్నడు - యెరుగవా

భృంగి :- కన్నెపడుచును దాచితే
స్త్రీ చిన్నెలెక్కడ దాచుతాడో
తిన్నగా యుదరంబుపైన
సన్ననూగారున్నదదిగో
చూడవే - స్వామిని యడుగవే

పార్వతి : - సన్ననూగారున్నదనియును
ఛండియు జూచితిననియె
యిన్ని మాయమాటలను
మీరెన్నడు నేర్చిరోగాని
యేమయాస్వామి యెవరయా

శివ : - ఛండిని నేనెన్నడును
సామాన్యుడుగాఁగనుచు యెరుగను
సన్నుతాంగి నదులయందు
పన్నగములుండుట నీవే
యెరుగవా - యెన్నడు - యెరుగవా

భృంగి : - అబ్బురంపు మగనిమాటల
కుచ్చితబ్బిబ్బైతివిపుడు
నిబ్బరముగా మేనిపైన
గబ్బిగుబ్బలున్నవవిగో
చూడవేస్వామిని యడుగవే

పార్వతి : - నిబ్బరముగా మేనిపైని
గబ్బిగుబ్బలున్నవని
గొబ్బున నాతో భృంగి
నిజమునంతయు దెల్పినాడు
యేమనియాస్వామి యెవరయా

శివ : - త_ బిబ్బు మాటలుబల్కభృంగికి
తక్కువేమిలేదుగాని
జబ్బులేనియుదకమందున
జక్కువలనగగలవు
భామరో వినవే లేమరో

భృంగి :- కల్లయో నామాట నిజమో
అల్లస్వామిమాట నిజమో
తెల్లముగ, మృకండు సుతుడల
నిజమునంతయు దెల్పగలడు
అడుగవే - యతనినె - యడుగవే

పార్వతి:- గంగమాంబను దెచ్చుకొనియు
బొంగి శిరమున దాల్చినావు
గంగగాదని నీవునాతో
దొంగమాటలాడదగునే
యేమయా - నీకే _ తగునయా

శివ : - గంగగాదే గౌరి మనకు
కయ్యము జేయుటకొరకు
భృంగికెవరో బోధజేశిరి
వ్యంగ్యవాక్కుల మానుమింక
యెరుగనే - అన్య - మెరుగనే

పార్వతి:- కూచిపూడి వాడవయ్యు
కొరతలేని సుతులగనియు
వంచక తైను దెచ్చినీకడ
నుంచుకొనియిటు సంచరించుట

తగదయా - యెన్నడు - తగదయా ॥
భృంగీశుడా! యీ సవతులబాధ భరించలేక, స్వామినెప్పుడు బాయ కుండునటుల, యెడమభాగము నాక్రమించి, అర్ధనారీ శ్వరయవతార మైతిమి -

భృంగి :- అదా అమ్మా! మంచిపని చేసినావు. నేనింకా యెందుకో ననుకున్నా!

గీ॥ జయతు అర్ధనారీశ్వరా జయతు జయతు
జయతు నృత్యకళాధ్యక్ష జయతు జయతు
జయతు కూచిపూడీవాస జయతు జయతు
జయతు రామలింగేస్వరా జయతు జయతు॥

— : దక్షయజ్ఞము — :

వేదాన్తమ్ పార్వతీశమ్. నృత్యాచార్యం.



సీ॥ శ్రీమదాంధ్ర లలితకళాచిద్విలాస
భాస భూసుర నికరనివాస - కూచి
పూడి పురవాస లలిత ప్రమోదహాస
రామలింగేశ రామేశ శ్రీమహేశ ॥

క॥ వినుడు జనులార శివకధ
కనులకు సొంపైన నృత్యకాంతులతోడన్
గనుడు కుచేలపురి కళను
ఘనతర శ్రీ పార్వతీశు కవితాగీతిన్॥

జగదభ్యుదయ పరంపరాభివృద్ధిగా । నాయొనర్పంబూనిన, దక్ష యజ్ఞమను యక్షగానమునకు, కధాక్రమంబెట్టిదనిన —

ప్రదేశము నైమిశారణ్యము - బ్రహ్మసత్రయాగము

దర్వు _ శహన - ఆది
చూడరే మూర్తిత్రయము ॥ జూడరె ॥

అ॥ప॥ చూడరెమనమునవేడుకలలరగ
పొడిమి మీరగ - పురుషోత్తములను ॥ జూడ ॥

1 సృష్టి స్థితిలయాకారుల
శోషిత జనలోకాలోకధారుల
సృష్ట్యాదులు తమలోన జూచు
క్షేత్రజ్ఞుల త్రిదశాధి నాదుల ॥ చూ ॥

2 శూలిని - శుభగుణమ్మి చూలిని
సోమసూర్య వహ్నిమోముదాల్చిన
మోహనాకారుని _ ముక్కంటీశుని ॥ చూడరే ॥

3 ధారుణి - కుచేలపురి ధాముని
ధాతవిష్ణులకు! నేతయై భువిని
ఖ్యాతిగన్న శ్రీరామలింగేశుని ॥ చూడరె ॥

అత్రి -: నమోభగవతే వాసుదేవాయా! హరిహర హిరణ్య గర్భేభ్యోనమః

వశిష్ట :- నమో బ్రహ్మణ్యదేవాయ, గోబ్రాహ్మణహితాయచ _ జగద్ధితాయ కృష్ణాయ! గోవిందాయ నమోనమః

వామదేవ:- ఆయుఃపృధివ్యాంద్రవిణం బ్రహ్మవర్చసం - మహ్యందత్వా - ప్రయాతుం బ్రహ్మలోకం

భృంగి :– నమో స్త్వనంతాయ, సహస్రమూర్తయే – సహస్ర పాదాక్షి, శిరోర్వాహవే
సహస్రనామ్నే - పురుషాయ - శాశ్వతే, సహస్రకోటి – యుగధారిణేనమః

పౌలస్త్య :- వాసనాద్వాసుదేవశ్య - వాసితంతే జగత్రయం సర్వభూత నివాసోసి వాసుదేవ నమోస్తుతే ॥

నందీశ :- అన్యథా శరణం నాస్తి, త్వమేవశరణంమమ తస్మాత్ కారుణ్యాభావేన - రక్ష రక్షమహేశ్వరా!

నారద :- సహనావవతు- సహనౌభునక్తు, సహవీర్యం కరవావహై, తేజస్వినావదీచమస్తు
మావిద్విషావహై - ఓంశాం , తిశ్శాం - తిశ్శాంతిః

- : సంధివచనం : -

ఈ ప్రకారంబుగా, నైమిశారణ్యంబున, సత్రయాగంబునందు, సుర మునిగణపరివృతులై బ్రహ్మవిష్ణు మహేశ్వరులు, కొలువై యున్నంత, దక్ష ప్రజాపతి - విచ్చేయు విధంబెట్టిదనిన?

దర్వు - సావేరి - ఆది
వినుడు దెల్పెదను మీరలు వేడుకను
జనలోక మెరుకపడ ॥ వినుడు ॥

అ॥ప॥ వనజసంభవుని తనయుడనై భువి
వాసవాది, దిక్పతుల, శ్వశరుడన ॥ వినుడు ॥

1 సురా సురులు నాసుతాశితనయులు
చరాచరంబులనాదె సంతతి
తపోనియతికిని – దక్షుడనని భువి
తాపసాళి దక్షుడంచు బిలతురు ॥ విను ॥

2 క్రతు భుక్సంతతి- భృత్యవర్గమె
క్రతువులు పలుమరు ఘనముగ సల్పితి
హవ్యకవ్యముల కాహుతులైన
హరిహరబ్రహ్మలు నర్ఘ్యమందుదురు ॥ విను ॥



మునులు :- దక్ష ప్రజాపతీ! స్వాగతము. యీ ఆసనమున అలంకరింపుము. (బ్రహ్మ విష్ణు, మునులు ఆసనములడిగ్గి స్వాగతమిత్తురు)

దక్షుడు :– (తనలో) ఈశివుడు సన్ను జూచియు- చూడనటుల "ఆ వాహనం నజానామి- నజానామి విసర్జనం" బనురీతి నుండెగా (ప్రకాశముగా) మునీంద్రులారా! చూచితిరా, యీ శివుని మదోన్మత్తత (పండ్లు కొరికి)

గీ॥ మానహీనుడు మర్యాద లేనివాడు
భూతిలిప్తుడు - అస్తిక భూషణుండు
దుష్ట హృదయుండు - శివమెత్తి దొరలువాడు
పిలచిపిల్లనివ్వగ నేడు చులకనైతి ॥

–: దర్వు - బిలహరి - రూపకతాళము :–
ఇంత క్రొవ్వవలెనా
అతడెంత - అతని - క్రౌర్యమెంత ॥ ఇంత ॥

అ॥ప॥ తినుటకు లేదింత
తిరిపెపు మొగమెంత ॥ ఇంత ॥

1 పిలచిపిలచి పిల్లనిచ్చి
చులకనైతి, నకటకటా
ప్రేతభూమి తిరుగాడెడి
వీరుడంచు - సేరనైతి ॥ ఇంత ॥

2 గరళకంఠుడన నేడే
బరగె వీని సడతలెల్ల
మర్యాదను వీడినేడు
మామయని యైనయనడు ॥ ఇంత ॥

3 కూచిపూడి వాడటంచు
కూర్మి బిడ్డనిచ్చినాడు
గొంతునులిమినాడ నీకె
రామేశా - రామలింగేశ ॥ ఇంత ॥

భూతప్రేత పిశాచముల కధిపతినను గర్వమున, అవమాన పరచెగా? మునీంద్రులారా వినుండు - నేటినుండి యీ శివుడు యజ్ఞభాగము నొందుట కనర్హుడగుగాక- (అని శపించును)

నందీశుడు :- దక్షప్రజాపతీ! యేమా యాగడము.

సీ॥ హాలాహలము మ్రింగియవని నెల్లనుగాచి
కాలకంఠుడని పేర్గనలేదె
ఆకాశగంగ నీయవని ముంపగనీక
కరమొప్పదాల్చడే శిరమునందు
త్రిపురాసురులగూల్చి త్రిపురంబులనుగాల్చి
యీరేడు జగములకిడడె కూర్మి
శుంభనిశుంభుల జ్రుంభమడచి కాల
కేయులద్రుంచడే కీర్తి వెలయ

గీ॥ అట్టి నాస్వామి మహాదేవు! యజ్ఞకర్త
యజ్ఞభోక్తను యజ్ఞేశు - డఖిలమూర్తి
బ్రహ్మమైపోల్చు నాతండ్రి పరమశివుని
కక్షబూని శపించెదే దక్షనేడు ॥

దక్షుడు :- ఓయీ! వృషభముఖ! ఆ బొంతకుతగ గంతవు. యేమా పొగరుబోతుతనము? పసరమా! నీ వాహానునిబోల్కి - నీవును యజ్ఞభాగమున కనరు డవౌదుగాక!

నందీశ :- దక్షప్రజాపతీ! యింతదనుక, విప్రుడవనియు,నా యేలికకు, శ్వశరుడవనియు, తలబోయుచుంటిని. ప్రతిశాప మీయలేననుకొంటివా? స్తోభముగా బల్కిన, నీ వక్త్రము, మేషముఖమౌగాక.

శివ :- నందీశుడా! శాంతిపుము. బ్రహ్మణ్యుని మారు శపింపతగదు-

## —: ద్వితీయాంకము :—

దక్షుడు :- వటువులారా! బృహస్పతి సవనముజేయ సంకల్పించితిని. ఆశ్రమవాసులను ఋష్యాదులను, భూసురులను, సపత్నులరై - బంధువర్గములతో, తరలిరండని, నామారుగా తెల్పి తోడ్కొనిరండు.

నారద :- దర్బ్వ - ఖరహరప్రియ - మిశ్రచాపు
నారదఋషి వెడలె
నళినోద్భవుని తనయుడు ॥ నారద ॥

అ॥ప॥ సురరాజని కర
మౌనిస్తుత్యాదివంద్యుడు ॥ నారద ॥

1 కలహకారణ శూరుడు - సలలిత
జలజబాంధవ సమతేజుడు
కలకంఠరవమున - గానముసల్పుచు ॥ నారద ॥



2 సంగీత కళాకారుడు - సచరాచర
సహితానేక ప్రచారుడు
షట్పధఝూంకార - శారీరనిరతుడు ॥ నారద ॥

3 వియద్గ నాగమనుడు - వియచ్చర
వేద ప్రవచనాధిష్టుడు
వినియమనని యమాది
వేదాంత ప్రవిష్టుడు ॥ నారద ॥

దక్షుడు :- అన్నా, నారదా! నమస్కారము! స్వాగతము. యీ ఆసనమున గూర్చుండుము.

నారద :- దక్షప్రజాపతీ! దీర్ఘాలోచనుడవైనటుల, గోచర మగుచున్నది. హేతువు?

దక్షుడు :- గీ॥ దేవ పిత్రురుణంబును దీర్చువాడె
పోసుపుత్రుడంచు వినమె బుధులనుడుల
అట్టి ఋణమును దీర్పంగ యాగమొకటి
జేయనిపుడు సంకల్పమున్ జేశినాడ
సోదరా! బాధ్యతవహించి నాచే యీ యజ్ఞముసాంగము జేయింపవలయును_

నారద :- శబాస్! శబాస్! సోదరా! కర్ణామృతము - కర్ణామృతము. శుభస్య శీఘ్రం—అ—సంబారములకు కొదువా?

దక్షుడు :- సోదరా! నాకొక సాయము జేయవలయును.

నారద :- అవశ్యము—ఊ—

దక్ష :- శ్రమయనకున్న..........

నారద :- చేయునంటిగదా - సంశయమేల?

దక్ష :- మన బంధుమిత్రులను, అష్టదిక్పాలురను, వసువులను, సప్తర్షులసు, వాలఖిల్యాదులను, దేవేంద్రాది సురగణంబులును, సూర్యచంద్రులను, బ్రహ్మవిష్ణులను, పత్నిసహితముగా బంధుమిత్రులతో తరలిరమ్మని, నామారుగా బిలువగోరెదను - భృగు మహామునిని, పౌరోహితునిగా నాహ్వానింపుము.

నారద :- పెద్దల్లుని దాక్షాయణినే మరచితివే? వారలిప్పుడు వెండికొండయందే యుండిరని వింటిని.

దక్ష :- (కోపముతో) పెద్దల్లుడు........మూర్తుడు........మదాంధుడు- పిశాచి పిలువవలదు.

నారద :- హరహరహరా (చెవులు మూసుకొని) సోదరా! అపచారము. అపచారము - యజ్ఞకర్త - యజ్ఞభోక్త - యజ్ఞేశుడు. ఆ శివుడులేని యజ్ఞము........

దక్ష :- బ్రహ్మవిష్ణులు లేరా? మహేంద్రాది దేవగణముండెగదా?

నారద :- యెందరున్ననూ........

దక్ష :- నీకా సందియమేల? ''ఇదం బ్రాహ్మ్యం - ఇదం క్షాత్రం'' అని మరచతివా మరియిక........ (దక్షుడు నిష్క్రమించును)

నారద :-

గీ॥ కక్షగలవాడు - ముక్కోపి - దక్షుడెపుడు
దీక్షగలవాడు జంగముదేవునరయ
వారివీరికి కలహమే పరిణమించె
యాగమో ఆవహామొమరే హూనొనాడు ॥
(ఆఘ్రాణించి) యేమాతాలింపుల ఘుమాయింపు. నోరూర జేయు చున్నదే? యింతదనుక దేవదానవు లాతిథ్యమే గొంటిని. బ్రాహ్మణ భోక్తవ్యమెటులుండునో చవిచూచెద.

## —: తృతీయాంకము :—

దర్వు - సావేరి - ఆది - అనాగత తాళప్రయోగమి.

విఘ్న - రాజువిడలె సభకు - వేవేల్పులగము ॥ విఘ్నరాజు ॥

అ॥ప॥ రాత్రించర. సురరాజునికర
దినరాజుపంక్తి -జేజేలగొనెడు ॥ విఘ్నరాజు ॥

1 హాటక కుండలములు కర్ణంబుల
దీటుగాను మెరయ
పాటవమున త్రిపుంఢ్ర ధారణము
నీటుగాను వెలయ
సాటిరారు యీరేడు జగంబుల
మేటి పూజపీఠ మీతడన ॥ విఘ్న ॥

2 బూడబమగు మూషకంబునెక్కియు
నెడనెడ కాపాడెడు వేడుకను
వాడవాడలెల్ల దండిగను



యింద్రాళ్ళ తిండి కడుపోడిమను
అండ పిండ బ్రహ్మండ భాండమన
దండీయా లంబోదరుడిల ॥ విఘ్నరాజు ॥

3 చతుర్వేద పారాయణ కాముడు
సంతత తాండవ నృత్యధాముడు
ధారుణి కుచేలపురమున వెలశిన
దాక్షాయణి వరతనయుండగు ॥ విఘ్నరాజు ॥

దాక్షాయణి :- (ముసిముసి నగవుతో) రాజు! నీ యాట నాకు జూపవా ?

వినాయక :- జననీ! నమస్కారము

దాక్షాయణి :- (యీ కీర్తనను దాక్షాయని పాడుచుండగా - వినాయకుడు యీ శబ్దములకు నాట్యము చేయును)
కాంభోజి - త్రిపుట
రారనా బంగారు పాప
రార నాలోకైక దీప ॥ రార ॥

అ॥ ప॥ గజ్జెలందెలు - గల్లున మ్రోయ
పజ్జకురార - బంగరుబొజ్జ ॥ రార ॥
తొంగుడు - తధాకిటతక - తతోం తతోం - 2 సార్లు
తొంగుడు తధాకిటతక తతోం తనన్నంకిటతక
తొంగుడు - తధాకిటతక - తొంగుడు తక్క తధింగిణతొం
నాట్యకారుడు నీ తండ్రి
లాస్యకారుణి నీ తల్లి
నాట్య లాస్యపు నటనజూపి
పాట బాడర. బంగారుకొండ ॥ రార ॥
దందం దందం దందాం
దిందిం దిందిం దిందీం
తద్దికితక : తాహతకిటతక
తకధికితక - తొంగుడుతక ! తదింగిణతొం
నవరసాలంకార వార్ధి
నాట్యవేదపు కోటయొశ్రీ
కూచిపూడి పూచుసుతుడు
కోమలాంగనా - కూర్మితనయా ॥ రార ॥

దాంద, దాందద, దాందధాం
కిటతక, దీంద, దీందద, దీందదీం
తోదిగి, దందందాం, తోదిగి. దిందిందీం
దాంకి తక, తతోంతదొద్దో
దందందాం, దికితక, తతోంత - దొద్దో
దాందికి తక, దందందాం, దికితక
ధాందికితక, తకదికు, తఝ్ఞ గిణత
…… …… ……నవరసాలంకార వార్ధి …… …… ……

(నారదుడు స్వరముచేయుచు పాడుచువచ్చును - వినాయకుడు ఆడు చుండును - కొంత తదుపరి)

నారద :- భేష్! భేష్! తండ్రి నాట్యకారుడు - తల్లి లాస్యకారిణి - కొడుకు

దాక్షాయణి :- నారదమునీంద్రా! నమస్కారము నా పాప ఆటపాటల తిలకించి తిరా? తండ్రి వాసినిల్పునా?

నారద :- దాక్షాయణీ! పిల్లవాని ఆటపాటలతోనే కాలము పుచ్చుచుంటివి? ప్రయాణసన్నద్ధలైనటుల - కానరాదే?

దాక్షాయణి :- నారదా! ప్రయాణ మెచటికి?

నారద :- లోకమాతా! నీవును - ఆ శివుడును, నందివాహనరూఢులై ప్రమథ గణములతో నడువ - కనులార జూచుచు, తోడునీడగా, మీతో గలసి పోవుదమని, యువ్విళ్లూరుచు, ఆశ్రమున వచ్చితినమ్మా!

దాక్షాయణి :- ప్రయాణ మెచటికి? నారదా! నా పతి ప్రమథగణ సమేతులై వెండి కొండయందే యుండిరిగదా?

నారద :- నీకు తెలియదా?

దాక్షాయణి :- భక్తులకెవరికైనా యాపద సంభవించెనా?

నారద :- అయ్యో తల్లీ! ఆ విమానయాన ఘోషారవంబుల వినివమ్మా?

దాక్షాయణి :- మరల సురాసుర సంగ్రామము తారసిల్లెనా?

నారద :- కాదమ్మా! అరుగో నీ తోబుట్టువులు - అష్టదిక్పాలురు. అరుగో - రోహిణీ చంద్రులు - అరుగో - ఛాయాదివాకరులు - గంధర్వులు కిన్నెరులు - కింపురుషులు - అచ్చరుల అరుగో - బ్రహ్మ వాణులు - అరుగో - లక్ష్మివిష్ణుః! శచీపురందరులు-

దాక్షాయణి :- ఎచ్చటికి నారదా! వెళ్ళునది?



నారద :- అయ్యో తల్లీ! తెలియుండియు! తెలియని రీతి మభ్యపరుచు చుంటివా?

దాక్షాయణి - కాదు నారదా! సందర్భము తెలియక - నూహింపలేకుంటిని

నారద :- కందార్థం - శంకరాభరణము - మిశ్రచాపు

క॥ దక్షుని యాగము జూడగ
యక్షులు - గంధర్వ కిన్నరాదులును - సురా
ధ్యక్ష పితామహ విష్ణుల్
నక్షత్రేశుడు - రవి - వరుణ - యముల, గనుమా
లక్ష్మివాణీశచీ - ఛాయ - రేవతులరుగోనమ్మా
రక్షణకు దిక్పాల వసువులు
దీక్షగను నట నిలచియుందురు
దక్షు డొసగెటి హవిర్భాగము
కుక్షినిడుకొన జనెడు సురల ॥ జూడవె కొమ్మా ॥
లక్ష్మి - వాణి - శచీ - చాయ - రేవతులరుగోనమ్మా

దాక్షాయణి :- నిజమా నారదా! నా తండ్రి దక్షుడు యాగము చేయుచుండెనా? అందులకై సురగణంబులు, దేవగణంబులు, నేగుచుండిరా - నాకు తెలియదే?

నారద :- తల్లీ! నన్ను ఘభ్యపరచుచుంటివా? పుట్టినింటి వేడుకలేమి నీకు తెలియకుండుటేమి? అదిగాక, పెద్దకూతురవు, బంధువుల నందరిని ఆదరింపవలసినదానవు, నీవే ఆలశించిన నీ తల్లిదండ్రు లెంత కలవరపడుదురో? త్వరగా ప్రయాణోన్ముఖవు గావమ్మా!

దాక్షాయణి :- నా తండ్రి నన్ను బిలువలేదు నారదా!

నారద :- నీ తండ్రి నిన్ను పిలువనేలేదా? సురసంఘములకు, బ్రహ్మవిష్ణులకు, ఋష్యాదులకు, వర్తమాన మందించినారే, బ్రహ్మలోకమున నేనుండ, నాకునూ - ఆహ్వానమిచ్చిరే?

దాక్షాయణి :- మా కెవ్వరు వర్తమాన మందికొని రారైరి నారదా!

నారద :- అమ్మా! పుట్టింటివారు కబురిడలేదని పోవుట మానుకొందువా?

దాక్షాయణి :- నారదా! పతియాజ్ఞ బొందవలయునుగదా! స్వామివారితో దెల్పి మనమందరము కలశి బోవుదము.

నారద :- అమ్మా! నీ పతి యేమనునో? నేను మీకై యాలశించిన - ముక్కోపి

దక్షుడు - నాపై కోపగించునేమో? నేనైన ముందేగిన నీ తండ్రికి చేదోడు నౌదుగదా? పోయివత్తును – శలవు-

(రజితాద్రి ప్రమధ గణములతో శివుడు కొలువై యుండును)

దాక్షాయణి :– దర్బ్వ - శంకరాభరణము - ఆది
వెడలె శివునిరాణి - విశ్వకల్యాణి ॥ వెడలె ॥

అ॥ ప॥ తడబడు నడుగుల - నెడనెడ నడుచు ॥ వెడలె ॥

1 పూర్ణేందుమండలానన - పుత్తడిబొమ్మ
మురిపించు శివుని కొమ్మ
సారసలోచని - మరుజ సాయకమోయన ॥ వెడలె ॥

2 కైలాసాచలవాసిని - కైవల్యదాయిని
లలితకళా స్వరూపిని
ఘనజ ఘనభాగమున
గజముఖు నిడుకొని ॥ వెడలె ॥

3 తారహారములురమున – పేరోలగింప
మురిపించు ముంగెర - మోమున
ధరణి కుచేలపురి - రామేశుని రాణి ॥ వెడలె ॥
ప్రాణేశ్వరా! నమస్కారము

శివ ;- దాక్షాయణీ నేడేమో సంభ్రమావిర్భ వదనవైతివి? యేమా భవితవ్యము?

దాక్షాయణి ;- నాధా! నా తండ్రి యాగము చేయుచున్నాడట.

శివ : - అటులనా? మంచిదేకదా.

దాక్షాయణి ;- మనమూ వేడుకలు జూడబోవుదమూ

శివ :- దాక్షాయణీ! ఈ కైలాస చలంబునంగల వేడుకలగన్న మిన్నయా.

దాక్షాయణి ;- పుట్టింటివారిని జూడవలెనని యున్నది.

శివ :- నీకా కోరికయున్న - నీ చెల్లెండ్రను - మరదులను - యిచటకే బిలపింతము. నీకేమి కొదువ?



దాక్షాయణి :- పుట్టిలటి వేడుకలజూచి, పెత్తనము జేయవలయునను కోరిక గలదు.

క॥ తలిదండ్రి గృహమునందున
కలకల్లాడుచును - వేడుకలు జెరుగంగా
తిలకింప మనసు తనయకు
బలిమిన్ అత్తింటనుండ బాయదె తనువున్ ॥

నాధా :– అందరికన్నా పెద్దకూతురను, నా తల్లి ప్రసూతాదేవి. యెంత కలవరబడుచున్నదో

శివ :- సతీ! మనల బిలువలేదు గదా?

దాక్షాయణి :- నాధా! మనము కుటుంబీకుల మైతిమిగదా? యింకనూ మామగారు వచ్చి పిలువలేదను బెట్టుసరియా?

శివ ;– ఎంత బేలవు! దాక్షాయణీ!

క॥ పిలువని పేరంటమునకు
తలిదండ్రుల చంతకైన తగదు జనంగా
పిలువక పోరాదెచటికి
వలదుడుగుము - యేమి కొదున బాలా నీకున్ ॥
దర్బ్వ - శంకరాభరణ - ఆది

తగదు - తగదు - తగదు
దక్షుని గృహమునకేగ ॥ తగదు ॥

అ॥ ప॥ పిలువద దేలకో
పెద్ద తనయవని విన్నైన ॥ తగదు ॥

1 కక్షబూనెనే దక్షుడు
ఆపేక్షనుతా - బోనాడెనే దుష్కృత్యుడు
దాక్షిణ్యమేలేని - తండ్రి గృహమున కేగ ॥ తగదు ॥

2 అల్లుడని యైన దలపడు
పిలువకబోవ - చులకనశేతు రందరు
అవమానమును బొంద - హానిశతమేర్పడు ॥ తగదు ॥

దాక్షాయణి :- నాధా! తలిదండ్రులకు తనయపైనను, అల్లుని యందునను కినుక యుండునా? పిలువవచ్చినవారు, మనలను పిలచుట మరచియుందురని తలంతును.

క॥ పిలువకనైనను బోదగు
తలిదండ్రి - గురుని - రాజప్రధానుల హర్మ్యంబు
బులకు ననుచు వినమె బుధుల
పలుకుల నిచ్చల్ - మీమది భావమదేమో ॥

సీ॥ తల్లి ప్రసూతయు తండ్రి యాగముజేయ
కనులార జూడంగ గలుగు టెప్పుడు
అతిధి నభ్యాగతి కాదరంబున భక్ష్య
భోజ్యముల్ వడ్డింపకోవు టెప్పుడు
మరదులనెల్లను మర్యాదలన్ జేయ
పొద్దులేయంగ జూచు టెప్పుడు
అవితెమ్ము - యివి తెమ్ము - అటునిమ్ము - యిటు బొమ్మ
టంచు నా తండ్రి నన్నడుగు టెప్పుడు

గీ॥ పీట్లపైనుండ హారతిన్ బట్ట పళ్ళె
మందు రతనాలు, వరహాల, పొందు టెప్పుడు
యెన్ని కోర్కెలో నా మది నిమిడియుండె
మనసు దీరంగ నన్నైన బనుపరాదె ॥

శివ :- దాక్షాయణీ! నీ కోర్కెలన్నియు మన యింటనే జరుపుకొనరాదా?

దాక్షాయణి :- పుట్టింటి కేగవలయునని మనసు యువ్విళ్ళూరుచున్నది. నా కోర్కె మన్నింపరా? నాతండ్రియే వచ్చి పిలువవలెనను పట్టుదలయున్నచో ముందు నేనేగి నా తండ్రినే పంపింతును. నాకా స్వాతంత్ర్యము లేదా?

శివ :- సతీ! యెంత దెల్పినను వినకున్నావు. పోవలెనన్న నీవు పొమ్ము దాక్షాయణీ! అవమానబడుదువు సుమ్మా.

దాక్షాయణి ;- నా తలిదండ్రులే నన్నవమాన బరతురా?
దర్బ్వ - యదుకుల కాంభోజ - అది
శలవా - స్వామి - శలవా

అ॥ ప॥ శలవిచ్చి పంపరే నా తలిదలండ్రి గృహమునకేగ ॥ శలవా ॥

1 అత్తింటివారెంతో - నాదరమునను జూడ
పుట్టింటి యాశగాదె - పొలతులకెంతయు ॥ శలవా ॥
2 తాళిగట్టిన వాడెంతో - ధనవంతుడైనను
తలిదండ్రి కెనయౌనె - తరుణికీ ధారుణి ॥ శలవా ॥



3 మామ మరదులెల్ల - మర్యాదగా జూడ
అన్నదమ్ములౌదురె - అతివలకెల్లను ॥ శలవా ॥
4 అత్తగారెంతో నతి - ఆప్యాయముగ జూడ
తల్లికి నెనయౌనె - తలచుడీ మామది ॥ శలవా ॥

—: చతుర్థాంకము :—

(యాగమంటపము—స్వాహారావములతో మారోగ్మగు చుండును)

దర్బ్వ - ఆరభి - ఆది - దదీచి :-
తరలివచ్చె చూడరె - దదీచ మహాముని ॥ తరలి ॥

అ॥ ప॥ దక్షుని యాగము జూచుకాంక్ష
మది సందడింప - ఆనందమందుచును ॥ తరలి ॥

1 చతుర్వేదపారాయణ కాముడు
సాధుసజ్జనాను సమ్మోదుడు
సర్వసంగ పరిత్యాగ శీలుడు
సారకీర్తి విస్తారుడు దారుడు ॥ తరలి ॥

2 అంగహీన కృశాంగుడగుచుతా
వంగి వంగి నడువ
సంగతాంగమన - కేలదండమె
చరితనుగ్గడింప
వ్యంగ్యరూపమున - గజ్జిగజ్జే వణకుచు
జంగమరేనిని మనమున దలచుచు ॥ తరలి ॥

దక్షుడు :- దధీచి మహామునీంద్రా! అభివాదము, స్వాగతము. యీ ఆసనమున కూర్చుండుడు.

దధీచి :- (సభ నంతయు కలయజూచి) పితామహాయనమః శ్రీమహావిష్ణవే నమః (శివుడు లేకుండుట జూచి) దక్షప్రజాపతీ! మహాదేవుడు కానరాడే?

దక్షుడు :- (కోపముతో) మహాదేవు డెవడు?

దధీచి :- ప్రజాపతీ! నీ యల్లుడు. ఆ సదాశివుడు.

దక్షుడు :- ధూర్తుడు. అతని నామమిచ్చట నుచ్చరింపకుడు

దధీచి :- హరహరహర (చెవులు మూసుకొని) అపచారము, అపచారము-మహాపరాధము - యజ్ఞకర్త - యజ్ఞభోక్త - యజ్ఞేశుడు ఆ సదాశివుడు లేని యజ్ఞము, నిష్ఫలము. బ్రహ్మ విష్ణు మహేంద్రుల నంపి ఆ మహాదేవుని రప్పింపుము.

దక్షుడు :- మునీంద్రా! అతడు పిశాచి. భూతప్రేత పిశాచగణములతో సంచరించు ప్రేత. అ మాంగల్యుడిచట నుండ తగడని పిలువ మానితిని.

దధీచి ;- సీ॥ ఎంత దెల్పిన చెవిజేర్పవేమి దక్ష
యజ్ఞకర్త యజ్ఞేశుడా హరుడులేక
యాగమింక సాగదు సాగదయ్య యెపుడు
దివ్యదృష్టిని వీక్షించి దెల్పుచుంటి ॥

దక్షుడు :- మునీంద్రా! అశ్లీలముల విడనాడి యాగము సాంగముజేయుడు

మ॥ అదె మా యాగమునందు దేవతలున
య్యంభోజ నాభుండునున్
ద్రిదశేంద్రుండును, నున్న వారుగడు సం
ప్రీతింద గన్మంగళ
ప్రదమొం దన్విధి మంత్ర పూజ తహవి
ర్భాగంబు లేనిచ్చెద
న్విదితంబై శ్రుతిపూర్వమై తనరగా
వింతున్ మఖంబున్నతిన్ ॥

దధీచి :- ప్రజాపతీ! ''శివమేవ పరం నిత్యం'' శివానుగ్రహ కారణమే యీ సృష్టిస్తితులని, స్మృతులు బల్కుచుండగా ఆ మహా పురుషుడు. రుద్రుడులేని యాగమొక యాగమా?
యిదొక పన్నాగము—

దక్షుడు ;- (వికటాట్టహాసము జేసి)

క॥ రుద్రుండంచును నీవొక
రుద్రుని జెప్పెదవుగాక - రుద్రాక్షధరుల్
భద్రతనేగురు నార్గురు
రుద్రులుగలరింక నొక్క - రుద్రుని నెరుగన్ ॥



మీబోటి వైతాళికులు జేశిన, పెద్దరికమే గదా? తిరిపెపు వాని సహవాసము. సార్ధకము జేశితివి దధీచి! మునివారల యాగమందు కుడువరమ్మని బిలచుటయే యుగమునందైన వినియుందుమే. వారలు అనాహూయముగానే వచ్చుట యాచారముగదా? అటులనే తాను వచ్చినను కాదందునా?

దధీచి :- ప్రజాపతీ! యేమా వదరుబోతు తనము.

క॥ మత్తిల్లి క్రొవ్వినాడవు
చిత్తంబున సరకుగొనవు - శివుడటునిను - ను
వ్వెత్తుగ గొనివచ్చిన - నీ
పొత్తగువారెవ్వ - రెందుబోయెదు జెపుమా ॥

దక్షుడు :- శ్రీ మహావిష్ణువు లేడా? అష్టదిక్పాలురు, నిలింపులు, సురపతి వీరందరను జూచితివా? వార్ధక్యదోషము. కనులకు సంభవించెనా?

దధీచి ;- ''భ్రష్టశ్చకావాగతిః'' విధి విధానమెటులున్నదో! ఓ నిలింపులారా! యెంతద్రోహమున కొడిగట్టితిరి?

ఉ॥ పన్నుగ మీరలందరును
పాలసముద్రము తొల్లిద్రచ్చుకో
గ్రన్నన నుద్భవించి - మిము
గాలుచుచోన భయంబులిచ్చి తా
సన్నుతిజిచ్చు మ్రింగ, జెయి
సాచిన దేవరకీయరాని యీ
జన్నములోన - జేతులిటు
చాతురే దేవతలార ద్రోహులై ॥

ఉ॥ ఇచ్చటనుండగా వలవ
దిందు శిఖామణి లేనిచోటమీ
వచ్చుటచేటు - నా విమల
వాక్యము దప్పదు - ముప్పురంబులన్
జెచ్చెర గూల్చినట్టి పెను
జెట్టి శివుండిటు వచ్చెనేని మీ
చచ్చుట నెల్లమో యమర
సంఘములార వినుండు చెప్పితిన్ ॥

ఓ దిక్పాలులారా - యేమా కేరింతలు?

సీ॥ నీలకంఠునకును నెచ్చెలి గావకో
లక్ష్మీశ నీవిటు రాగతగునె
అహికంకణునకు మూడవకన్ను గావకో
పాటులేనట్టి యోపావకుండ
గంగాధరునకు, సంగడికాడ గావకో
పెనుకూళ్ళ మారియోయనిమిష పతి
పురవైరికిని తలపుష్పంబు గావకో
నిర్భాగ్యుడా - ఓయి నీరజారి

గీ॥ యేమికుడు వంగవచ్చితిరిటకునేడు
మీరు పాలించు లోకాలమేర మీరి
నందివాహనుండు కినుక నొందెనేని
తక్షణంబున తమయాళ్ళ త్రాళ్ళుదెగవె ॥
ఓ నాక వాసులారా! నేనెంత దెల్పినను. మహా బధిర శంఖారావ
మాయెగా? మీ వ్రాతలనెవ్వరు తప్పింతురు. నేనిచట నుండతగు.
(నిష్క్రమించును)

దక్షుడు :- ఈ దధీచి శివప్రియుడు - శివుడులేని సభయందుండడు. మునీంద్రు
లారా! విఘ్నమునకు వెరువక - యాగమారంభింపుడు.

(స్వాహారావములు - దాక్షాయణి ప్రవేశము)

దాక్షాయణి :- (స్వగతం) నా తండ్రి నన్ను జూచియు - చూడనటులున్నాడే.
(ప్రకాశముగా) జనకా! జనకా!

దక్ష :- యెవరునీవు? నీవా ధాక్షాయణివా?

దాక్షాయణి :- జనకా పెరదానివలేజూచి యుపేక్షించెదవేల? నీ తనయనుగానా —
నా నాధునే పిలువమానితిరే?

దక్షుడు ;- ఆతడిందుండ తగడని........

దాక్షాయణి ;- జనకా! వింతగా బల్కుచుంటిరి. నా నాధుండిందుండ తగనివాడా?

ఉ॥ ఎన్నడు బల్కవీ కరణి
నేటికి మాపయి కిన్కగల్గెనో
మన్ననతోడ నల్లునకు
మామలు కానుకలందజేతుర
ట్లన్నియు బెట్టుమంచు నిను
నారటబెట్టి యెరుంగ మెన్నడున్



జన్మమునందు నావిభుని
శౌర్యగటంచును బల్కపాడియే?
ధర్మ బాహ్యమైన కార్యముల మేమే మొనర్చితిమి.

దక్షుడు :- లెక్కించిన వేలసంఖ్యల నుండును.

గీ॥ అంబరములేక తిరుగు దిగంబరుండు
గంగిరెద్దునెక్కి తిరుగు జంగమరయ
ప్రేతభూమిని నడయాడు ప్రేతయిచట
పూజనీయుడే అతడొక పురుషుడౌనే ॥

దాక్షాయణి :- జనకా! కన్నెలె వారికిచ్చి వివాహమొనరించితిరి—

దక్షుడు :- ఆ ధాత మాటలవిని మోసపోయితినమ్మా!

సీ॥ కైలాసమే వాని కాపురమనుకొంటి
కాటిలో నుండంగగాంచి యెరుగ
ఐశ్వర్యములతోడ నలరారు ననుకొంటి
బిచ్చగాడనిజెప్ప వినను యెపుడు
రాజు రాజులకెల్ల రారాజు డనుకొంటి
అంబరహీనుడై యాడుపెరుగ
కన్నెనిచ్చిననాడు కైవల్యమనుకొంటి
బైరాగివాడంచు బలుకరెవరు

గీ॥ అట్టివానికి నిన్నిచ్చి యఘముగింటి
అందుకై గాదెనూహించి యాగమిపుడు
జేశి పాపముక్షాళన జేశికొందు
దక్ష డల్లుడని నగరె, తపసులెల్ల

దాక్షాయణి ;- జనకా! సర్వాంతర్యామియైన నాపతి

గీ॥ సృష్టికాధారభూతుడా శివుడెయనియు
సర్వసముడు సర్వవ్యాపి సార్వభౌము
డంచు వేదాలు ఘోషించుటంత నెరిగి
అల్లుడనియైన దలపవేమయ్య తండ్రి ॥

దక్షుడు ;- సర్వవ్యాపియేయైన యిందేలలేడు?

దాక్షాయణి :- పిలువకనెవరైనా వత్తురా?

దక్షుడు :- గీ॥ పూజనీయుని బిలచిన బోలుగాని
బలిసిమాలిని పూజించ ఫలముగలదె

పుత్రఘాతకుని బిలువబోలదంచు
మానినాడ నేడింక మోమాటమేల ॥

దాక్షాయణి :- నా పతి పుత్ర ఘాతకియా?

దక్షుడు :- (పండ్లు పటపటకొరికి) కాదా? నీ చెంతనున్న యా గజముఖుడే సాక్షి. సభాసదులారా! వినుండు. పసిపాప తలద్రుంచు శూరునే యుగమునందైన గాంచియుంటిరా? పసిపాపలు చిలిపిపనులు జేయరా? అంతమాత్రముననకే తలద్రుంచవలయునా? తానే ప్రాణ దాతయైనట్లు, పుత్రుడనియైనా, అభిమానములేక, గజముఖమతికించి నరపశువును జేయునా? ఆతడు మామయనియైనను తలపక, యవమానపరచుట వినియేయుందురు. నిరేతుకముగా, ఆ పంచముఖ బ్రహ్మ తలద్రుంచనౌనె? అట్టి బ్రహ్మహత్యా పాతకుడు వంద నీయుడా?

దాక్షాయణి :- నాపతి యాగ్రహించిన యేమాదువు? యీ యాగము సాంగమౌనా?

దక్షుడు :- దర్వు – అఠాణ – రూపకము
ఎదురు బల్కనౌనే - యిందరిలో నామ్రోల ॥ యె ॥

అ॥ప॥ ముదమున నాశివుడీ భువి
యధిపతియని వదరనౌనె ॥ యెదు ॥

1 సురవరు గరుడో రగులునా
కింకరులై చరియింతురు
వెరతునే వాడెంతవాడు
పరివారుడై నరుదెంచిన ॥ యెదురు ॥

2 నన్ను గొల్తురందరు నా
కన్నుసైగ గమనించియు
యెన్నరాని దీశాలు రా
పశుపతికన్న మిన్నలైన ॥ ఎదురు ॥

3 కూచిపూడి వాడటంచు
గొప్పదెల్ప బాడియౌనె
బూచులరాయని నేడిట
పీచమణచి బంపించెద ॥ ఎదురు ॥



దాక్షాయణి :-
సీ॥ యాగంబుజూడ నే నరుగుదెంచితిగాని
తిండిలేకను మిమ్ము వేడలేదు
తలిదండ్రులగు మిమ్ము తిలకింపవచ్చితి
నిల్లులేకను రానునిటకు నేడు
మరదుల మర్యాద జ్జరిపింప వచ్చితి.
చీరలగై కొన జేరలేదు
పాటలన్ బాడుచు వడ్డింతమనుకొంటి
కొల్లగొట్టగరాను కొంపమునుగ

గీ॥ ఆడబడుచను నుసురెట్టబాడియౌనె
యెంతో ఆశతో నీయింటికిపుడురాగ
అక్కటకటనే కొరమాలినైతి నేడు
ఔర! నన్నింత నుసురెట్టనౌనె నీకు ॥

దక్షుడు :- గీ॥ బొట్టుకాటుక మొగమునబెట్టి బిల్చె
రెవరు - వచ్చితిగాన నాయింటనుండి
యాగమునుజూడు - లేకున్న నరుగుమింక
బ్రహ్మపాతకి జేబట్టి భ్రష్టవైతి ॥

దాక్షాయణి :- మేము బ్రహ్మపాతకులమా? నిజము. పతియాజ్ఞ తిరస్కరించి, అవమానితనై యఘముగంటి. అవమాన భరమునందిన, యీ తనువుతో, నాపతిని జేరనోప. ఓమహదేవా! ముందుజన్మమందునను నీవే భర్తగావలయును - ఓ యజ్ఞేశుడా! నన్నింక గొనిపొమ్ము! (అని కాలి బొటనవ్రేలు క్రిందరాచిన - యజ్ఞి జ్వలించును. భస్మ మగును - హాహారావములు)

—: పంచమాంకము :— —ఆనంద తాండవం—

—: స్రగ్ధర :—

లోకానాహూయ సర్వాన్ డమరుకనినదైః
ఘోరసంసారమగ్నాన్
దత్వా భీతిందయాళుః ప్రణుతభయ
హరంకుంచితం పాదపద్మం

ఉధృత్యేజం విముక్త్రేరయన మితికరార్ధ
రమ్మయ ప్రత్యయార్ధం

బిభ్రద్వహ్నింస శాయాంకలయతి నటసం
యస్సపాయాన్న పేశః

శా॥ ఏకాశ్యంతు చతుర్భుజం తినయనం
వామేతు దుష్టూరగం

చంద్రంపత్రశిఖి ప్రసారితకరం,
ఊర్ధ్వం పదం కుంచితం

సర్వే స్వస్తికమండలం డమరుకం
గంగేజటే బిభ్రతం

వందేకీర్ణ జటాన్నపేశ - అని శా
పస్మారదే హే స్థితం ॥

నాట – ఝంపె –

రావయ్య రజితాద్రివాస
నవరసాలంకార భాష ॥ రావయ్య ॥

అ॥ ప॥ కవగూడి నృత్యంపు
గానమాధురితేల ॥ రావయ్య ॥
తా దృగుడుజం - నగజం - తధిమితత
తత్త దృగుడుజం - నగజం - తధిమితత
తధిమితతా - తధిమిత - తధిమితతా – 2సార్లు
తధిమిత - తత్తకిటతక - దదిగిణతొం
ఆనందతాండవలోల
అడవసామాదిఖేల
హరిహయాదులతోడ
అపస్మారుడటనిలచె ॥ రావయ్య ॥
తాక్కిటతక - డెగడెగ - తళంగుతోం
తత్త - కిటతక - డెగడెగ - తళంగుతోం
తళంగుతోం - తళంగు - తళంగుతోం – 2సార్లు
తళంగు తత్తకిటతక - దదిగిణతోం
సంయుతా సంయుత హస్తాభినయా



వ్యాయామ సమరీతికాయ
సప్త తాళాధ్యాయ
సంగీతోపాధ్యాయ ॥ రావయ్య ॥
తాం - తా - తై - తై
తై - తై - దత్త
తోదిగిదాం - తోదగి - దందందాం
, దాం - దందం - దందందాం
దందం - తకదికితక - తకదదిగిణతొం
తోదిగిదీం - తోదగిదిందిందీం
, దీం - దిందిం ; దిందిం - దీం
దిందిం - తకదికితక - తకదదిగిణతొం
తోదిగిదాం - తోదిగి - దందందాం
తోదిగిదీం - తోదిగి - దిందిందీం
తోదిగిదాందాం
తోదిగి - దీందీం
తోదిగిదాం
తోదిగిదీం
దాందాం తకిదికితక - తతోంతదొద్దో
దందందాం - తకదికితక - తతోంతదొద్దో
దాందాం - తకదికితక
దందందాం - తకధికితక
తతోంత - తకధికితక
తొంగుడుతక్క - తధీంగిణతొం
వ్యత్యస్త పాదానుఖేల
నృత్యంత - మత్యంతమూల
వ్యాళనడకల - పదవిన్యాసమేళ ॥ రావయ్య
తద్ధిత్తాహతఝుంతరి
ధిత్తాహతఝుంతరి
తాహతఝుంతరి
తాంతతై - తెయ్యత్త - తత్తతై తా తెహిత
తాంతతై తెయ్యత్త తత్తతై

, తత్తైహిత్త — 3సార్లు
ఢక్కా మృదంగ ధ్వాంతభ్రాంత
ఝుక్కాలపక్కాల స్వాంత
ప్రొక్కెద కుచేలపురీ సౌధాన్వితా ॥ రావయ్య ॥
ఢీల్లాం – కిటతకతరికిటధా
ధి ఝుగుఝుల్లాం – కిటతకతరికిటదా
ఢీల్లాంకిటతక – తరికిట
, త్లాంగుడన్నత్త 3సార్లు
(నారదుడు హాహారావముజేయుచు ప్రవేశము)

నారద :- ఓ మహదేవా! శంకరా! పినాకపాణీ! త్రినేత్ర! మహా ఘోరము.
మహా ఘోరము – తత్వమసి – తత్వమసి—

శంకర :- యవరా యాపన్నులు?

నారద :- తమకే యాపద సంభవించినది

శివ :- ఎట్లు?

నారద :- గీ॥ ఏమితెల్పుదునయ్య యోస్వామినీకు
లోకమాతసతీదేవి శోకసాగ
రంబు నమముదేల్చి – భస్మరాశియయ్యె
నకట – దక్షునియాగంబు నందునేడు ॥

శంకర :- నిజమా! నారదా! హేతువు?

నారద :- గీ॥ ధూర్తుడై దక్షుడేమేమొ తూలనాడ
బ్రతుకుపై రోశి – అవమానభారమంది
యోగమార్గాన యజ్ఞికాహుతియు నయ్యె
ఆ సతీదేవి పుట్టింట నక్కటకట ॥
మహాదేవా! యేమని దెల్పుదును— ఆ దక్షుడు, తనయ యనియైనా దలపక, తిరిపెపువానిజేపట్టి వాసిచెడనీక, పిలువనిపేరంటమునకేల వచ్చితివనియు, నిశాచరునకుతగిన పిశాచివనియు, మహామారివనియు యింకేమేమో హరహరహరా! నుడువరాని దుర్భాషలాడ. దేవ – గంధర్వ – కిన్నర – కింపురుష – యక్ష – మునిగణ పరివృతమై యున్న నిండు సభయందు – అవమానితయై న్యూనత భరించలేక – శోకసాగర మగ్నయై, స్వాహారావంబుల ఘోషంబున తను త్యాగంబుజేశె—



(ప్రళయ తాండవము జడను బెరికి భూమికై మోద – పెటపెటా రవమున వీరభద్రుడు జన్మించును.)
దర్వు – సర్వలఘు – నాటరాగం
అవతరించె – చూడరే – వీరభద్రమూర్తి తా ॥ నవత ॥

అ॥ ప॥ ప్రవిమల జటాఘాతమున
భువినెల్లెడలను దద్దరిల్లి తత్తరిల్ల ॥ నవత ॥

1 దంతి చర్మాంబర ధారుడు
దశశత హస్తాదుల
ద్వాదశాదిత్య తేజుడు
భూతిదేహ మెల్లడలను నలదియు
భుజంగ రుద్రాక్షలతో బొలుపుగ ॥ నవత ॥

2 ఫాలనేత్ర ధారుడు
కులశైల శిఖర ప్రపాత
బలునాసికపుటకుటీ నిశ్వాసుడు
పరశు పట్టిభిండి వాలముద్గర
భల్లప్రాస కోదండపాణియై ॥ నవత ॥

3 అగణిత గుణగణాలంకారుడు
అసహాయ శూరుడు
నగ సమానకారుడు
అతులిత ధుర్వారగర్వ దర్పోద్ధితుండు
భూతనాధుడై ధూమకేతువస ॥ నవత ॥

వీరభద్ర :- గీ॥ శరణు రజతాద్రివాసాయ శరణు శరణు
శరణు భుజగేంద్రహారాయ శరణు శరణు
శరణు కూచిపూడి నివాస శరణు శరణు
శరణు రామలింగేశ్వరా శరణు శరణు ॥

క॥ బిట్టలుక మీరు నన్నును
బుట్టింపగ నేలవలపె బొలుపుగ నాకున్
నెట్ట నయానతి యీవే
పుట్టువునంత్యంబులేని భూతాధిపతీ॥

సీ॥ నీ యాజ్ఞగడచి నిఖిలంబులకు బ్రహ్మ
కొన్ని మిక్కిలి జేయుచున్నవాడా

నీ యాజ్ఞ గడచి, నీ నీరజనాభుండు
నొండు జూడలబోపుచున్న వాడా

నినుమీరి పవనుండు నేలయు నింగియు
నొక్కటి గావించుచున్న వాడా

నీ పంపు దప్పి యీనింగి మార్తాండుడు
పన్ని మిక్కిలి కాయుచున్న వాడా

అ॥ అట్లుగాక వాయువగ్గలంబయ్యెనో
కలగి జలములెల్ల గలగబడగ
యేమి తెరగు నాకు నీ శాన చెప్పవే
యొక్కనొకని కేలనుక్కడంతు

ఉ॥ కుంభిని ద్రెంతునో యముని
గుండెలు చెండుదునో సురాచల

స్తంభము ద్రెంతునో - సురల
చట్టలు చీరుదునో కడంగిధి

కుంభుల ద్రుంతునో - యజుని
క్రొవ్వణగింతునా సూర్యచంద్రులన్

జ్రుంభణమెల్ల మాన్పుదునా
చుక్కలడుల్తునా యానతీయవే॥

శివ :- కుమారా! వీరభద్రా!

గీ॥ మమ్ము వెలివెట్టి దక్షుండు మఖముజేయు
చుండ - పేరంటమునకేగె - నుమయు - దక్షు
డెంతయు నవమానబరుప - హేయమంది
తనువు వీడెను. నీ తల్లి దక్షునింట

గీ॥ కక్షబూనిన యా దుష్టదక్షు శిరము
దరిగి - యాగభంగముజేశి - సురల పీచ
మణచి - దిక్పాలురన్ బట్టి యాహవమున
నిటకు దెమ్ము యాహోతలనెల్ల నేడు॥



వీరభద్ర :- ఆరే ఛండా! దక్షా! కాచుకొనుము, నిన్నిపుడేమి జేసెదనో! జనకా నా ప్రతిన వినుము _ యిదే మీ పాదమాన.

మ॥ నడతున్ దక్షుని మీద గయ్యమునకున్
నారాచఘోరాగ్నులన్
బుడమిన్ దేవగణంబులన్ దునిమి సం
పూర్ణాహుతుల్ బోసెదన్

గడిమిన్ గెల్చెద గూల్చెదన్ గడచెదన్
గాలించెదన్ ద్రుంచెదన్

గడిఖండంబులు జేశెదన్ సురిమెదన్
ఖండించెదన్ మించెదన్ ॥

శివ :- కుమారా! విజయోస్తు! ప్రమధగణములతోనేగి - క్రియారంభుడవు గమ్ము.

వీరభద్ర :- దర్బు - సావేరి - త్రిశ్రశాపు
వెడలె జడలధారుడు యా వీరభద్రుడు
దక్షుని తల ద్రుంచబూని ॥ వెడలె ॥

అ॥ ప॥ వెడలె జడలధారుడు తా
వీరావేశంబు గదుర
పుడమి వడక భూతగణము
తిరుగెడలను నడరుచుండ

1 ఛండ వీరముష్టి పాణులై - కోదండ కాండ
ఖండన ప్రఛండ దీప్తులై
దండిగ భద్రకాళికాది
కాళీయులు తాండవింప
డిండిమ భేరీ మృదంగ
కాహళానినాద మొదవ ॥ వెడలె ॥

వామనాకార శూరులు
తమోదీప్త - నేత్ర క్షాత్ర వీరగాత్రులు
నంది - ఛండి - భృంగియు
పిశాచ గణములెల్ల గొలువ
నందివాహనములనెక్కి
క్రోధమెదను సందడింప ॥ వెడలె ।

ప్రమధ గణములారా! సురల బందింపుడు. గ్రుడ్లూడబెరుకుడు హోమ గుండముల జల్లార్చుడు. పీచ మణచుడు. వికలాంగుల జేయుడు వీర విహారము జేయుడు. సన్నిపాత జ్వరములారా! యిం దొక్కని విడువక రోగపీడితుల జేయుడు,

ప్రమధగణములు :- దర్బు - ధన్యాసి - సర్వలఘు
నీవేనటరా భృగుడా - నీశ్మ శ్రులూడబెరికెదరా ॥ నీ ।

అ। వ॥ భవునకు హవ్యములనీక నీవే
బావుకు తినెద వేటికిరా ॥ నీవే ॥

1 దుక్కులు వల్లెద రేటికిరా - మీ
దిక్కెవ్వరో దెల్పుమురా
కుక్కల రీతిని మెక్కగనిచ్చట
భోంకరించుటలు మేలటరా ॥ నీవే ॥

2 చేతులు జాచెదరేటికి - భిత్తికి
అధితులు సతులతో మీరటరా
శతమఖునిను - శరణన్న విడువము
హేతువాదమిం శేటికిరా ॥ నీవే ॥

3 లొట్టలు వేశెదవేటికిరా
ఉలాయ వాహన పోరుమురా
గిట్టింతని విఱ్ఱవీగినను నీ
పొట్ట జీల్తుమీక చూడుమురా ॥ నీవే ।।
(ప్రమధ గణము సుర సమూహములను - సభాసదులను చీకాకు చేయుచు వికలాంగుల జేయును)

వీరభద్రా :- దక్ష! పాపచక్షా! కుత్సితభక్షా!

మ॥ తలపన్ దుర్మతివై యొనర్చు నపరా
ధంబుల్ శివుంగూర్చియున్
గలవెన్నేనియు, దొల్లి నీ వలన నిం
కన్, వీరభద్రుండలం
తులబో నేరడు సైపనేరడు వృధా
దుర్బుద్ధివై ప్రాణముల్
ఫలమున్ గోల్పడదేల శంకరునకున్
భాగంబు దెల్పింపుమా ॥



దక్షుడు :- దర్బు - కాంభోజు - తిశ్రచాపు
ఎవడురా! క్రొవ్వున నడయాడనీ ॥వెవరురా॥

అ॥ ప॥ ప్రవిమలయశుడను - యీరేడు
భువనములకు మాతులుండ
నెవరికి వెరువని తపోధనుండ
అవని నన్ను గదశిపోరువా ॥డెవడురా॥

1 సురవర కిన్నరులు రగలు
గరుడులు గంధర్వ సిద్ధ
వరులును - కింపురుషులు
మునివరులతో పరివారుడనీ ॥వెవరురా॥

2 మిన్ను మన్ను నందు నిన్ను
నెన్నడేని కనగలేదు
యెన్నరాని రూపము
న్గొన్న వెన్నగా
కన్ను మిన్ను గానక - వా
కొన్న నిన్ను మన్నింపక
జన్ని దంపుక్షాత్రమ్మున
శమనుని సన్నిధికి జేర్తు ॥యెవడురా॥

3 ఈ సచరా చరముల
కధీశుడగుచు విష్ణువుండ
ఈశుడుకు చేలపురి
నివాసుడు రామేశుడన - నీ ॥వెవరురా॥

వీరభద్ర :- ఓ దక్షప్రజాపతీ!
ఉ॥ ఎన్నగ హవ్య బాగముల
నీశునకీయక జేశెదే మహా
జన్నము - ద్రోహచిత్తత - స
జాతుడవయ్యును పుట్టినిల్లనిన్
పన్నిన కూర్మితో తనయ
వచ్చిన కారులు ప్రేలి చంపెదే

నిన్నిక గాచువారెవరు
నేర్పడ దెల్పుము దక్షుడా నిజన్॥
(అని దక్షునిమీదకి లంఘించును)

దక్షుడు :- ఓ సురజ్యేష్ఠా! దిక్పాలులారా! నిలింపులారా!
ఉపేక్షించెదరేల? ఓ లక్ష్మీపతీ! నీవే యుపేక్షించిన, దిక్కె-
వ్వరు? పాహిమాం - పాహిమాం (అని విష్ణు కాళ్ళపై బడును)

విష్ణువు :- కందార్థము
క॥ నేనుండుపట్ల - ఆయీ
శానుండైనను మాక్కాన శక్తుండగునే
నానాస్త్ర జ్వాలల - పిశా
చానీకములన్ ద్రుంతు విచారంబేలా
జున్నము సల్ప - జాగుశేయనేల
పన్నుడో సురలార వ్యూహము
పావకా భయమందెదేలా
కిన్నరాధిప - దేవేంద్రా దిననాధ - పోరుడింక జాగుశేయనేలా॥

-: ఉత్సాహ వృత్తము :-

ఉ॥ రార వీరభద్ర యింకరణము జేయశూరతన్
పోరజాలి తేని రమ్ము - భూరి విక్రమోద్ధతిన్
నీరుజేతు నీక్షణంబె - నీ గణంమ్ము లెల్లడన్
వారి జాసనాది దేవ వర్గముల్ను తింపగన్॥

వీరభద్ర :- లక్ష్మీపతీ! పన్నగాస్త్రము నచ్చుచున్నది. గాచుకొనుము

-: ఉత్సాహ వృత్తము :-
నాట - త్రిశచాపు

ఉ॥ పన్నగాస్త్రమిదిగో చూడు - పక్షివాహనాయికన్
యెన్నరాని నీ బలంబు లెల్ల భీతినందెడిన్
మిన్ను మన్ను గానలేక, మిడతలట్లు వారదే
వెన్నుజూపి బారుచుండె వేల్పులెల్ల నిండకున్॥

సంవాదదర్వు - నాట - ఆది

విష్ణు :- గాచుకొమ్మికను - గరుడాస్త్రంబిదె
పీచమణచునీయ స్త్రిమున్



బూచిరాయడా! ఘోంకరించెదే
ఘోక్తయయ్యె నీ బలగంబులకును ॥గాచు॥

వీరభద్ర :- ఆగ్నేయాస్త్రమ్ము నిదిగో
ఆ మూలాగ్రమునీ
బలముల గాల్చె నదిగో
భుగుల్ భుగుల్మని - మంటలెగయగా
బొబ్బలి డిర దేవురు హూతాదులు ॥ఆగ్నేయా॥

విష్ణు :- వారుణాస్త్రం మ్మిదిగో
వీరభద్ర జూడుము
పొరువీడె నీ గణములున్
బీరమేలరా పోరునందున
వీం ధర్మముల నేరవేమిరా ॥వారుణా॥

క॥ నారాయణాస్త్రి మిదిగో
ధారుణి ధర్మంబు నిలుపదగినది సుమ్మా
వీరుడవైనన్ నిలుపుము
పారిన నగుబాటు వీరభద్రా! అనిలోన్॥

వీరభద్ర :- గీ॥ హరునకును నేను తనయుడవైతినేని
అరయ పితృవాక్య పాలనా నిరతినేని
నాదు వీరభద్రాస్త్రిమ్ము బోదు వృథగ
చూడు నారాయణాస్త్రి మేయోడె నింక॥
(నారాయణాస్త్రిము వీరభద్రుని మెడకు పూలమాలగామారును)

విష్ణు :- నారాయణాస్త్రిమే వృధాయయ్యెనా? చక్రము వచ్చుచున్నది గాచు
కొనుము.

వీరభద్ర :- గీ॥ వగ్గువైతివి చక్రమ్ము బట్టగలవె
అగ్గలం బౌనెనా యోర్మి యక్కటకట
కర చరణముం రజ్జుతో గట్టివైతు
నీకు దిక్కున్న జెప్పుకో నీరజాక్ష॥
(అని విష్ణువుపై లంఘించి - చేతులు త్రాటితో గట్టును)
ఓ దిక్పాలులారా! వెన్నిచ్చి పారెదరేల?
నిలుడు పందలారా!

సీ॥ పోకునా ముందర పోరాదు దేవేంద్ర
పోయిన పోనిత్తె పూష నిన్న

యెటుబోయె దెటు బోయె దెందుబోయె దవగ్ని
నిలు నిలు నిలువుమో నిధుల రాజ

బంటుతనముగాదు పారకు యమరాజ
పవమాన! యెక్కడ బారె దింక

పందవైతివదేమి? చందురా! మగవాడ
రణమున బారెదే రాజ రాజ

ఆ॥ వీరులైనవారు వెనుకకు బోదురే
మగతనంబు విడువదగునె వరుణ
పోకుడింక - మీరు పోయిన పోకున్న
బోటు సిద్దము మిముబోంట్ల యందు॥

(దిక్పాలుర బట్టి వికలాంగుల జేయును- సూర్యుని దంతములు విరుగదన్నును)

ఓయీ దక్షా!

సీ॥ ఎరిగితే మనములో నీశాను తత్వంబు
నెరిగింతు నిచ్చోట నెరుగకున్న

యికనైక యిచ్చెదే యీశ్వరు భాగమ్ము
వెంగలీ! కొల్వులో పేల్పులెల్ల

యేపాట్లు పడియెనో _ యికనైన చూడరా
యాలింప రాయోరి బేలదక్ష!

పుట్టింటి యాశతో మెట్టిల్లు వీడి నీ
యింటికిని సతియునేగు దెంచ

గీ॥ చేనటి యవమాన బరచియు చీదరించి
తనువు జాలింపజేశిన దగిన ఫలము
నరుకుచుంటి నీ శిరమును కరుణవీడి
దైవమును గూర్చి ప్రార్థింపు దక్ష యింక॥



(దక్షుని శిరము నరుకును _ హాహారావములు - దక్షుని గృహమున ఆటలాడుచున్న విఘ్నేశుని చూచి - హుంకరించి)
ఓరీ విఘ్నరాజా! తిండిపోతా!

గీ॥ తల్లి చనిపోవ కులుకుచు తాత యింట
కుడుము లుండ్రాళ్ళు మెక్కెదే గుజ్జురూప
చింతరవ్వంత లేదేమి చెనటి నీకు
నొక్క తన్నుతో నుండ్రాళ్ళు గ్రక్కగలవు॥
(అని తన్నిన - డొక్క బగుల నుండ్రాళ్ళు గ్రక్కును)
రండు! మహేశాది దిక్పాలులారా! వెండికొండకేగుదము.
మిమ్ముల నా శివున కొప్పగించిన గాని, నా ప్రతిన దీరదు.
రండు ఊ
(సురల నందరను బట్టి యీడ్చుకుపోవును)

## —: షష్టమాంకము :—

దర్వు - ముఖారి - ఆది

వెడలిరి - వెండికొండకు - సురలు
ధాత విష్ణులతో ॥వెడలిరి॥

అ॥ ప॥ గడ గడ వడకుచు - సుడివడు మనముల
నెడ నెడ నడరుచు - వడిగా నడచుచు ॥వెడలి॥

1 దక్షుని యాగధ్వం సాదులతో
క్షతగాత్రుల ప్రాణభిక్ష గైకొన ॥వెడలిరి॥

2 దాక్షాయణి తను త్యాగహేతిని
తుందుడింపతా భీతవదనులై ॥వెడలిరి॥

3 ధరణిలో కుచేలపురమున వెలశిన
రామలింగేశ రామేశు కడకు ॥వెడలిరి॥

వీరభద్ర :- జనకా! నమస్కారము. మీ యానతి నెరవేర్చినాడ చూడుడు-
సీ॥ ఇది సరస్వతి ముక్కు - యిది దక్షుతుండంబు
యదెవహ్ని నాలు కలవ ధరింప
మిదెహవ్యవాహుని యిల్లాలి చనుముక్కు
భాసురంబగుచున్న నాసికంబు

యివే పావకుని చేతులివే దేవతల తలల్
　　నిడుద ముక్కును భర్గు నేత్రములును
యివె పూషుదంతంబులివె దేవగణముల
　　కాళ్ళను చేతులు - కాయములును

అ॥ తెచ్చినాడ సురల నచ్యుత నాదిగా
బట్టి దెచ్చినాడ — బరగనింక
నేమి శేయువాడ - నీ శానయానతి
నీవె నాకు గరుణ - నేర్పడంగ॥

శివ :- కుమారా! వీరభద్రా! నీ పితృవాక్యపాలన
మునకు సంతశించితిని శాంతింపుము -
(బ్రహ్మ - విష్ణు - మహేంద్రులు - శివుని స్తుతించుట)

శా॥ వందే శంభువు మాపతిం - సురగురుం
　　వందే జగత్కారణం

వందే పన్నగ భూషణం - శశిధరం
　　వందేప శూనాంపతిం

వందే సూర్యశశాంక వహ్నినయనం
　　వందే ముకుంద ప్రియం

వందే భక్తజనాశ్రయంచ వరదం
　　వందే శివం - శంకరం

శ్లో॥ జటాకటాః సంభ్రమద్భ్రమన్ని లింపనిర్ఝరీ
విలోల వీచి, వల్లరీ - విరాజమానమూర్ధనీ
ధ్ధగ ధ్ధగ ధ్ధగ జ్వల్ల లాట - పట్టపా. కే
కిశోర చంద్రశేఖరే - రతి ప్రతక్షణం మమ॥

శ్లో ధరా ధరేంద్రవందినీ - విలాస బంధు బంధురా
స్ఫుగ ద్రుగంత సంతతీ ప్రమోద మానమానసే
కృపాకటాక్ష ధోరణీ విదూష తాంఘ్రి పీటభూః
భుజంగరాజ మాలయాని బద్ధ జూట జూటకా
శిరై చిరాయ జాయ తాంచకోర బంధశేఖరే॥

శ్లో॥ జటా భుజంగ పింగళాస్ఫుర త్ఫణామణి ప్రభా
కదంబ కుంకుమ ద్రవప్రలిప్త దిగ్వ భూముఖే



మదాంధ శింధుర స్ఫురత్వగు త్వరీయమేదురే
మనో వినోద మద్భుతం బిభర్తు భూతభర్తరీ॥

బ్రహ్మ :- ఓ మహాదేవా! శంకరా!

క॥ తప్పులు జేశిన వీరల
దప్పులకున్ దగిన భంగి దండించి దయన్
జెప్పుదును నీ క్రమంబున
నిప్పుడు మన్నించుటొప్పు నిభచర్మధరా॥

క॥ ఖండేందు జూట నీచే
ఖండింపగ బడినచోట్లు క్రతు భుక్కులకున్
మండనములు దొడిగిన క్రియ
నొండెండెడ వెలింగి యొప్పుచున్నవి దేవా॥

శివ :- ఓ సురసంఘములారా! వంతయుడుగుడు-

సీ॥ శతమఖా! శ్వశురుండు జామాతవని నీకు
　　మరియాద ఘనముగా జరిపినాడె?
దంత భగ్నమదేమి? తపనా! శ్వశుర గృహ
　　మునకేగ - శ్వాలకుల్ మోదినారె?
చిన్నవోయితివేమి? శీతాంశుడా! చిన్న
　　మరదండ్ర సరసాల మహిమయౌనె?
ఘృతపానమేపాటి? క్రతువున పావకా!
　　భృగుమహర్షి! శ్మశ్రు విగతమేమి?

గీ॥ స్వస్త మానసుల్ గండుయో సరసి జోద్భ
వా! మహేంద్రాదీ దిక్పాలవర్యులార!
చిన్నతనమున నొప్పించె నిన్ను - వీర
భద్రునెలమి మన్నింపుమో పద్మనాభ॥
విలింపులారా! వెరువకుడు మీమీ స్వస్వరూపముల గై
కొనుడు - సన్నిపాత జ్వరములారా! మీరింక తొలగిపొండు.
నందీశ్వరా! దక్షునకు మేష ముఖమునతికింపుము, చిరుతా! యే
కదంతా! కళవళపడియదవేమయ్యా? రా! అంకపీఠమలంకరింతవు-

విఘ్నేశ :- నాన్న! తమ్ముడు వీరభద్రుడు డొక్కలో తన్నినాడు. కడుపు
నొప్పిగా నున్నది.

శివ :— వీరభద్రా! సోదరునిపైనను వీరత్వము జూపితివా? యీ పన్నగమును గణనాధుని యుదరమునకు జుట్టుము. విఘ్నేశ్వరా. నేటినుండి నీకీ పన్నగము మొలనూలుగా వెలయగలదు.

సంధి :- ఈ ప్రకారంబుగా వీరభద్రునిచే అంగవైకల్య మందినవారికెల్ల స్వ స్వరూపంబుల ప్రసాదింప బ్రహ్మాది దేవతలు సంతుష్టాంత రంగులైరి. అంత సతీవియోగంబున విహ్వల హృదయుండైన మహాదేవునితో వాచస్పతి యిట్లనియె—

బ్రహ్మ :- మహేశా! నాదొక మనవి. యెంతకాలమి ట్లొంటరివై యుందువు? సపత్నీకుడవు గమ్ము.

శివ :- విరించీ! దాక్షాయణిగాక మరెవ్వరిని వివాహమాడను.

బ్రహ్మ :— మహేశా నా మనవి యాలింపుము.

ఉ॥ కన్నుల పండుగా — హిమన
 గాధిపు నింటను - పార్వతీయనన్
క్రొన్ననవిల్తు తూణియన
 కోమల గాత్రియు యవ్వనాంగియై
నిన్నను కంప ప్రేమమున
 నీలగళాయ వివాహమాడ తా
నున్నది పార్వతీ పరిణ
 యుండవువై మమునేలవేశివా॥

మహేశ్వరా! దాక్షాయణియే హిమవంతునకు తనయయై నవ యవ్వనాంగియై పార్వతి యనుపేర నవతరించినది శీఘ్రంబున వివాహమాడుము—

శివ :- అటులనా విరించీ! మీ యిష్టప్రకారమే కానిండు

బ్రహ్మ :- ధన్యోస్మి! యో పర్వతరాజా! రమ్ము నీ తనయయగు పార్వతీ దేవిని మహేశ్వరున కిచ్చి వివాహము జేయుము.

హిమవంతుడు :- ధన్యుడను. మీ యానతి శిరసావహింతును. వాచస్పతీ! పురోహితుడవై కల్యాణమహోత్సవము గావింపుము.

పార్వతీ కల్యాణం ధర్వు - కాంభోజి — మిశ్రచాపు
గౌరి కల్యాణ వైభోగ్యమే
పార్వతి కల్యాణ వైభోగ్యమే ॥గౌరి॥



గిరి రాజసుత వైభోగ్యమె
శ్రీ పరమేశునకు వైభోగ్యమె ॥గౌరి॥
కారుణ్య సాగర వైభోగ్యమె
కాలకంధరునకు వైభోగ్యమె ॥గౌరి॥
శ్రీనటరాజునకు వైభోగ్యమె
శ్రీలాస్యకారిణికి వైభోగ్యమె ॥గౌరి॥
శ్రీకుచేల పురవాసునకు వైభోగ్యమె
శ్రీ బాలాత్రిపురసుందరికి వైభోగ్యమె ॥గౌరి॥

శ్లో॥ కించాన్యత్ సస్యపూర్ణా భవతువ సుమతీ
 నష్ట దుర్భిక్షరోగా
శాంతిర్గో బ్రాహ్మణా నాంభవతు నరపతిః
 పాతు పృధ్వీం సమగ్రామ్॥

మంగళమ్ - బేహాగ్ - తిశ్రచాపు

1 శ్రీ శివశంకర గిరిజాధీశ మంగళం
శిష్ట జనాధార పంచశీర్ష మంగళం ॥శ్రీశివ॥

2 అంధక దనుజో త్తమాంగ హరణ మంగళం
సింధు గంభీర మెరుధీర మంగళం ॥శ్రీశివ॥

3 సచ్చితానంద రూపశర్వ మంగళం
కుచిత జన దమన పాప కుహక మంగళం ॥శ్రీశివ॥

4 సుమన సఘన వంద్యమౌని స్తుత్య మంగళం
సుమనస శరహరణ భక్తసులభ మంగళం ॥శ్రీశివ॥

5 కుటిల దనుజ పటలవన కుఠార మంగళం
నిటలనయన భద్రవట తట నిలయ మంగళం ॥శ్రీశివ॥

6 దనుజ శుష్కవిపిన దావ దహన మంగళం
వనధితూణి భద్రవట నివాస మంగళం ॥శ్రీశివ॥

7 వరద కూచిపూడి పుర నివాస మంగళం
పరమ పురుష భవని చయ విఫాల మంగళం ॥శ్రీశివ॥

(రచన :— భాగవతుల పెదవాసుదేవశాస్త్రిగారు

కాంభోజి ఆది

హారతి గైకొనవే - అచలాత్మజా ॥హారతి॥

అ॥ ప॥ అర్థి జనావని - అంబుజలోచని
ప్రార్ధన జేసెదవే - శుభానని ॥హారతి॥

1 వ్యాఘ్రవాహని బహుళాఘ సంహారిణి
శీఘ్రముగ నన్నేలవే - శిరులివ్వవే ॥హారతి॥

2 శ్రీవేణుగోపాలుని - చెల్లెల నీవని
భావమునను - నమ్మితి - బ్రతిమాలితి ॥హారతి॥

3 దుష్టసంహారిణి - శిష్టరక్షణి - బహు
కష్టములను బాపవే - కరుణింపవే ॥హారతి॥

4 కుచేల పురిరాణి - కోకిలా రవవాణి
నృత్యానుమోదిని - నిత్యకల్యాణి ॥హారతి॥

(రచన :- కుప్పా సుగంధికుంతలాంబ — అనంతవరం)

—: సంపూర్ణము :—

శ్రీ శ్రీ శ్రీ
శ్రీ శ్రీ
శ్రీ



—: సూచిక :—

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | త్రిశ్రజాతికి | — | 3 అక్షరములు | — | త కి ట |
| 2 | చతురశ్రజాతికి | — | 4 ,, | — | కి ట త క |
| 3 | ఖండజాతికి | — | 5 ,, | — | ద ది గి ణ త |
| 4 | మిశ్రజాతికి | — | 7 ,, | — | త క ద ది గి ణ త |
| 5 | సంకీర్ణజాతికి | — | 9 ,, | — | కి ట త క ద ది గి ణ త |

అచ్చులో పెద్దక్షరములున్నచోట త్వరగా అనవలెను-
యీ గుర్తు త్వరగా శబ్ధమనుటకు

——— యీ గుర్తు బాగా త్వరితముగా శబ్దమనుటకు

═══

౨ ఉసిగుర్తు - (అనగా దెబ్బకొట్టి పాట మొదలిడుటకు
అనాగతప్రయోగము=ధృతముమీద పాట యెత్తుకొనుట
అనుధృతకాలము=అక్షరము నడక
ధ్రుతకాలము=రెండు అక్షరముల నడక
లఘుకాలము=నాలు అక్షరముల నడక
గురుకాలము=యెనిమిది అక్షరముల నడక

—: షోడశాంగములు :—

| | | అంగసొజ్ఞ | — | అక్షరములు |
|---|---|---|---|---|
| అనుధృతము | — | u | — | 1 |
| ధ్రుతము | — | o | — | 2 |
| ధ్రుతవిరామము | — | uo | — | 3 |
| లఘువు | — | l | — | 4 |
| లఘువిరామము | — | u l | — | 5 |
| లఘుధ్రుతము | — | o l | — | 6 |
| లఘుధ్రుతవిరామము | — | u o l | — | 7 |
| గురువు | — | s | — | 8 |
| గురువిరామము | — | u s | — | 9 |
| గురుధ్రుతము | — | o s | — | 10 |
| గురుధ్రుతవిరామము | — | u o s | — | 11 |
| ప్లుతము | — | క్ | — | 12 |
| ప్లుతవిరామము | — | u క్ | — | 13 |

| | | | | |
|---|---|---|---|---|
| ప్లుత ద్రుతము | – | ౦ క్ | – | 14 |
| ప్లుత ద్రుతవిరామము | – | u ౦ క్ | – | 15 |
| కాకపాదము | – | + | – | 16 |

త్రిమాత్రకము=ప్లుతము

—: ఏకోత్తర శత తాళ వివరణ :—

1 శ్లో॥ తాళేచ్చ త్పుటజ్ఞేయం గురుద్వంద్వం లఘుప్లుతం
చంచత్పుట తాళమునకు అంగసౌజ్ఞ
S S | క్=32 అక్షరములు - విషమయతి

2 శ్లో॥ గురుర్లఘూ గురుశ్చైవ – భవే చాచపుటాభిదే॥
చాచపుటతాళము S | | S=24 పిపీలికయతి

3 శ్లో॥ పలగాల పశ్చైవ – షట్పితా పుత్రికస్తధా
షట్పితా పుత్రిక తాళము - క్ | S S | క్=48 విషమయతి

4 శ్లో॥ మగరాశ్చ ప్లుతాద్యంతం - సంపద్వేష్టిక సౌజ్ఞకే॥
సంపద్వేషికతాళము క్ S S S క్=48 పిపీలికయతి

5 శ్లో॥ ఉద్ఘట్టోతాళ కర్తవ్యం - మగణశ్చ ప్రకీర్తితః
ఉద్ఘట్టతాళము S S S =24సమయతి

6 శ్లో॥ ఆదితాళే లఘుస్మృతః
ఆదితాళము - |=4 (లఘువు మాత్రము)

7 దర్పణశ్చ ద్రుత ద్వంద్వం గురుశ్చైవ ప్రకీర్తితః
దర్పణతాళము ౦ ౦ S=12 స్రోతోవహాయతి

8 శ్లో॥ అష్టకృద్వస్తు చర్చర్యాం విరామాంతే ద్రుతౌలఘుః
చర్చరీతాళము ౦ ౦ | u - ౦ ౦ | u - ౦ ౦ | u - ౦ ౦ | u –
౦ ౦ | u - ౦ ౦ | u - ౦ ౦ | u - ౦ ౦ | u =72

9 శ్లో॥ శింహలీలే విధాతవ్యం – లఘ్వాద్యంత ద్రుతత్రయం
శింహలీలతాళము | ౦ ౦ ౦ |=14

10 శ్లో॥ ద్రుత ద్వంద్వంయ కారశ్చకందర్పో పరికీర్తితః
కందర్పతాళము ౦ ౦ | S S=24

11 శ్లో॥ శింహ విక్రమ తాళేమ్యర్మగనోలపలాగపౌ
శింహ విక్రమతాళము S S S | క్ | S క్ క్=76



12 శ్రీరంగసౌజ్ఞ కేతాళే సగణోలఘు ప్లుతోమతః
శ్రీరంగతాళము – | | S | క్=32

13 రతిలీలే విధాతవ్యంలఘు ద్వంద్వం గురుద్వయం
రతిలీలతాళము | | S S=24

14 చత్వారోరంగ తాళశ్చద్రుతౌ గురురతః పరం
రంగతాళము ౦ ౦ ౦ ౦ S=16

15 పరిక్రమే లఘుద్వంద్వం యగణస్తద నంతరం
పరిక్రమతాళము | | | S S=28

1 ప్రత్యంగ తాళకర్తవ్యం మగణశ్చ లఘుద్వయం
ప్రత్యంగతాళము S S S | |=32

17 లచతుష్కం విరామాంతం గజలీలే ప్రకీర్తితః
గజలీలతాళము=| | | | u=17

18 లఘుర్గురు ప్లుతశ్చైవత్రి భిన్నో పరికీర్తితః
త్రిభిన్నతాళము | S క్=24

19 వీరవిక్రమతాళేతుల ద్రుతౌచ గురుస్తథా
వీరవిక్రమతాళము | ౦ ౦ S=16

20 సవిరామం లఘుద్వంద్వం కాళస్యాహంస లీలకే
హంసలీలతాళము u | |=9

21 వర్ణభిన్నాభి ధేతాళే ద్రుత ద్వంద్వంలఘుర్గుః
వర్ణభిన్నతాళము ౦ ౦ | S=16

22 రాజచూడామణీతాళే – ద్రుతౌనశ్చ ద్రుతౌ లగౌ
రాజచూడామణితాళము ౦ ౦ | | | ౦ ౦ | S S=40

23 రంగద్యోతన తాళేతు మగణాల ప్లుతోమతః
రంగద్యోతనతాళము S S S | క్=40

24 గపౌద్రుతౌ గతౌ పశ్చరాజ తాళే ప్రకీర్తితః
రాజతాళము - S క్ క్ ౦ ౦ S | | క్=64

25 ద్వాతాపోగల పశ్చైవ శింహవిక్రీడి తేలపౌ
శింహవిక్రీడితతాళము | | క్ S | క్ | క్ క్=72

26 పేద్రుతౌ ద్రుతౌచవన మాలీని గస్తథా
వనమాలితాళము ○ ○ ○ ○ | | ○ ○ S=28

27 గురుర్లఘూద్రుతౌ గశ్చ వర్ణేశ్యా చతురశ్రకే
చతురశ్రవర్ణతాళము S | | ○ ○ S=28

28 లఘుద్రుతౌ లఘూగశ్చ త్రిశ్రవర్ణే ప్రకీర్తితః
త్రిశ్రవర్ణతాళము | ○ ○ | S=20

29 ప్రపతి తూర్యే విరామాంతౌ మిశ్రాఖ్యే ద్వాదశద్రుతాః
మిశ్రతాళము ○ ○ ○ ○ ○ ○ ○ ○ ○ ○ ○ ○ u=25

30 రంగ ప్రదీపతాళంచ తగణోల ప్లుతం భవేత్
రంగదీపతాళము S S | | క్=36

31 లప్లుతంచాద్రుతౌ దీర్ఘో హంసనాదో నిరూపితః
హంసనాదతాళము | క్ ○ ○ S=28

32 జగణోలా గురుశ్చైవ శింహనాదే ప్రకీర్తితః
శింహనాదతాళము | S | =28

33 తాళేస్యాన్మల్లికామోదే లద్వయఖా చతుష్టయం
మల్లికామోదతాళము | | ○ ○ ○ ○=16

34 లఘుద్రుత చతుష్కంం లౌస్యాంతాంశ రభలీలకే
శరభలీలతాళము | ○ ○ ○ ○ | |=20

35 తగణోలా ప్లుతం కార్యంరంగా భరణ సంజ్ఞికే
రంగాభరణతాళము S S | | క్=36

36 తురంగలీల తాళేస్యాద్రుత ద్వంద్వం లఘుస్తథా
తురంగలీలతాళము ○ ○ |=8

37 తపోలో గాద్రుతౌ గౌలఫల పాగశ్చల ద్వయం
నిశ్శబ్దల చతుష్కంచ తాళేస్యాత్సింహ నందనం
శింహనందనతాళము S S | క్ | S ○ ○ S S | క్ | క్ S | |=
112



38 రగణోలో గురుశ్చైవ జయశ్రీ పరికీర్తితః
జయశ్రీతాళము S | S | S=32

39 భవేయుర్వి జయానందేల ద్వయంగు రవస్త్రయం
విజయనందనతాళము | | S S S=32

40 లోద్రుతౌ ప్రతితాళే చతాళ జ్ఞానవినోదినః
ప్రతితాళము | ○ ○=8

41 మకరందేద్రుత ద్వంద్వం లఘుత్రయమతో గురుః
మకరందతాళము ○ ○ | | | S=24

42 లఘుద్రుతౌగలౌ పశ్చకీర్తితాళే ప్రకీర్తితః
కీర్తితాళము | ○ ○ S | | క్=35

43 పుంగోగశ్చతాళే విజయసంజ్ఞికే
విజయతాళము క్ S క్ S=40

44 సగణద్వితయం తత్రతాళేతి జయమంగళః
జయమంగళతాళము | | S | | S=32

45 లఘుర్వక్రోద్రుతౌ తాళేరాజ్య విద్యాధరాభిదే
రాజ విద్యాధరతాళము | S ○ ○=16

46 సకారేన్మత్య తాళస్య కల్పితంల చతుష్టయం
మత్యతాళము - | | S | | | |=32

47 భకారతో గురుద్వంద్వం నిశ్శబ్ద మదనాభవేత్
నిశ్శబ్దతాళము S | | S S=32

48 జగణోలోద్రుతౌ పశ్చజయతాళే ప్రకీర్తితః
జయతాళము | S | | ○ ○ క్=36

49 ద్రుతద్వంద్వం లఘుద్వంద్వం భవేతాళేకుడుక్కకే
కుడుక్కతాళము ○ ○ | |=12

50 లఘుద్వంద్వం విరామాంతం తాళేనిస్సారుగాభిదే
నిస్సారుకతాళము | | u=9

51 ద్రుతద్వంద్వం విరామాంతం క్రీడతాళా ప్రకీర్తితః
క్రీడతాళము ○ ○ u=5

52 త్రిభంగాఖ్యస్య తాళస్య జగణస్త గురుస్తథా
త్రిభంగితాళము । S । S=24

53 కోకిలక్రియ తాళస్స్యాద్గురులశ్చా ప్లుతస్తథా
కోకిలప్రియతాళము S । ౹ౕ=24

54 శ్రీకీర్తి సంజ్ఞికేతాళే గురుద్వంద్వం లఘుద్వయం
శ్రీకీర్తితాళము S S । ।=24

55 ముద్రికేతాళ సౌజ్ఞశ్చ గురుర్లఘౌని శబ్దకః
ముద్రికతాళము S । ।+=32

56 చత్వారో బిందవోగుర్వా ఆద్యంతా బిందుమాలిని
బిందుమాలినితాళము S ० ० ० ० S=24

57 సమతాళే లఘుద్వంద్వం విరామాంతం ద్రుతద్వయం
సమతాళము । । ० ० u=13

58 లఘౌద్రుతౌ ప్లుతశ్చైవ తాళేశ్యాం నందనాభిధే
నందనతాళము । । ० ० ౹ౕ=24

59 మఠికాయాం నిధాతవ్యా గురుబిందు ప్లుతః క్రమాత్
మఠికాతాళము S ० ౹ౕ=22

60 లఘుప్లుత సకారశ్చతాళేచా భంగలీలకే
అభంగలీలతాళము । ౹ౕ । । S=32

61 దురీక్షణేలఘు ద్వంద్వం గురురేకః ప్రకీర్తితః
దురీక్షణతాళము । । S=16

62 వేదద్రుత విరామాంతం ద్వివారం విషమేమతః
విషమతాళము ० ० ० ० u ० ० ० ० u=18

63 ఢంకికార గణేనస్యాత్కేషాంచి చ్చైవయోజనా
ఢంకితాళము S । S=20

64 నందితాళె సముద్దిష్ట లఘుర్బిందు లఘుర్గుః
నందితాళము । ० । S=18

65 ఏకేనైన ద్రుతే నశ్చ ఏకతాళేన సంజ్ఞకః
ఏకతాళము ०=2



66 లఘుద్వంద్వం గురుద్వంద్వం కందుకః పరికీర్తితః
కందుకతాళము । । S S=24

67 ఏకో లఘుగురుద్వంద్వం కంకాళే విషమేభవేత్
విషమ కంకాళతాళము । S S=20

68 లద్వయం బిందు యుగ్మంచ గురుశ్చైవాభినందనే
అభినందనతాళము । । ० ० S=20

69 నగణశ్చ లఘుశ్చైవ విరామాంత్య ద్రుతత్వయం
మల్లతాళ మిత్యేవం భరతజ్ఞ్యో ప్రయుజ్యతే
మల్లతాళము । । । ० ० u=2

70 చతుఃస్తాళేగురుః పూర్వంతతో బిందుత్రయం భవేత్
చతుస్తాళము S ० ० ०=14

71 అభంగతాళ కర్తవ్యం లఘోరంత త్రిమాత్రకం
అభంగతాళము । ౹ౕ=16

72 విరామాంతం లఘుద్వంద్వం డోంబిలీ పరికీర్తితః
డోంబిలితాళము । । u=9

73 రగణాద్బిందు యుగ్మంచరాజ బెంకోళ యిష్యతె
రాజబెకోళతాళము S । S ० ०=24

74 ద్రుతద్వంద్వం లఘుద్వంద్వం గురుద్వంద్వంచ దీపకే
దీపకతాళము ० ० । । S S=?8

75 ఏకేణ సవిరామేణ లఘునా లఘుశేఖరః
లఘుశేఖరతాళము u ।=5

76 ప్రతాపశేఖరే త్వంగ విరామాంత ద్రుతత్రయం
ప్రతాపశేఖరతాళము ० ० ० u=7

77 గజజంపేచయమళో విరామాంతం ద్రుతద్వయం
గజ్జంపెతాళము S ० ० u=13

78 చతుర్ముఖాభిధే తాళె జగణాంతరం ప్లుతం
చతుర్ముఖతాళము । S । ౹ౕ=28

79 వ్యోమద్వయ విరామాంతం లశ్చజంపాభి ధీయతే
జంపెతాళము ం ం । u=9

80 సగణో భగణో వాపి ప్రతిమర్త్యబుధై స్మృతైః
ప్రతిమర్త్యతాళము । । ऽ ऽ । ।=32

81 తృతీయతాళ విజ్ఞేయం విరామాంత్య ద్రుతత్రయం
తృతీయతాళము ం ం ం u =7

82 వసంతతాళే కర్తవ్యం నగణో మగణ స్తథా
వసంతతాళము । । । ऽ ऽ ऽ=36

83 తాళేలలిత సంజ్ఞశ్చ ద్రుతద్వంద్వం గురుర్లఘుః
లలితతాళము ం ం ऽ ।=16

84 రతితాళే లఘుః కార్య స్తతశ్చైవ గురు స్తథా
రతితాళము । ऽ =12

85 తాళే కరుణయత్యాఖ్యే జ్ఞేయం బిందు చతుష్టిగుం
కరుణతాళము ం ం ం ం=8

86 షట్తాళ సంజ్ఞికే తాళే బిందుషట్కం నిరంతరం
షట్తాళము ం ం ం ం ం ం=12

87 వర్ధనే బిందుయుగళం తతః కార్యో లఘుప్లుతే
వర్ధనతాళము ం ం । క=20

88 వర్ణయత్యాభిధే తాళే లఘుద్వంద్వం ప్లుతద్వయం
వర్ణయతితాళము । । క క=32

89 రాజనారాయణే బిందుద్వితియ్యం జగణోగురుః
రాజనారాయణతాళము ం ం । ऽ । ऽ=28

90 ద్రుతద్వంద్వం ప్లుతశ్చైకో మదనే పరికీర్తితః
మదనతాళము ం ం క=16

91 లఘుద్రుతౌ లఘుర్వక్రం ముకుందే తాళసొంజ్ఞకే
ముకుందతాళము=20

92 గరుడతాళే ద్రుతశ్చైవ విరామాంత్య ద్రుతత్రయం
గరుడతాళము ం ం ం ం u=9



93 శ్రీన దనస్యభగణా ప్లుతయుజ్యతే
శ్రీనందనతాళముऽ । । క=9

94 బిందుర్లఘు ప్లుతశ్చైవలీలతాళే ప్రకీర్తితః
లీలతాళము ం । క=18

95 ిలోకితే లఘుర్వ క్రంశూన్య యుగ్మం ప్లుత స్తతః
విలోకితాళము । ऽ ం ం క=28

96 లలితప్రియ తాళస్య సగణోనంతరం లఘుః
లలితప్రియతాళము । । ऽ ।=20

97 జనకాభిదతాళస్య నయతాశ్చ తతోగురుః
జనకతాళము । । । । ऽ ऽ ऽ ऽ । ऽ=60

98 లక్ష్మితాళమయుజ్యంతె ద్రుతద్వంద్వం లఘుప్లుతం
లక్ష్మితాళము ం ం । క=20

99 లఘుద్వయం విరామాంత్రం లప్లుతోరాగవర్ధనే
రాగవర్ధనతాళము । । u । క=25

100 పార్వతీలోచనే తాళే లౌద్రుతౌ తన భక్రమాత్
పార్వతీలోచనతాళము । । ం ం ऽ ऽ । । । । ऽ । ।=60

101 గగగాలల పశ్చైవగల లాపసమన్వితం
సర్వవిఘ్నోపశాంత్యర్థం తాళే వినాయకాభిధే
వినాయకతాళము ऽ ऽ ऽ । । క ऽ । । క=72

102 చంజత్పుటరతీతాళే, దర్పణే కోకిల ప్రియే
అభంగ ముద్రికేతాళెషడ్తై తే శింహనందిని
శింహనందినితాళము – ऽ ऽ । క – । । ऽ ऽ – ం ం ऽ – ऽ । క
। క – ऽ । ।+=140

## నాట్యద్వాదశాంగములు

భరత శబ్ద ప్రస్తారమునకు సప్త సూత్రములు
తద్ధి - తోనం - కిటతక - దిరిగిణ - ధరికుం - ఝం - హం

## నాట్యద్వాదశాంగములు

శ్లో॥ పీఠికం ప్రధమంతేషాం - ద్వితీయం కౌతమేవచ
తలతీయం కూటమానంచ - చతుర్థం కైయడుస్తధా
పంచమంతురుపుః ప్రోక్తం - షష్టమంకళాసికా
సప్తమం ప్రచురంచైవ - అష్టమం వసరంతధా
నవమం శబ్దకంశ్చైవ - దశమంతు మరాళకం
రుద్రం కడగట్టుశ్చైవ - చాళీయం ద్వాదశంతధా
నాట్యేషు ద్వాదశాంగాని - ప్రయోక్తవ్యానిసూరిభిః

— పీఠికలక్షణము —

శ్లో॥ స్తధాక్షరేణం సంయుక్త - స్తా ధిగి ద్ధిగి - రేవచ
ఆదౌతు సమపాదశ్చ హస్తశ్చతుల దాభిధః
సమం శిరస్సమాదృష్టిః పీఠకంచాభి దీయ్యతే॥

—: కౌతలక్షణము :—

శ్లో॥ పాఠాక్షరేణ సంయుక్తం - దేవతా విషయాత్మకం
నానార్ధ చిత్ర సంయుక్తం - కిత్తాంతం - కౌతముచ్యతే॥

—: కూటమాన లక్షణము :—

శ్లో॥ ధిర్రక్క్కతకం - చాదౌ - ధీ గుణాంగంతు - మధ్యమే
కూటమానమి దంప్రోక్తం - పాఠాక్షర విచక్షణైః

—: కైయడు :—

శ్లో॥ కైయద్వాధిస్తు - తక్కత్తా - ధిక్కత్తా - ధిగతే ధిచ
శిరోభేద సమాయుక్త - దృష్టిస్తానక సంయుతః
నృత్త హస్తానుగామీచ - పాదచార్యస్తుకైయ్యడుః

—: తురుపు :—

శ్లో॥ తత్తా ధిత్తా - తుపూర్వంతు - దందం దింద్యాది మధ్యమే
యే వంపాఠాక్షరం యత్న సనామ్నాతు - తురుపుద్భవేత్



—: కళాసిక :—

శ్లో॥ ఝుంకారాది స్వరైశ్లిష్టం - దీర్ఘకైర్వాక్షరైర్యుతం
ప్రాయేణ దృశ్యతేయత్ర - కీర్తితాసా కళాసికా॥

—: ప్రచుర :—

శ్లో॥ తాహ ఝంతరిత శబ్దశ్చ - కుందరిత మేవచ
యేతశ్శబ్ద సమాయుక్తం - ప్రచురం నామకీర్తితం॥

—: వసర :—

శ్లో॥ ఝంత ద్వయాక్షరాణ్యాదౌ - ధణకుద్ధణ-మధ్యమే
ఇదంతువసరంనామ - ప్రోచ్యతే పూర్వసూరిభిః॥

—: శబ్దము :—

శ్లో॥ యేభిర్వర్ణైస్సమైప్రహస్తైః-శ్శిష్టవాన్ యత్రనిర్మితః
తద్ధంగణాది-శబ్దోంతే- సళబ్దఃపరికీర్తితః

—: మరాళ :—

శ్లో॥ ప్రధమం - దుగ్గ దిగ్గ - స్యాదంతే - ధోంగుడు - ధోంగుడుః
ధీంతకిటధణం - మధ్యేమరాళస్తు ప్రకీర్తితః॥

—: కడకట్టు :—

శ్లో॥ ప్రాయేణ శ్లిష్ట వర్ణశ్చ - దీంద - కాది సమన్వితః
ఆదిమధ్యావసానేషు - తవర్ణోందేచ బంధకః॥

—: చాళీయ :—

శ్లో॥ రేఖానుమాన గాంభీర్యం - తత్రతాళ లయాన్వితం
ఊరోకటి శిరోపాంగం - కోమలం యదిచాలమేత్
అర్ధాచ్చాళీయ కళ్చాధచాళీ హస్తయతోయది॥

—: చారమానము :—

శ్లో॥ స్వరసంశ్లిష్ట సంపూర్ణం - ధాం ధాం - వర్ణకృతోభవేత్
ఆదిమధ్యావసానేషు - చారమానోభి ధీయతె॥

—: నృత్తము :—

శ్లో॥ తాద్ధిమిధిమ్మి — వర్ణంతు — తధిక్కిట మేవచ
నామ్నాతున త్రిమిత్యేవ — ముచ్యతే పూర్వసూరిభిః॥

యతియన ఆయా తాళములయొక్క అంగసొజ్ఞల ఆకారమునుబట్టి (౦ | ꜱ క్ + ꟾ మొదలగునవి) సమయతి యనియు — స్రోతో వహాయతి యనియు — గోపుచ్ఛయతి యనియు — పిపీలికయతి యనియు — మృదంగయతి యనియు — విషమయతి యనియు నామాంతరములు గలది.

—: భరతశాస్త్ర ప్రశ్నోత్తరములు :—

కూచిపూడి కళాసాంప్రదాయ మననేమి?

కంఠముతో పాడుచు — చేతులతో పదముయొక్క భావము — ముద్రలుగా జూపించుచు — కండ్లతో భావమును ప్రదర్శించుచు — పాదములతో లయాన్వితముగా వర్తించుట — కూచిపూడి కళా సాంప్రదాయమనబడును_

భరత మననేమి?

భావ — రాగ — తాళములతో గూడినది భరతమనబడును.

భరతులన నెవరు?

నృత్యము జేయువారిని — భరతులందురు.

త్రౌర్యత్రిక మననేమి?

నృత్తము — గీతము (పాట) వాద్యములను మూటియొక్క సమ్మేళనమును — త్రౌర్యత్రికమందురు.

భరతశాస్త్రకర్తలెందరు?

1 శివుడు 2 పార్వతి 3 బ్రహ్మ 4 విష్ణువు 5 నందికేశ్వరుడు 6 దత్తిలుడు 7 కోహళుడు 8 యాజ్ఞవల్క్యుడు 9 నారదుడు 10 ఆంజనేయుడు 11 విఘ్నేశ్వరుడు 12 సుబ్రహ్మణ్యుడు 13 బృహస్పతి 14 అర్జునుడు 15 రావణుడు 16 ఉషాసుందరి_ అను యీ పదియార్వురు భరతశాస్త్రకర్తలు_



భరతశాస్త్రకర్తలు పదియార్వురు— పదియారు రకములుగా శాస్త్రము రచించిరా?

భరతశాస్త్రమున నొక్కటియే — పదియార్వురు పలువిధములైన వ్యాఖ్యానములతో, మాతృక ననుకరించియే రచించినారు. చతుర్వింశతి (24 రకముల నాట్యములు) నాట్యభేదములుగా సూచించిరని గ్రహింపనగును_

చతుర్వింశతి నాట్యముల బేర్కొనుము?

1 శృంగార నాట్యము 2 గ్రంచ 3 భంగి 4 చిత్రికం 5 చారి 6 చాళీయం 7 మార్గ 8 గ్రుద్ధ నాట్యము 9 హస్తచాళి 10 అంగహార నాట్యము 11 పాదచారి 12 పార్శ్వక్వం 13 ముఖచాళీయము 14 లవణి 15 దేశీయము 16 ఫేరణి 17 లీలా నాట్యము 18 తాండాళకం 19 సంధి 20 ప్రాతనృతం 21 భూచారి 22 ఆవృత్తం 23 విద్యుద్భ్రమర 24 పుష్పాంజలి అను యీ యిరువదినాలుగు నాట్యభేదములు ॥

భృకుంసుడన నెవరు?

స్త్రీ పాత్ర ధరించి, అభినయించు పురుషుని భృకుంసుడందురు.

భారత దేశమునగల నాట్య సాంప్రదాయముల బేర్కొనుము।

ఆంధ్రదేశమున కూచిపూడి సాంప్రదాయమనియు — దక్షిణదేశమున తంజావూరు సాంప్రదాయమనియు— ఉత్తరహిందూస్థానమున— కథక్ సాంప్రదాయమనియు — కేరళకథాకళి సాంప్రదాయమనియు — అస్సాం మణిపురిసాంప్రదాయమనియు — ఒరిస్సా ఒడిశీ సాంప్రదాయమనియు గలవు. యియ్యవి శాస్త్రసమ్మతముగానుండును-

శాస్త్రసమ్మతముగాని నాట్యములెవ్వి?

జాతరలయందు జేయునాట్యము — ఆటవిక నృత్యము — జానపద నృత్యము — గొబ్బి మొదలుగాగలవి.

కుతపవిన్యాస మననేమి?

మృదంగము— వేణువు — వాయులీనము— వీణ— తాంబుర— మొదలు

గాగల వాద్యముల- శ్రుతిజేశి వానివాని స్థానములందుచుట దీనిని ప్రత్యాహారమనికూడా యందురు.

పర్యస్తక మననేమి?

ఒకరి తరువాత మరొకరు వరుసగావచ్చి అభినయించుట.

పిండీబంధ మననేమి?

అందరుగలశి గీతవాద్యముల ననుసరించి, క్రమముతప్పక అభినయించుట (గ్రూపుడాన్సు) కరణాంగ హారాదుల సమూహము పిండీ బంధమనబడును (ఉః- శివుడు కొలువైయుండుట. శివుడు - పార్వతి - వినాయకుడు - కుమారస్వామి - ప్రమధగణము- ఛత్ర చామరములు బట్టువారు - వారి వారి స్థానములందు గూర్చుండుట పిండీబంధమనబడును.

నిర్గీత మననేమి?

వాద్యమును నిర్గీతమందురు.

జర్జర యననేమి?

ఇంద్రధ్వజము- వజ్రాయుధ చిహ్నముగలది (పతాకమనబడును)

కూశిపూడి పతాక చిహ్నమేమి?

చతురశ్రాకారముగల లేతగులాబిరంగు గుడ్డపై-సత్యభామ రత్నాల జడ చిహ్నము గలది పది కణుపులుగల చరకుగడ జండాకఱ్ఱగా నుండవలెను_

కుటిలక మననేమి?

హాస్యగాని చేతికఱ్ఱ (ఇయ్యది పల్లాకిబొంగు ఆకారమున గజము పొడవుగల వంకరకఱ్ఱ_ దీనిని కుటిలకమందురు.)

కరణ మననేమి - వానిని పేర్కొనుము?

అంగవిన్యాస భంగిమయే కరణమనబడును. యివి 108.

1 తలపుష్ప పుటము 2 వర్తితము 3 వలితోరుకము 4 అపవిద్ధము 5 సమనఖము 6 లీనము 7 స్వస్తికరేచితము 8 మండలస్వస్తికము 9 నికుట్టకము 10 అర్ధనికుట్టకము 11 కటిచ్ఛిన్నము 12 అర్ధరేచితము 13 వక్షస్వస్తికము 14 ఉన్మత్తకము 15 స్వస్తికము 16 పృష్ఠ



స్వస్తికము 17 దిక్స్వస్తికము 18 అలాతకము 19 కటీసమము 20 అక్షిప్తరేచితము 21 విక్షిప్తాక్షిప్తము 22 అర్ధస్వస్తికము 23 అంచితము 24 భుజంగత్రాసితము 25 ఊర్ధ్వజానువు 26 నికుంచితము 27 మత్తల్లి 28 అర్ధమత్తల్లి 29 రేచకనికుట్టితము 30 పాదాపవిద్ధకము 31 వలితము 32 ఘూర్ణితము 33 లలితము 34 దండపక్షము 35 భుజంగత్రస్తరేచితము 36 నూపురము 37 వైశాఖరేచితము 38 భ్రమరకము 39 చతురముఖం 40 భుజంగాంచితము 41 దండకరేచితము 42 వృశ్చికకుట్టితము 43 కటిభ్రాంతము 44 లతావృశ్చికము 45 ఛిన్నము 46 వృశ్చికరేచితము 47 వృశ్చికము 48 వ్యంసితము 49 పార్శ్వనికుట్టకము 50 లలాటతిలకము 51 క్రాంతకము 52 కుంచితము 53 చక్రమండలము 54 ఉరోమండలము 55 ఆక్షిప్తము 56 తలవిలాసితము 57 అర్గళము 58 విక్షిప్తము 59 ఆవర్తము 60 డోలాపాదకము 61 వివృత్తము 62 వినివృత్తము 63 పార్శ్వక్రాంతము 64 నిశుంభితము 65 విద్యుద్భ్రాంతము 66 అతిక్రాంతము 67 వివర్తితకము 68 గజక్రీడితకము 69 తలసంస్ఫోటితము 70 గరుడప్లుతకము 71 గండసూచి 72 పరివృత్తము 73 పార్శ్వజానువు 74 గృధ్రావలీనకము 75 సన్నతము 76 సూచి 77 అర్ధసూచి 78 సూచీవిద్ధము 79 అపక్రాంతము 80 మయూరలలితము 81 సర్పితము 82 దండపాదము 83 హరిణప్లుతము 84 ప్రేంఖోలితకము 85 నితంబము 86 స్ఖలితము 87 కరిహస్తము 88 ప్రసర్పితకము 89 సింహవిక్రీడితకము 90 సింహాకర్షితము 91 ఉద్వృత్తము 92 తలసంఘట్టితము 93 ఉపసృతకము 94 జనితము 95 అవహిత్థకము 96 నివేశము 97 ఏలకాక్రీడితము 98 ఊరూద్వృత్తము 99 మదస్ఖలితము 100 విష్ణుక్రాంతము 101 సంభ్రాంతము 102 విష్కంభము 103 ఉద్ఘట్టితము 104 వృషభక్రీడితము 105 లోలితము 106 నాగపసర్పితము 107 శకటాస్యము 108 గంగావతరణములను - నూటయెనిమిది కరణము లనబడును.

అంగహారము లనగా నేమి? వాని సంఖ్య వివరింపుము?

అంగవిన్యాసముతో కూడిన భంగిమలను వరుసగా నర్తించునపుడు పాటకు సంబంధించిన భావమును భంగిమలుగా జూపించుట అంగహారమందురు - యియ్యవి 32

1 స్థిరహస్తము 2 పర్యస్తకము 3 సూచీవిద్ధము 4 అపవిద్ధము 5 ఆక్షిప్తకము 6 ఉద్ఘట్టితము 7 విష్కంభము 8 అపరాజితము 9 విష్కంభాపసృతము 10 మత్తాక్రీడ 11 స్వస్తికరేచితము 12 పార్శ్వస్వస్తికము 13 వృశ్చికాపసృతము 14 భ్రమరము 15 మత్తస్ఖలితము 16 మదవిలశితము 17 గతిమండలకము 18 పరిచ్ఛిన్నము 19 పరివృత్తరేచితము 20 వైశాఖరేచితము 21 పరావృత్తము 22 అలాతకము 23 పార్శ్వచ్ఛేదము 24 విద్యుద్భ్రాంతము 25 ఉద్వృత్తకము 26 ఆలీఢము 27 రేచితము 28 అచ్ఛురితము 29 ఆక్షిప్తరేచితము 30 సంభ్రాంతము 31 అపసర్పితము 32 అర్ధనికుట్టకము - లను ముప్పదిరెండు అంగహారములందురు.

కూచిపూడి కళకు నియమ సాంప్రదాయము లెవ్వి?

ఎచ్చట హస్తము జూపబడుచున్నదో - అచ్చట దృష్టినుంచవలెను - హస్తము ననుసరించి పాదవిన్యాసముకూడా యేకమార్గమున నుండవలెను.

గానము-వాద్యము-అభినయము-రసములకు మాతృకలెవ్వి?

ఋగ్వేదమునుండి వాద్యము బుట్టెను
యజుర్వేదమునుండి అభినయము బుట్టెను.
సామవేదమునుండి గానము బుట్టెను.
అధర్వణవేదమునుండి రసము బుట్టెను.

అభినయము లెన్ని విధములు?

1 ఆంగికము 2 వాచికము 3 ఆహార్య 4 సాత్వికములని నాలుగు విధములు.



అంగాభినయ మనగానేమి?

కాళ్ళు చేతులు మొదలగువానితో నర్తించుట అంగాభినయమందురు.

వాచికాభినయ మనగానేమి?

మాటలతో రసానుకూలముగా ప్రదర్శించుట - వాచికాభినయమందురు-

ఆహార్యాభినయ మనగానేమి

పాత్రోచితమగు వస్త్రాభరణముల నలంకరించుకొనుట. (వేషము వేసికొనుట) ఆహార్యాభినయ మందురు.

సాత్వికాభినయ మనగానేమి?

హావభావములతో లాలిత్యముగా నభినయించుట సాత్వికాభినయమనబడును.

నాట్యమనగా నేమి?

నాటకమునందు పూర్వకథతో కూడినది నాట్యమనబడును. (Drama)

నృత్తమనగా నేమి?

రసభావములకు ప్రాధాన్యము లేక లయానుగుణ్యముగా నర్తించుట- నృత్తమందురు.

నృత్యమనగా నేమి?

తాళ లయానుగుణ్యమై రసభావములతో గూడియున్నది నృత్యమందురు.

లాస్యమనగా నేమి?

అభినయించునపుడు పాటయొక్క గతి ననుకరించి, తగు రీతిగా మృదువుగా నర్తించుట లాస్యమందురు.

తాండవ మనగానేమి?

ఉద్ధతముగా నర్తించుచు అభినయించుట తాండవమనబడును-

(అభినయదర్పణ ప్రచురణకర్త - లాస్యమన కూర్చుండి యభినయించుట — తాండవమనగా నిలుచుండి - అభినయించుట యని ప్రచురించినారు. శ్లో॥ సుకుమారం తుతల్లాస్య ముద్ధ్రాంతం తాండవం విదుః యీ శ్లోకమునందు పదవిన్యాసము చేయ కూడదని సూచించి యుండలేదు. నాట్య — నృత్త నృత్యములు మూడును. లాస్యమనియు, తాండవమనియు రెండు విధముగా విభజింపబడినవని తెల్పినాడు. లాస్యతాండవములకు మాత్రుక — నాట్య - నృత్త - నృత్యములుగాన — తాండవమనగా యాడుట యను నర్థము సూచించుచున్నది గాన - లాస్యము చేయునపుడు - తగురీతి మృదువుగా పదవిన్యాసము చేయవలయుననియు. తాండవము జేయునపుడు, ఉద్ధతముగా పదవిన్యాసము లాలిత్యముగా చేయవలయుననియు నందికేశుని అభిమతమని గాననగును)

నాట్య నృత్యములు చేయదగిన సమయములెవ్వి?

వివాహాది శుభకార్యములందును - విద్వాంసులకు సన్మానము జేయునపుడు — దేవుని ఉత్సవములందు చేయదగినది.

నృత్యమును జేయరాని సమయ మెద్ది?

శ్రాద్దాది అపరకర్మలు జేయు సమయములందు- నృత్యమును జేయరాదు- సిద్దేంద్రుడు - క్షేత్రయ్య - జయదేవ - త్యాగరాజు మొదలగు వాగ్గేయకారుల వర్ధంతి సమయములందు వారి వారి రచనలను మాత్రమే స్మృత్యర్థముగా నర్తించుట - గానము జేయుట - ధర్మము.

నర్తించునపుడు కాలికి గజ్జెలెన్ని యుండవలెను?

కుడికాలికి వందగజ్జెలు - యడమకాలికి రెండువందల గజ్జలు - పొగడపూవు ఆకారము గలవి యుండవలెను. యీ గజ్జలను నల్ల దారము పేని ముడివేయవలయును. గజ్జలు - రాగివిగాని — కంచువుగాని యుండవలెను. వెండివియైనను యుండవచ్చును - బంగారువి పనికిరావు.

పాత్ర బహిఃప్రాణము లెవ్వి?

1 మృదంగము 2 తాళము 3 పిల్లనగ్రోవి 4 వంతపాట 5 తంబురా 6 వీణ 7 గజ్జలు పాత్రబహిఃప్రాణములు.



పాత్ర అంతఃప్రాణము లెవ్వి?

1 వడి 2 నిలుకడ 3 సమత్వము 4 చపలత్వము 5 చూపు 6 శ్రమలేకుండుట 7 బుద్ది 8 శ్రద్ధ 9 మంచిమాట 10 పాట యీ పది పాత్ర అంతఃప్రాణములు.

నీచనాట్య మననేమి?

నటించెడుపాత్ర మొదట యిష్టదేవతా ప్రార్దనజేయకయు నాట్యము- శృతి — లయభావములకు దూరమై చిత్తానుసారి చేయునది నీచ నాట్య మనబడును.

నీచనాట్య దర్శన ఫలమేమి?

నాట్య వర్జితపాత్రచే చేయబడిన నాట్యము - అంగసౌష్టవమునకు సరిగాని పాత్రను ధరించి క్రమగతిలేక, తోచిన రీతి నర్తించు పాత్రను జూచినవారు పుత్రహీనులగుదురు. మరియు పశువులై జన్మింతురు.

శిరోభేదము లెన్ని?

1 సమము 2 ఉద్వాహితము 3 అధోముఖము 4 ఆలోలితము 5 ధుతము 6 కంపితము 7 పరావృత్తము 8 ఉత్క్షిప్తము 9 పరివాహితము అనునవి తొమ్మిది విధములు శిరోభేదములు

దృష్టిభేదము లెన్ని?

1 సమము 2 ఆలోకితము 3 సాచి 4 ప్రలోకితము 5 నిమీలితము 6 ఉల్లోకితము 7 అనువృత్తము 8 అవలోకితములను యెనిమిది దృష్టిభేదము లనబడును.

భ్రూభేదము లెన్ని?

1 సహజ 2 పతిత 3 ఉత్క్షిప్త 4 చతుర 5 రోచిత 6 కుంచిత యీ ఆరున్ను భ్రూభేదములనబడును.

గ్రీవాభేదము లెన్ని?

1 సుందరి 2 తిరశ్చిన 3 పరివర్తిక 4 ప్రకంపితయీ నాల్గు గ్రీవా భేదములు

ద్వాదశ హస్త ప్రాణలక్షణముల బేర్కొనుము!

1 ప్రసారణము 2 కుంచితము 3 రేచితము 4 పుంఖిత ము 5 అప వేష్టితము 6 ప్రేరితము 7 ఉద్వేష్టితము 8 వ్యావృత్తి 9 పరివృత్తి 10 సంకేతము 11 చిహ్నము 12 పదార్ధటీకలను పన్నెండు ద్వాదశ హస్త ప్రాణలక్షణము లందురు.

చారి యననేమి?

శృంగారాభినయము చారియనబడును- ఒక పాదముతో భంగిమగాని నర్తించునపుడు ఏకపాద ప్రచారము చారియందురు-

మహాచారి యననేమి?

రౌద్రాభినయము మహాచారి యనబడును.

భౌమీచారీలన నెవ్వి?

1 నమపాదచారి 2 స్తితావర్తాచారి 3 శకటాశ్యాచారి 4 అధ్వర్తితా చారి 5 చాషగతిచారి 6 విచ్యవాచారి 7 ఏడాక్రీడితాచారి 8 బద్ధా చారి 9ఊరూద్వృత్తాచారి 10 అడ్డితచారి 11 ఉత్స్పందితాచారి 12 జనితాచారి 13 శ్యందితాచిచారి 14 అపశ్యందితాచారి 15 సమోత్సరితమత్తల్లీచారి- యను పదియారు భౌమీచారీలనబడును.

ఆకాశచారీ లననెవ్వి?

నడుమునకు పైభాగముయొక్కయు - చేతులు పైకెత్తి భంగిమగా చూపుట మొదలగునవి ఆకాశచారి యందురు.

భౌమిచారి యననేమి?

పాదము మోకాలివరకు యెతుట - సూచీమార్గముగాను- కుంచిత మార్ధముగాను విన్యాసముజేయుట - భౌమీచారీ లనబడును.

అసంయుత హస్తములను బేర్కొనుము?

1 పతాకము 2 త్రిపతాకము 3 అర్ధపతాకము 4 కర్తరీముఖము 5 మయూరము 6 అర్ధచంద్రము 7 అరాళము 8 శుకతుండకము 9 ముష్టి 10 శిఖర 11 కపిద్ధము 12 కటకాముఖము 13 సూచి 14 చంద్రకళ 15 పద్మకోశము 16 సర్పశీర్షము 17 మృగశీర్షము



18 శింహాముఖము 19 లాంగూలము 20 సోలపద్మము 21 చతురము 22 భ్రమరము 23 హంసాస్యము 24 హంసపక్షము 25 సందంశము 26 ముకుళము 27 తామ్రచూడము 28 త్రిశూలము- యీ యిరువది యెనిమిది అసంయుత హస్తములనబడును.

సంయుత హస్తములను బేర్కొనుము?

1 అంజలి 2 కపోతము 3 కర్కటము 4 స్వస్తికము 5 డోల 7 పుష్పపుటము 7 ఉత్సంగము 8 శివలింగము 9 కటకావర్ధనము 10 కర్తరీస్వస్తికము 11 శకటము 12 శంఖము 13 చక్రము 14 సంపుటము 15 పాశము 16 కీలకము 17 మచ్చము 18 కూర్మము 9 వరాహము 20 గరుడము 21 నాగబంధము 22 ఖట్వ 23 భేరుండము 24 అవహిద్ధహ- యీ యిరువదినాల్గు సంయుతహస్తము లనబడును.

సంయుత మననేమి? అసంయుతమననేమి?

సంయుతమనగా రెండు అరచేతులను కలిసి ముద్రలు జూపించుట ఒక చేయి మరొక చేతికి తాకకుండా విడివిడిగా - హస్తములతో ముద్రలు జూపుట అసంయుత మనబడును.

రసము లెన్ని?

1 శృంగారము 2 హాస్యము 3 కరుణ 4 రౌద్రము 5 వీరము 6 భయానకము 7 భీభత్సము 8 అద్భుతము 9 శాంతములను తొమ్మిది - రసము లనబడును-

మిత్రరసము లెవ్వి?

శృంగారమునకు=హాస్యము మిత్రము
రౌద్రమునకు=కరుణమిత్రము
వీరమునకు=అద్భుతము మిత్రము
భీభత్సమునకు=భయానకము మిత్రము

శత్రురసము లెవ్వి?

శృంగారమునకు=భీభత్సము శత్రువు
వీరమునకు=భయానకము శత్రువు

రౌద్రమునకు=అద్భుతము శత్రువు
హాశ్యమునకు=కరుణశత్రువు

భావ మననేమి?

మనస్సున నుండు దృఢనిశ్చయము కనులద్వారా ప్రస్ఫుటము జేయుట.

హావ మననేమి?

మనస్సుననుండు నిశ్చయము కనులద్వారా సౌజ్ఞారూపమున దెల్పుట

హేల యననేమి?

హృద్గతమైన భావము - కనులద్వారా సౌజ్ఞరూపమునను - చేతుల తోను దెల్పుట

అనుభావ మననేమి?

ఇతరులు దెల్పిన విషయము ననుసరించి - తానుగూడా ఆ భావమును కనులద్వారా తెల్పుట

వ్యభిచారిభావ మననేమి?

ఒక భావమును పలురీతులైన భావములతో నుచ్చరించు ధ్వని ననుకరించుచు కనులనుండి యుద్భవించు తేజస్సు రూపమునను కలుగు భావము వ్యభిచారిభావ మనబడును.

వ్యభిచారి భావము లెవ్వి?

1 నిర్వేదము 2 గ్లాని 3 శంక 4 అసూయ 5 మదము 6 శ్రమము 7 ఆలస్యము 8 దైన్యము 9 చింత 10 మోహము 11 ధృతి 12 స్మృతి 13 వ్రీడ 14 చపలత 15 హర్షము 16 ఆవేగము 17 జడత 18 గర్వము 19 విషాదము 20 ఔత్సుక్యము 21 నిద్ర 22 అపస్మారము 23 సుప్తి 24 విబోధము 25 అమర్షము 26 అవహిద్థ 27 ఉగ్రత 28 మతి 29 వ్యాధి 30 ఉన్మాదము 3 మరణము 32 త్రాసము 33 వితర్కము- లను ముప్పదిమూడు వ్యభిచారి భావము ననబడును-



సంచారీ భావము లనవెవ్వి?

వ్యభిచారి భావములనే సంచారి భావము లందురు.

చిత్తజాను భావములెవ్వి?

1 భావము 2 హావము 3 హేల 4 శోభ 5 కాంతి 6 దీప్తి 7 ప్రాగల్భ్యము 8 మాధుర్యము 9 ధైర్యము 0 ఔదార్యము- లను పది చిత్తజానుభావములు

గాత్రజాను భావములెవ్వి?

1 లీల 2 విలాసము 3 విచ్ఛిత్తి 4 విభ్రమము 5 కిలికించితము 6 మోట్టాయితము 7 కుట్టమితము 8 బిబ్బోకము 9 లలితము 1౦ విహృతము- లను పది గాత్రజానుభావములు.

వాగారంభాను భావములెవ్వి?

1 ఆలాపము 2 విలాపము 3 సల్లాపము 4 ప్రలాపము 5 అనులాపము 6 అపలాపము 7 సందేశము 8 అతిదేశము 9 నిర్దేశము 10 అపదేశము 11 వ్యపదేశము 2 ఉపదేశము- లను పన్నెండు వాగారంభాను భావము లనబడును

స్థాయి యననేమి?

ఒక రసము పలురకములైన సంచారులచే(వ్యభిచారి భావములచే) కలయిక నొందినను - ఆ రసముయొక్క రూపము చెడకుండు నటుల అభినయించుట స్థాయి యనబడును.

స్థాయీ భావములెవ్వి?

1 రతి 2 ఉత్సాహము 3 శోకము 4 విస్మయము 5 హాసము 6 భయము 7 జుగుప్స 8 క్రోధము- లను యెనిమిది స్థాయీభావము లనబడును.

స్మితము లెన్ని విధములు? (నవ్వు)

1 స్మితము 2 హసితము 3 విహసితము 4 ఉపహసితము 5 అపహసితము 6 అతిహసితము- లని ఆరువిధములుగా నవ్వుటలు గలవు-

ఆలంబన మననేమి?

తాము నిశ్చయించుకొనిన కార్యమునకు నామాంతరమిడు నాయికా నాయకులు-

ఉద్దీపన మననేమి?

నాయకీ నాయకుల రూపయవ్వనములు- వారి హావభావములు- వారి అలంకారములు - చంద్రోదయము - మలయ మారుతము- కోయిలలు - చిలుకలు - తుమ్మెద ఝూంకారములు - మొదలుగా గల సమయస్ఫూర్తి ఉద్దీపన మనబడును-

నాయిక లెన్నివిధములు?

1 స్వీయ 2 పరకీయ 3 సామాన్యలను వారు ముగ్గురు

స్వీయ యను నాయిక యెట్టిది?

ఒకనినే వివాహమాడి- వానినే ప్రేమించి- దైవముగా పూజించునది స్వీయ యనబడును-

పరకీయ యన నెట్టిది?

పరపురుషునందు అనురాగము గల్గియు తన భావము నెరుకబడనీక పంచరించునది పరకీయ యనబడును-

సామాన్యయన నెట్టిది?

ద్రవ్యమే ప్రధానమై - సకల పురుషులయందు ప్రేమాతిశయము నెరపునది సామాన్య యనబడును- గణిక

అష్టవిధనాయికలను తెల్పుము!

1 ప్రోషితభర్తృక 2 ఖండిత 3 కలహాంతరిత 4 విప్రలబ్ధ 5 విరహోత్కంఠిత 6 వాససజ్జిక 7 స్వాధీనపతిక 8 అభిసారికలను వారు అష్టవిధనాయికలు

ప్రోషిత భర్తృక స్వభావమెట్టిది?

భర్త దేశాంతరమునకు బోయి యుండ వ్యాకులబడునది. ప్రోషిత భర్తృక యనబడును-



ఖండిత స్వభావమెట్టిది?

పరస్త్రీ లోలుడై ప్రాతఃకాలమున వచ్చిన పతిని జూచికోపించునది ఖండిత

కలహాంతరిత స్వభావమెట్టిది?

పతిని అవమానించి (తూలనాడి) తదుపరి తాను చేశినపనికి పరితపించునది కలహాంతరిత యనబడును.

విప్రలబ్ధ స్వభావ మెట్టిది?

తాము నిర్ణయించుకొనిన ప్రదేశమున పతిని గానక మోసపడి - తన ప్రవర్తనమునకు వగచునది విప్రలబ్ధ యనబడును.

విరహోత్కంఠిత స్వభావమెట్టిది?

తాము నిర్ణయించుకొనిన స్థలమునకు ప్రియుడు నిర్ణీతసమయమైనను రాలేదుగదా యని మదనతాపముచే వ్యాకులబడునది విరహోత్కంఠిత యనబడును-

వాసనజ్జిక స్వభావమేమి?

ప్రియుడు త్వరగా వచ్చుచున్నాడని రతిక్రీడాసక్తయై- శయ్యాగృహము నలంకరించి - అగరు చందనాదు లేర్పరచి- తానలంకరించుకొని- వేగిరపడునది - ద్వారమునందు నిలబడి చూచునది వాసనజ్జిక

స్వాధీనపతిక స్వభావమెట్టిది?

ఎల్లపుడు తన మనోభావ మెరిగి ప్రవర్తించవలెనని పతిని - ఆజ్ఞాపించునది- పతిని దాసునిగా జేసుకొనునది స్వాధీనపతిక

అభిచారిక స్వభావమెట్టిది?

ప్రియుని యిష్టప్రకారము తా ననుసరించుచు,తన యిష్టప్రకారమున కూడా ప్రియుని ననుసరింపజేయునది అభిసారిక యనబడును.

ఉత్కయన నెవ్వరు?

విరహోత్కంఠిత నాయికను-ఉత్క-యనికూడా పిలుతురు.

ప్రవత్స భృతిక స్వభావమెట్టిది?

ప్రియుడు దూరదేశములకు ప్రయాణమగుచుండగా - యడ బాటును తలచుకొని పరితపించునది ప్రవత్స భృతిక యనబడును.

సముగచ్ఛ స్వతిక స్వభావమెట్టిది?

ప్రియుడు తన్నెడబాసి పెక్కు దినములై మరల తిరిగి యింటికి వచ్చుచుండగా జూచి ఆనందాతిశయమగు చేష్టా విలసితమగునది సముగుచ్ఛ స్వతిక యనబడును.

దూతి స్వభావమెట్టిది?

నాయికా - నాయకులకు - సురత వ్యాపార సంధానుకర్త దూతి యనబడు.

దేవదాసీ నాట్యములలో - మీ సాంప్రదాయము. "రంభదా" - "మేనకదా" - "ఊర్వశిదా" యని యడుగు యాచారముగలదు. ఆయా సాంప్రదాయము లెవ్వి?

మేనక సాంప్రదాయము సాముగరడీలతో గూడుకొన్నది. అనగా - కుండపైన - పళ్ళెముపైన - నాట్యము జేయుట చేతులపైన - తలపైన - జలకలశములుంచుకొని నాట్యము జేయుట - పిల్లి మగ్గలు వేయుట - అనగా వెల్లికింతలగావాలి - కనురెప్పతో సూదితీయుట లలాటమున కంటించుకొని రూపాయి మొదలుగా గల నాణ్యముల తీయుట - ఆడుచు పాటయగు సమయములోన ముగ్గులు వేయుట బొమ్మలు గీయుట (చేతితోగాని - కాలిబొటన వ్రేలితోగాని) మొదలగువాని కెక్కువ ప్రాధాన్యముండునది. మేనక సాంప్రదాయము

రంభా సాంప్రదాయము నృత్య - నృత్తములతో గూడి - సమయ స్ఫూర్తిగా నటించుట - పాట నభినయించిన తదుపరి వాద్యకారుల శబ్దవిన్యాసముతో - ఆడుట దీనిని గత్తుయందురు - రంభ మేనక సాంప్రదాయములను భోగపుమేళములలో విశేషముగా ప్రదర్శింతురు -



ఊర్వశి సాంప్రదాయము - నృత్య నృత్తములతో గూడి సమయ స్ఫూర్తిగా నటించుట. సాత్విక ప్రాధాన్యత నిమిడియుండును. యియ్యది కూచిపూడి నృత్య సాంప్రదాయము ననుసరించి యుండును. యీ సాంప్రదాయకులు - కచేరీ సమయము లందు వాగ్గేయకారుల రచనలనే ప్రదర్శింతురు. కోడెగాండ్ర మెప్పులబడయు అసభ్యకరమైన పాటల నాడిపాడరు.

ఉత్తమ నాయకు లెందరు?

1 ధీరోద్ధతుడు 2 ధీరలలితుడు 3 ధీరోదాత్తుడు 4 ధీరప్రశాంత లనువారు ఉత్తమ నాయకులు.

ధీరోద్ధత నాయకు డెట్టివాడు?

రాముడు - కృష్ణుడు - ఇంద్రుడు - కంతుడు - జయంతుడు - వసంతుడు మొదలుగా గల దివ్యులు ధీరోద్ధత నాయకులు -

ధీరలలితు డెట్టివాడు?

నలుడు - విక్రమార్కుడు - హరిశ్చంద్రుడు - ధర్మరాజు - యయాతి - మొదలుగాగల రాజులు ధీరలితులు

ధీరోదాత్త నాయకు డెట్టివాడు?

సేనాపతులు - మంత్రులు - ధీరోదాత్తనాయకులు

ధీరప్రశాంతుడన నెట్టివాడు?

బ్రాహ్మణులు - వణిజులు - ధీరప్రశాంతులు

నాయకు లెందరు?

1 పతి 2 ఉపపతి 3 వైశికులను వారు ముగ్గురు -

పతియన నెట్టివాడు?

శాస్త్ర సమ్మతముగా పరిణయమాడి తాళిగట్టినవాడు పతి యన బడును -

ఉపపతి యన నెట్టివాడు?

తాళి గట్టినవాడుండగా - విడాకు లిచ్చియో - యివ్వకనో తనుకూడా భర్తగా సంచరించువాడు. ఉపపతి యనబడును.

వైశికుడన నెట్టివాడు?

విలాసభోగములకై ధనము వ్యయము జేయుచు, సకల వేశ్యోప భోగుడు వైశికుడనబడును. (జారుడు)

పతియనువానికి నామాంతరముల బేరొ్కనుము!

1 అనుకూలుడు 2 దక్షిణుడు 3 ధ్రుష్టుడు 4 శఠుడని- పతికి నాలుగు నామాంతరములు గలవు-

అనుకూలుడన నెట్టివాడు?

పరస్త్రీని మాత్రుభావమెంచి- పరిణయమాడిన వనితయందే ప్రేమాదరము గలవాడు అనుకూలుడనబడును-

దక్షిణుడన నెట్టివాడు?

సర్వనాయికలందును - సమానమైన ప్రేమాదరములు గలవాడు దక్షిణుడనబడును-

ధ్రుష్టుడన నెట్టివాడు?

తాను తప్పుజేయగా - నాయిక యెంత పరిహాశించినను పోక కల్ల బొల్లి మాటల దెల్పుచు నాయికను వశవర్తినిగా జేసుకొనువాడు ధ్రుష్టుడనబడును-

శఠుడన నెట్టివాడు?

తనను ప్రేమించినచో ఉద్యోగమిప్పింతుననియో - సినిమాతారగా చేతుననియో - సంపన్నురాలినిగా జేతుననియో - సమయోచిత ప్రసంగములచే స్త్రీలను వశవర్తులుగా జేశికొనువాడు శఠుడనబడును-

నాయకునకు నర్మసచివు లెందరు?

1 పీఠమర్దుడు 2 విటుడు 3 చేటుడు 4 విదూషకుడు - అనువారు - గూఢామాత్యులుగా వ్యవహరింతురు.

పీఠమర్దుడన నెట్టివాడు?

తాను జేశిన అపరాధమున - నాయికి వలన హస్త వాక్రృహరణ



ముల ననుభవించియు నాయకిని వశవర్తినిగా జేశికొనువాడు పీఠ మర్దుకనబడును-

విటుడన నెట్టివాడు?

కామశాస్త్ర కళాకోవిదుడు - సమయోచిత కార్యకలాపములు గలవాడు విటుడనబడును-

చేటుడన నెట్టివాడు?

నాయకీ - నాయకుల సంధానకర్త (డాఫర్) చేటుడనబడును.

విదూషకుడన నెట్టివాడు?

ఎల్లప్పుడు - సమయానుకూలముగా పరిహాస వాక్యము లాడువాడు విదూషకుడనబడును- వీనికి శకారుడనునా మాంతరము గలదు-

సంభోగ శృంగార మననేమి?

నాయికా నాయకు లొకరి నొకరు - చూచుకొనుట-ఆలింగనమాదిగా గల కలాపములచే గలుగు ఆనందమయావస్త సంభోగ శృంగార మనబడును-

విప్రలంబ శృంగార మననేమి?

కారణాంతరములచే - కొంత తడవుగాని- కొన్నాళ్ళుగాని నాయికా నాయకులకు గల్గిన యడబాటునందు గల్గిన హృదయవికారము విప్రలంబ శృంగారమందురు-

ప్రవాస విప్రలంబ మననేమి?

నాయికా నాయకులు - చెరియొక పట్టణము నందుండగా తమ పూర్వ సుఖమయావస్త దలచి ప్రలాపించు హృదయ వికారము. ప్రవాస విప్రలంబ మనబడును-

శాప విప్రలంబ మననేమి?

నాయికా నాయకులు - ఒకే గ్రామమున నుండియు - కారణాంతరముల వలనగాని- జ్వర రోగాది- అనారోగ్య కారణముల వలన గాని కలిగిన యడబాటు కారణము వలన గలిగిన చిత్తవికారము శాపవిప్రలంబ మనబడును-

అయోగ విప్రలంబ మననేమి?

నాయకుడు పరదేశమున కేగుచున్నాడని తెలిశికొని, తన భావి స్తితి తలచి పలవించు హృదయ వికారము అయోగ విప్రలంబ మనబడును-

విభ్రమ మననేమి?

ప్రియుడు వచ్చుచున్నాడని తెలసి - తానలంకృతురాలని సంచయించనేమోయను ఉద్వేగముచే - త్వరగా నలంకరించుకొను తలంపున - తల దువ్వుకొనదలంచి - అద్దమును దువ్వెనగా భ్రమించి - తల దువ్వుకొనబోవుట - చందనము బూసుకొనబోయి - నూనెసీసా పట్టుకొనుట రీతిగా - నొకటి చేయబోయి వేరొకటి చేయు హృదయావస్త విభ్రమ మనబడును.

కిలికించిత మననేమి?

ప్రియుడు తాను - ఆనందమయావస్త నుండుతరి సరస సల్లాపముల వలన గలిగిన ఆనందాశ్రువులు - భవిష్యత్తు గాంచి శోక విహ్వలత - కోపము మొదలుగా గలిగిన వానియొక్క హృదయవికారము కిలికించిత మనబడును-

మోట్టాయిత మననేమి?

సుఖానందకరమైన తన కోర్కెలను ప్రియునితో దెల్పుకొనుట మోట్టాయిత మనబడును-

కుట్టమిత మననేమి?

రతికాలమందు - ప్రియుడు ఉపరతుల నొనరింప యిష్టమయ్యు - స్వాధీనతయై దుఃఖితురాలుగా కోపించు నటనావస్త కుట్టమింత మందురు.

(మకుక్కువ చెక్కిలి నొక్కరాకుర — సామి - నొక్కులెక్కడ నాతురా?)

బిబ్బోక మననేమి?

తానందగత్తెనను గర్వమున - ప్రియునందుగాని యితరులయందుగాని కొద్దిపాటి అనాదరణము జూపు హృదయ వికారము బిబ్బోక మనబడును.



(ఇంతి భవిష్యమేమి - అది యెంతటి మానిసి - దాని జూచి నీకెంత బడాయియయ్యె -)

లలిత మననేమి?

అంగవిన్యాసము - భ్రూవిలాసము - దృష్టివిన్యాసము - చతుర భాషణంచే - చూపరులకు మనోజ్ఞముగానుండు హృదయ వికాసము లలిత మనబడును.

విహృత మననేమి?

ఈర్ష్యవలనగాని - కోపము వలనగాని - సిగ్గువలనగాని - ప్రియునకు సమాధానమివ్వక సౌజ్ఞలతో దెల్పు హృదయ వికారము విహృత మనబడును-

దశావస్తలను బేర్కొనుము?

1 చక్షుః ప్రీతి 2 చింత 3 సంకల్పము 4 గుణనుతి క్రియా ద్వేషము 6 తాపము 7 లజ్జాత్యాగము 8 ఉన్మాదము 9 మూర్ఛ 10 మృతి యను నీ పది అవస్తలందురు.

మానలక్షణ మననేమి?

నాయకు డపరాధి యని దెలిశికొనినపుడు గలుగు మనో వికారము "మాన" మనబడును-

ముగ్ధయన నెట్టిది?

అంకురింపబడుచున్న యవ్వనము గలది ముగ్ధయనబడును-

నవోఢయన నెట్టిది?

నూతన రతీ కలాపవయః కాంతనవోఢ యనబడును. రతి యన లజ్జ - భయము గలది-

మధ్యయన నెట్టిది?

లజ్జ - మదనోత్సాహము - సమముగా గలది మధ్యయనబడును.

ప్రౌఢయన నెట్టిది?

రతికేళీ కోవిద ప్రౌఢ యనబడును.

గుప్తయన నెట్టిది.

తాను జేసిన కార్యము దాపనేర్చినది గుప్తయనబడును.

విదగ్ధయన నెట్టిది?

ద్రవ్యార్జనమునగాని తార్పుతమునగాని- సమయోచిత ప్రసంగమున గాని- ప్రియుని రంజింపజేయునది విదగ్ధ యనబడును-

లక్షితయన నెట్టిది?

నాయకుని యున్నత స్తితి తెలసికొని- స్నేహమను నెపమున జార సురతము గలది- లక్షిత యనబడును.

కులటయన నెట్టిది?

జారసమూహము గలది కులట యనబడును.

అనుశయానయన నెట్టిది?

తన కోర్కె ఫలించని కారణమునను తనకు యిష్టము కానిది సంప్రాప్తము కాగా పరితపించునది - అనుశయాన యనబడును?

ముదితయన నెట్టిది?

తన కిష్టమయినది సంప్రాప్తము కాగా సంతోషించునది ముదిత యనబడును_

సాహసికయాన నెట్టిది?

పతిని వంచించి - యిష్టానుసరణి ప్రవర్తించునది సాహసిక యనబడును.

పంచబాణము లననెవ్వి?

1 అరవిందము (తామరపువ్వు) 2 అశోకము (అశోకపువ్వు) 3 చూతము (మామిడాకు) 4 నవమల్లిక (మల్లెపూవు) 4 నిలోత్పలము నల్లకలువపూవు) లను నీ అయిదు పంచబాణములందురు-



అభినయించునపుడు మన్మథ బాణము లెన్ని ప్రయోగింప వలెను?

అభినయించునపుడు మన్మథబాణములను నాల్గుమాత్రమే ప్రయోగించవలయును-

అయిదవబాణము నెందులకు ప్రయోగింపరాదు?

మన్మథబాణము అయిదవదికూడా ప్రయోగించినచో నాయకి మరణించును. గాన ప్రయోగించరాదు-

మన్మథబాణములను ప్రయోగించు నవయవ ప్రదేశములెవ్వి?

1 అరవిందము మర్మస్తలమందునను 2 నీలోత్పలము కనులకును 3 మల్లె అధరమునకును 4 అశోకము వక్షస్తలమందునను 5 చూతము స్తనములయందును ప్రయోగించనగునను నార్యోక్తి గలదు-

నటకు డనుసరించవలశిన ధర్మములెవ్వి?

1 నాట్యధర్మి 2 లోకధర్మి -లను రెంటిని నటకుడు పాటించ వలెను.

నాట్యధర్మి యననేమి?

శాస్త్ర సమ్మతముగా నటించుట- నాట్యధర్మి యనబడును.

లోకధర్మి యననేమి?

నటకుడు నర్తించునపుడు ఆయాదేశ సాంప్రదాయమును కూడా ననుకరించుట లోకధర్మి యనబడును- మరియు నటన జేయునపుడు ముద్రలుగా జూపించకూడని యభినయము నందు. (అనగా- కుసుమాస్త్రి గృహముపై కొసరి చెయ్యి వేయగానే) భావరూపమును లోకధర్మి ననుసరింపనగును-

సాత్వికభావములెన్ని?

1 స్తంభము 2 స్వేదము 3 రోమాంచము 4 స్వరభేదము 5 వేఫదు వైవర్ణ్యము 7 అశ్రువులు 8 ప్రళయములను యెనిమిది సాత్విక భావము లనబడును-

నాట్యమాత్రుకలైన వృత్తులెన్ని?

1 భారతి 2 సాత్వతి 3 కైశికి 4 ఆర్భటి- లను నీ నాల్గువృత్తు లందురు.

భారతీవృత్తి వివరింపుము?

భారతీవృత్తి వాగ్వ్యాపారము ప్రధానముగా గలది. ఋగ్వేదము నుండి బుట్టెను-భీభత్స-కరుణారస జనితమైనది.

సాత్వతీవృత్తి వివరింపుము!

న్యాయముతోను - ఉచిత వ్యాపారములతోను,సంతోషము విచారము లేనిదియునగు మానసవ్యాపారము సాత్వతీవృత్తి యనబడును. యజుర్వేదమునుండి బుట్టి - వీర - అద్భుత రసముల జన్యమయినది.

కైశికీవృత్తి వివరింపుము!

సుకుమారమై వస్త్రమాల్యాదులచే చిత్రమయినదియు గీత నృత్యములు స్త్రీలచేప్రయోగింపబడునదియు కామోపభోగములచే జనించునదియునైన మనోవ్యాపారము కైశికీవృత్తి యనబడును. సామవేదమున బుట్టి హాస్య శృంగార రస జన్యమైనది.

ఆర్భటి- యన వివరింపుము!

ఆర్భటమైన క్రోధావేగాది గుణములును, కపటము, వంచన - మొదలుగా గలవి గలిగి రౌద్రాకారము ప్రస్ఫుటించునది. ఆర్భటి యనబడును. అధర్వణవేదమున బుట్టి, రౌద్రభయానక రస జన్యమైనది

సూత్రధారి యననేమి?

యక్షగానములందు- తన గాన కళాకౌశలమున తాళగతుల జూపి భావ- హావ- హేలాదులచే నటుని ఆడించెడివాడు. ఈతడు నర్తకులకు బహిఃప్రాణము. సంధి వచనముల జెప్పుట సమయానుకూలముగా- హాస్యము జెప్పుట (చతురభాషణ) వీని ధర్మము. కూచిపూడివారి భామాకలాపమందు మాధవిగా పురుషరూపముననే భామకు చెలికత్తెగాను- విదూషకుడుగాను వ్యవహరించును-



మారిషుడన నెవరు?

సూత్రధారికి సహాయకుడుగా- హంగుజేయుటయందు తోడ్పడువాడు. వీనిని వంతపాటకుడనియు సహకార గాయకుడనియందురు.

పాదవిన్యాసక్రమము వివరింపుము?

1 ఉద్ఘట్టిత 2 సమ 3 అగ్రతల 4 అంచిత 5 కుంచిత-లను నీ అయిదు పాదవిన్యాసములు.

ఉద్ఘట్టిత పాదమననేమి?

వ్రేళ్ళపై నిలచి మడమతో భూమిని అదుముచుండుట ఉద్ఘట్టిత పాదమనబడును-

సమపాద మననేమి?

పాదములను భూమియందు, సహజముగానుంచిన సమపాదమందురు-

అగ్రతలసంచర పాదమననేమి?

మడమను పైకెత్తి- కాలివ్రేళ్ళను మరల వంచి- బొటనవ్రేలితో భూమిమీద సాగుట అగ్రతల సంచరపాద మందురు-

అంచితపాద మననేమి?

మడమలను నేలపైయుంచి- పాదమునకు గల వ్రేళ్ళను- పైకెత్తి నడచుట- అంచితపాద మందురు.

కుంచితపాద మననేమి?

మడమను పైకెత్తి- కాలివ్రేళ్ళను బాగుగాను, అరికాలిని కొంచెముగాను- ముడుచుట కుంచిత పాదమనబడును.

పాదమండలక్రమము వివరింపుము!

తిర్యగ్గామి=పాదము అడ్డముగా బట్టుట- —
తిరశ్చీనం=పాదమును నిలువుగా బట్టుట- |
తిర్యంగ్ముఖం=పాదమును యాసగా బట్టుట- /

కూచిపూడికి కళాప్రదానము చేసినదెవరు?

స్వామి సిద్ధేంద్రుడు- కూచిపూడికి కళాభిక్ష నిడినాడు.

**సిద్ధేంద్రుడే కాలమునాటివాడు?**

సిద్ధేంద్రుడు శంకరాచార్యులవారి కాలము నాటివాడు.

**కూచిపూడి అగ్రహార మెటులయినది?**

పదియారవ శతాబ్దమున తానీష తన యేలుబడిని గల మచిలీ పట్నమును బందరుకోటకు వచ్చునపుడు- కూచిపూడి మజిలీలో- కూచిపూడివారి భామాకలాపమును జూచి-కూచిపూడి కళ-ఆ చంద్ర తారార్కముగా విలశిల్లగలందులకు- కూచిపూడిని తానీషా -అగ్రహారముగా దానపట్టా వ్రాశి యిచ్చినాడు-

**యక్షగాన మననేమి?**

పాత్ర ప్రవేశించునపుడు- నృత్యరూపమున- తన బిరుదులు- అలంకారములు చెప్పుకొనుట చేతను- (ఉ॥ రాజు వెడలె సభకు - బలి తనయుడగు) అటులనే నాయికకూడా (ఉ॥ వెడలె బాణుని వర సుత) తన వివరములు చెప్పుకొనుటచేతను, ప్రతి పాత్ర తన వివరమును జెప్పుకొనుచు నటించుటచేతను- నటించెడి పాత్ర వాచికాభినయమునందునను- సమయానుగతిని నర్తించుటచేతను- కథారూపము ఆలంబనమౌట చేతను యక్షగాన మనబడెను. యీ యక్షగానము నందలి రచనలు కావ్యరచనాను కరణములు-

**యక్షగానమను నామమెట్లు గల్గినది?**

త్రౌర్యత్రికములో యే యొక్కటి క్షయముగానిదౌటచేతను. పాడి- ఆడి భావమొసగుటయందు- యక్షులు కడు నేర్పరు లౌటచేతను- దీనిని యక్షులే ప్రథమముగా ఆడి పాడి లోకమున కందించుట చేతను- యక్షగానమను సార్థక నామమాయెను. ఆంధ్రదేశమునగల జక్కులవారలను- యక్షులను నానుడి.

**యక్షగానమునకు సారస్వతాంగములెవ్వి?**

దరువులు- కందార్థములు- ద్విపదలు- సంధివచనములు- ఏలలు- అర్ధచంద్రికలు- గీత- కందపద్యములు- సీసములు- వృత్తములు కూడా అచ్చటచట వాడుచుందురు-

**భరతమహాముని భరతశాస్త్రకర్తయా?**

భరతమహాముని శాస్త్రకర్త గాడు- సూత్రధారి- ప్రయోక్త



**భరతమహాముని శాస్త్రకర్తయని, నాట్యశాస్త్రము- కాశీ ముద్రణ గ్రంథరూపముగా సాక్ష్యమున్నది గదా?**

భరత మహాముని- బ్రహ్మవద్ద నేర్చిన భరతశాస్త్రమును గ్రంథ రూపముగా రచించుటచేతను- శివుడు నృత్త మొక్కటియే చేయుటచే నృత్తమునకు లాస్యము (రస+భావములు కలిపి) జత పరచి నృత్యమనునది నేర్పరచి తన నూట నలుగురు కుమారులకు నేర్పి లోకమునకు సరిక్రొత్తసరళి నందించుటచేతను- భరతశాస్త్ర కర్తగా పేరొందినాడు- భరతశాస్త్రమును పలువురు- సంస్కృతమునను వారి వారి మాతృభాషలందు యెల్లరకు తెలియునటుల విపులీకరించి వ్రాసినారు. అభినవగుప్తుడు భరతశాస్త్రమును సంస్కృతములో వ్యాఖ్యానించినాడు- అటులనే ఆంధ్రములో వేదం వెంకటరామయ్యగారు- జమ్ములమడక మాధవరాయశర్మగారు- పోణంగి శ్రీరామా అప్పారావుగారు మొదలగు వారెందరో వ్యాఖ్యానములతో రచించినారు. వీరలను వ్యాఖ్యాతలనుట సమంజసము అటులనే భరత మహాముని గీర్వాణభాషలో నాట్యశాస్త్రమును విపులీకరించినాడు- వేదవ్యాసమహర్షి నాట్యశాస్త్రమును విపులీకరించి నటుల వినవచ్చుచున్నది.

**భరతశాస్త్రకర్తలగు పదియార్వురిలో- దత్తిలుడు- కోహలుడు- భరతమహాముని పుత్రులా?**

భరతశాస్త్ర కర్తలగు పదియార్వురులోని- దత్తిలుడు కోహలుడు- భరతమహాముని పుత్రులని రూఢి పరుపజాలము. దత్తిలుడు కోహలులయందు గల కళానైపుణ్యతకు చిహ్నముగా కళాప్రేమచే తన పుత్రులలో ఇద్దరికి వారి పేర్లు పెట్టుకొనినటుల గ్రహించనగును-

**వాగ్గేయకారులన నెట్టివారు?**

లక్షణయుక్తముగా గేయముల రచించినవారు- సంగీతశాస్త్రము ననుసరించి వర్ణములు- కృతులు- పదవర్ణములు మొదలుగా గలవి రచించినవారు- యక్షగాన రచయితలు- వాగ్గేయకారులనబడుదురు. త్యాగరాజు- సిద్ధేంద్రుడు- జయదేవుడు- నారాయణతీర్థులవారు- శ్యామశాస్త్రి- క్షేత్రయ్య- మొదలుగా గలవారు వాగ్గేయకారులన బడుదురు.

సాకీ యననేమి?

కీర్తన బాడుచు - మధ్య మధ్యన చరణమును- మాట రీతిగా-రాగ సరళి ననుసరించి అనవలశియుండును. దానిని సాకీయందురు-

:— కూచిపూడి పతాకము :— వివరణ

చతురశ్రాకారము గల లేతగులాబిరంగు గుడ్డ
చరకుగడ (జండాకఱ్ఱ) పది కణుపులు గలది.
(సత్యభామ) జడ పతాకాచిహ్నము
చతురశ్రాకారము=బ్రాహ్మణజాతి
లేతగులాబిరంగు=ఉదయభాస్కరకాంతి
చెరకుగడ=కూచిపూడికళ మధురము
పది కణుపులు-దశమావస్తలు
చెరకుగడకు పైవరుస ఆకులు=సంచారీభావములు
పతాకచిహ్నము=సత్యభామ జడ
పెద్దజడ=పైవరుస ఆదిశేషుని ఫణి-చంద్రవంక - నూటయెనిమిది జడబిళ్ళలు. తొమ్మిది పిల్లకొప్పెలు.
చిన్నజడ=పైవరుస ఫణి- చంద్రకళ-యిరువదియేడు జడబిళ్ళలు. తొమ్మిది పిల్లకొప్పెలు.
పెద్దకొప్పెలు మూడు=త్రిభువనా
పిల్లకొప్పెలు తొమ్మిది=నవరసాలు